

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్

STATE VISION

బుధవారం 04-02-2026 పేజీలు : 16


## పోలింగ్ విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

### పీ.ఓల శిక్షణ తరగతుల్లో అదనపు కలెక్టర్, అబ్జర్వర్



13 పేజీలో...

## ముల్కనూరులో ఇసుక దందా రాజ్యం...

### అధికారుల మౌనం అనుమానాస్పదం!



7 పేజీలో...

## హుస్నాబాద్ మున్సిపల్11వ వార్డు బరిలో పూదరిసంపత్

- ఇంటింటికి ప్రచారంతో దూసుకుపోతున్న పూదరి సంపత్
- 11వార్డు ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థన...

17 పేజీలో...

## గోవింద్ నాయక్ మృతి బాధాకరం

### కాంగ్రెస్ నేత చిలుముల శేషసాయిరెడ్డి



చిలిపిచేడ్ ఫిబ్రవరి 3 విజన్ ఆంధ్ర: చిలిపిచెడ్ మండలం గుజిరి తాండ గ్రామ మాజీ సర్పంచ్ ముడావత్ రాకేష్ తండ్రి ముడావత్ గోవింద్ నాయక్ మంగళవారం నాడు తెల్లవారుజామున నాలుగు గంటలకు కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుముల శేష సాయిరెడ్డి, గోవిందు నాయక్ పార్థివదేహాని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గోవింద్ నాయక్ మృతి బాధాకరమని, రాకేష్ కి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సిఎస్ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో పోలీసులకు తీవ్ర గాయాలు

### - సీఎం బందోబస్తుకు వెళుతున్న క్రమంలో ఘటన

మిర్యాలగూడ, ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర) : ఈనెల 4న మిర్యాలగూడలో పర్యటించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం కోసం బందోబస్తుకు వెళుతున్న ఇద్దరు కానిస్టేబులను గుంటూరు వైపుకు వెళుతున్న ఓ కంటైనర్ లారీ వెనుక నుండి ఢీకొట్టడంతో తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ ట్రాఫిక్ స్టేషన్లో పనిచేస్తున్న కానిస్టేబుళ్లు మదార్, సురేష్ లు సీఎం బందోబస్తు కోసం వారి బైక్ పై సభాస్థలి ప్రాంతానికి వెళుతుండగా హైదరాబాదు నుండి గుంటూరు వైపుకు వెళుతున్న ఓ భారీ కంటైనర్ అతివేగంతో బైకు వెనక నుండి ఢీకొట్టడంతో కానిస్టేబుల్స్ ఇద్దరు కిందపడడం తో తలకు తీవ్ర గాయాలయ్యాయి. కానిస్టేబుల్ మదార్ కు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాదుకు తరలించగా స్వల్ప గాయాలతో బయటపడిన సురేష్ ను స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లుగా పోలీసులు తెలిపారు.

## మున్సిపాలిటీ ఎన్నికల భద్రతపై డీజీపీ సమీక్ష

### సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు



17 పేజీలో...

గద్వాల ఫిబ్రవరి 03(విజన్ ఆంధ్ర) : మున్సిపాలిటీ ఎన్నికలను పూర్తిగా శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని రాష్ట్ర డీజీపీ శ్రీ బి. శివధర్ రెడ్డి ఆదేశించారు. మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమీక్ష సమావేశంలో జోగుళాంబ గద్వాల్ జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎన్నికల నామినేషన్ దశ నుంచి పోలింగ్, కౌంటింగ్, ఫలితాల అనంతరం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని డీజీపీ సూచించారు. గత ఎన్నికల్లో నేరచరిత్ర కలిగిన వ్యక్తులు, రౌడీషీటర్లు, రిస్క్ ఎలిమెంట్స్‌పై ముందస్తు బైండోవర్ చర్యలు చేపట్టాలని, మున్సిపాలిటీ వారీగా సమస్యాత్మక, పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే ఎన్నికల

## ప్రతిభకు వేదిక... ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో కొత్త దిశ!

- జీడిమెట్లలో 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్
- ఎంపికైన వారికి ఎన్ఆర్ఎస్సీ విజిట్

10 పేజీలో...

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాసుల రాజు యాదవ్

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి చేతుల మీదుగా పార్టీలోకి ఆహ్వానం



10 పేజీలో...

# చిట్యాల మున్సిపాలిటీలో బిఆర్ఎస్ జండా ఎగరవేయాలి: చిరుమర్తి లింగయ్య

## బిఆర్ఎస్ అభ్యర్థులకు బీఫాంలో అందజేత




చిట్యాల ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర); నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు పార్టీ బీఫాంలను అందజేసిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ పార్టీ ఇంచార్జి చిరుమర్తి లింగయ్య.ఒకవట వార్డు అభ్యర్థిగా రుద్రవరం యాదయ్య,రెండవ వార్డు అభ్యర్థిగా షేక్ షబానా అజీమ్, మూడో వార్డు అభ్యర్థిగా శేపూరి జయమ్మ రవీందర్, నాలుగో వార్డు అభ్యర్థిగా నలావత్ కృష్ణ నాయక్, ఐదో వార్డు అభ్యర్థిగా చిర్రబోయిన(దయ్యాల)సమత శ్రీకాంత్, ఆరో వార్డు అభ్యర్థిగా జడల సంతోషి ఆదిమల్లయ్య, ఏడో వార్డు అభ్యర్థిగా కూరెళ్ల జ్యోతి లింగస్వామి, ఎనిమిదో వార్డు అభ్యర్థిగా కందాటి రమేష్ రెడ్డి, తొమ్మిదో వార్డు అభ్యర్థిగా ఆగు అశోక్ యాదవ్, పదో వార్డు అభ్యర్థిగా నిమ్మనగోటి శ్రీనివాసులు, పదకొండో వార్డు అభ్యర్థిగా మారగోని తేజస్విని మరియు పన్నెండో వార్డు అభ్యర్థిగా మెండే సుజాత సైదులు బీఫాంలను ఆయన అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ఇప్పటివరకు చిట్యాల మున్సిపాలిటీలో గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి మాత్రమే ఆగుపడుతుంది ఇప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలు అవుతున్న కూడా ఎలాంటి చిట్యాల మున్సిపాలిటీ అభివృద్ధికి నోచుకోలేదు. కచ్చితంగా రాబోయేది రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వము మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని తెలిపారు బిఆర్ఎస్ అభ్యర్థులను 12 మందిని గెలిపించి చైర్మన్ పీఠాన్ని బిఆర్ఎస్ కైవసం చేసుకొని చిట్యాల మున్సిపాలిటీ పై గులాబీ జెండా ఎగరవేయాలని అన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలి: అధికారుల ఆదేశం



తానూర్, ఫిబ్రవరి 03(విజన్ ఆంధ్ర): మండలంలోని పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరితగతిన ప్రారంభించాలని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ మరియు ఎంపీడీఓ శ్రీధర్ సూచించారు, మంగళవారం వారు, డిప్యూటీ ఈ ఈ (హౌసింగ్) దయానంద్, ఏఈ మహేష్ లతో కలిసి కోలూర్, జౌలా(కె), కల్యాణి మరియు బోల్సా గ్రామాలలో పర్యటించి, లబ్ధిదారు లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు,?ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లకు సంబంధించి ఇప్పటికే మార్కౌట్ పూర్తయిన వారు వెంటనే పనులు మొదలుపెట్టాలని కోరారు, ఇంకా మార్కౌట్ తీసుకోని లబ్ధిదారులు తక్షణమే అధికారులను సంప్రదించి ప్రక్రియను పూర్తి చేసుకోవాలని అవగాహన కల్పించారు, ఇళ్ల నిర్మాణంలో జాప్యం చేయకుండా లబ్ధిదారులను ప్రోత్సహించేందుకు ఈ క్షేత్రస్థాయి సమావేశం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

## సీఎం కప్ పాటల పోటీలను ప్రారంభించిన:సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకన్న



చిట్యాల ఫిబ్రవరి 03(విజన్ ఆంధ్ర);చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామం జడ్పీహెచ్ హై స్కూల్ లో మండల స్థాయి సీఎం ఆటల పోటీలను ప్రారంభించిన చిట్యాల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేశం గారు ఈ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ యువత విద్యార్థులు పెడదారి పట్టకుండా మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఆరోగ్య ఉల్లాసం కోసం క్రీడలతో దోహద పడతాయి అలాగే క్రీడల్లో నైపుణ్యత పెరిగితే మండల జిల్లా రాష్ట్ర స్థాయిలో స్థానాలు దొరికే అవకాశం ఉంది యువత ఏ గొడవలు లేకుండా క్రీడలో పాల్గొని మండలశీ పేరును మొదటి స్థానంలో నిలబెట్టాలని పెట్టవలసిందిగా కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్ మాస్టర్ పంచాయతీ కార్యదర్శి గౌతమ్ రెడ్డి ఉప సర్పంచ్ ఒర్సు సైదులు వార్డ్ మెంబర్లు కురు యాదయ్య నీలకంఠ లింగస్వామి సాగర్ల నాగరాజు పిటి సార్ వివిధ గ్రామాల పిటిసార్లు యువత విద్యార్థులు పాల్గొన్నారు.

## మొదలైన ఉపాధి హామీ పనులను పరిశీలించిన, జటప్రోలు గ్రామ సర్పంచ్

**- ఉపాధి హామీ పని ప్రదేశంలో కూలీలు పలు జాగ్రత్తలను పాటించాలిలి**

**-జటప్రోలు గ్రామ సర్పంచ్ పద్మమ్మ కృష్ణయ్య**



కొల్లాపూర్ ఫిబ్రవరి 3 : (విజన్ ఆంధ్ర) : నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండల పరిధిలోని జటప్రోలు గ్రామ శివారులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను మంగళవారం గ్రామ సర్పంచ్ పద్మమ్మ కృష్ణయ్య అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పద్మమ్మ కృష్ణయ్య మాట్లాడుతూ, మొదలైన ఉపాధి హామీ పనులలో పనులు చేస్తున్నటువంటి గ్రామ ప్రజలు కొన్ని ముఖ్య జాగ్రత్తలను పాటించండి అని, ముఖ్యంగా ఎండలో పనిచేస్తున్నప్పుడు మంచినీటిని త్రాగాలని, అలాగే పనిముట్లతో పని చేసేటప్పుడు ఎలాంటి గాయాల పాలు కాకుండా జాగ్రత్తగా మీ పనులను చేసుకోవాలని, చెత్తాచెదారంలో ఏవైనా విష సర్పాలు ఉండొచ్చు అలాంటి చెత్తను తీసేటప్పుడు పనిముట్ల అలాగే కర్రల సహాయంతో తొలగించండి అని, పని ప్రదేశంలో ఉ పాధి కూలీలకు మంచినీరును అందుబాటులో ఉండే విధంగా గ్రామపంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్లు చూసుకోవాలని గ్రామ సర్పంచ్ అధికారులకు కొన్ని ముఖ్య సూచనలు చేశారు. అలాగే గ్రామంలో ఎవరైనా ఉపాధి హామీ పనికి వెళ్లాలంటే మీ జాబ్ కార్డులను ఫీల్డ్ అసిస్టెంట్ తో పని కోసం డిమాండ్ పెట్టించుకోండని జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పకుండా ఉపాధి హామీ కల్పిస్తామని సర్పంచ్ పద్మమ్మ కృష్ణయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో జటప్రోలు పంచాయతీ కార్యదర్శి కౌసర్ సుల్తానా బేగం , ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ రమాబాయి, గ్రామ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.

## కూనిపూర్ గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన కాంగ్రెస్ నాయకులు.

బాన్సువాడ ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర). ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును మంగళవారం అందజేసిన కాంగ్రెస్ నాయకులు. రాష్ట్ర వ్యవసాయశాఖ సలహాదారులు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్, మాజీ డిసిసిబి అధ్యక్షులు పోచారం భాస్కర్ రెడ్డి ల సహకారం తో వర్ని మండలం కూనీపూర్ గ్రామానికి చెందిన గిరి లక్ష్మి చిన్న గంగారం కు 56,000 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పిసిసి డెలిగేట్ డా: కూనీపూర్ రాజారెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ సంగారెడ్డి కృష్ణారెడ్డి, కామారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో ఎంబరి శివ కుమార్, గ్రామభివృద్ధి కమిటీ చైర్మన్ గిరి గంగారం, సిద్ధింటి కృష్ణా రెడ్డి, నారాగౌడ్, కుర్మ సంతోష్, గిరి గంగారం, చంద దత్తు, మొగులయ్య, గిరి పర్వయ్య, పెరక రాములు, ప్రవీణ్ గౌడ్, రావ సాయిలు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ఉజ్వల యోజన ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ




గంభీరావుపేట ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర)గంభీరావుపేట మండల కేంద్రంలో మంగళవారం రోజున, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కోడె రమేష్, గ్రామపంచాయతీ పాలకవర్గం తో కలిసి ప్రధానమంత్రి ఉ జ్వల ఉచిత గ్యాస్ పంపిణీ హెచ్ ప గ్యాస్ శ్రీరామ ఏజెన్సీ ద్వారా గంభీరావుపేట పట్టణంలో ఉచిత గ్యాస్ కనెక్షన్ ,( బుడ్డి స్టవ్ రెగ్యులేటర్ )పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లు గారి పద్మ, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కూడా రమేష్ లు మాట్లాడుతూ, , కట్టెల పొయ్యిలతో కళ్ళలో నుండి నీరు కారడంతో అనేక అనారోగ్యం సమస్యలు వచ్చేవి దీనిని దృష్టిలో పెట్టుకొని మహిళలకు ప్రధానమంత్రి ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్ ఇస్తున్నటువంటి నరేంద్ర మోడీ గారికి మా గ్రామ మహిళల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ దేశంలో గల మహిళల కళ్ళలో వెలుగులు నింపడానికి మరియు ఆరోగ్యాన్ని కాపాడడానికి శివరాత్రి 2.0 కానుకగా 25లక్షల మహిళలకు ఉచిత ఉజ్వల గ్యాస్ కనెక్షన్ ఇవ్వడానికి శ్రీకారం చుట్టారు కావున అర్హులైన వారందరూ సకాలంలో సంబంధిత ధ్రువపత్రాలను శ్రీరామ హెచ్పి గ్యాస్ ఏజెన్సీ వారికి అందించి బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ఇస్తున్నటువంటి ఉచిత ఉజ్వల గ్యాస్ కనెక్షన్ పొందవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం లబ్ధిదారులు ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి మరియు వార్డు సభ్యులు కరువారి శంకర్, ఎగదండి స్వామి, బండి శ్రీమతి, తో పాటు బిజెపి నాయకులు జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ బిజెపి సీనియర్ పత్తి స్వామి, కిషన్ రావు, డాక్టర్ సత్యనారాయణ, శ్రవణ్ యాదవ్, దేవేందర్ యాదవ్, శ్రీనివాస్ చారి, ఎల్లం, రాజు, తిరుపతి తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఒక్కసారి ఆశీర్వదించండి

## -వార్డు దిశ దశనే మారుస్తా

## -6 వ వార్డు అభ్యర్థి రాథోడ్ సునీత సుభాష్

జుక్కల్, ఫిబ్రవరి 03(విజన్ ఆంధ్ర ) : కామారెడ్డి జిల్లా బిచ్కుంద పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసి చూపిస్తామని ఆరవ వార్డు బీజేపీ రాథోడ్ సునీత ఈ మేరకు మంగళవారం బిచ్కుంద పట్టణంలోని వార్డులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ ఆరవ వార్డు బీజేపీ అభ్యర్థి సునీత సుభాష్ మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వశీ అనేక పథకాలు అమలు చేస్తుంది అందులో ముఖ్యమైనది

(1)ప్రధానమంత్రి జన్ ధన్ యోజన

(2)ఆయుష్మాన్ భారత్

(3)ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన

(4) బేటి బచావో బేటి పడావో

(5) ముద్ర యోజన ఆత్మ నిర్భార్ భారత్ అభియాన్

ఇలా అనేక పథకాలు అమలు చేస్తూ ముందుకెళ్తుంది . ఇలాంటి పథకాలు అమలు కావాలంటే ఆరవ వార్డు బిజెపి అభ్యర్థిగా గెలిపించాలని సునీత రాథోడ్ సుభాష్ తెలిపారు.

## బీచుపల్లి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో బ్రాహ్మణ అన్నదాన సత్రానికి విరాళం

## రిటైర్డ్ విద్యుత్ ఉద్యోగి కే ఎస్ సి బోస్



అలంపూర్ ఫిబ్రవరి 03(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా నడిగడ్డ భక్తుల ఇలవేల్పు బీచుపల్లి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో బ్రాహ్మణ అన్నదాన సత్రానికి రిటైర్డు విద్యుత్ ఉద్యోగి కే ఎస్ సి బోస్ రూ. 1,50,116.00 విరాళం అందజేశారు. కీర్తిశేషులు కోనాపూర్ డాక్టర్ అడవిరావ్ స్మారకంగా అన్నదాన సత్రానికి విరాళం అందజేసినట్లు తెలిపారు. బీచుపల్లి లో ఏర్పాటు చేసిన బ్రాహ్మణ అన్నదాన సత్రానికి వ్యవస్థాపక సభ్యులుగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో కేఎస్సి బోస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బోధన్ బల్దియా పై గులాబీ జండా ఎగరేసి హ్యాట్రిక్ సాధిస్తాం...

## జూటా మాటలు చెప్పిన పార్టీకి ఓటు వేయొద్దు..

## మాజీ ఎమ్మెల్యే షకీల్ అమిర్..




బోధన్, ఫిబ్రవరి03 (విజన్ ఆంధ్ర) : ముచ్చటగా మూడోసారి బోధన్ బల్దియాపై గులాబీ జండా ఎగరేసి హ్యాట్రిక్ సాధిస్తామని బోధన్ మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమిర్ ధీమా వ్యక్తం చేశారు. జూటా మాటలు చెప్పి మోసగించిన పార్టీకి ఓటు వేయొద్దని సూచించారు. మంగళవారం బోధన్ పట్టణంలోని ఆయన నివాసంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్ తో కలిసి మాజీ ఎమ్మెల్యే షకీల్ అమిర్ పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటిన అభివృద్ధి పరచిన దాఖలాలు లేవని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను బోధన్ ఎమ్మెల్యే ఇప్పుడు ప్రారంభించడం ఏంటని ప్రశ్నించారు. ఎమ్మెల్యే పట్టణంలో ఏనాడైనా పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారా అని అడిగారు. ఆరు గ్యారంటీలు, 420హామీలు ఏమయ్యాయని ఓట్ల కోసం వచ్చిన కాంగ్రెస్ నాయకులను పట్టణ ప్రజలు నిలదీయాలన్నారు. కాంగ్రెస్ నాయకులు మంజీరాలో ఉన్న ఇసుకను దోచేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో గద్దెనెక్కిందని పట్టణ ప్రజలు గమనించాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకులు గతంలో బీఆర్ఎస్ పార్టీలో పని చేసినవారేనని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇస్తానన్న 4,000, 2,500ఫింఛన్లు, తులం బంగారం, స్కూటీలు ఇచ్చారా అని ఎద్దేవా చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధితో తెలంగాణ పునర్నిర్మాణం చేసుకుందామని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. పట్టణంలో 38వార్డులలో అభ్యర్థులను నిలబెట్టామని ప్రజలు కారు గుర్తు కు ఓటు వేసి అత్యధిక స్థానాలను గెలిపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా 38వార్డు అభ్యర్థులను ప్రకటించారు. 1వ వార్డు సన తబస్సుమ్, 2.నసీర్ బేగం, 3.ఫాతిమా బేగం, 4.నసీర్ బేగం,5. ఆబిద్ పాషా, 6. షేక్ జాకీర్, 7.రజియా బేగం, 8. షంసున్నిసా బేగం, 9.గౌస్, 10.చైతన్య, 11.షాహిష్ట పర్వీన్, 12.రహీముద్దీన్, 13.కనకరాజు, 14.తహసీన్ సుల్తానా, 15.గుమ్ముల అశోక్ రెడ్డి, 16.హరిశంకర్, 17.తాహేర్, 18.హుస్సేన్, 19.అరీన్ బేగం, 20.తబస్సుమ్ ఖానుమ్, 21. ముబీన్ అహ్మద్, 22. ఇంతియాజ్ హుస్సేన్, 23. ప్రభావతి, 24.లక్ష్మి, 25. పెర్కా రామకృష్ణ, 26.శ్రీనివాస్ రెడ్డి, 27.అబ్దుల్లా అహ్మద్, 28.షహనాజ్ సిమ్రాన్, 29.అత్రా టవేరియా సుల్తానా, 30.సందీప్, 31.శ్రీలత, 32.వడ్ల త్రివేణి, 33.నాగమణి, 34.ముషీర్ బాబా, 35.సంధ్యా రాణి, 36.మెహనాజ్, 37.గంగుల దేవిదాస్, 38.ఫర్జానా బేగం లకు బీ ఫామ్ లు అందజేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులూరాలు, ఆయేషా వెల్ఫేర్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఆయేషా ఫాతిమా, మండల అధ్యక్షులు సంజీవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు బీ--ఫామ్‌లుఅందజేసినఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ.సంపత్ కుమార్

అలంపూర్ ఫిబ్రవరి 03(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం పరిధిలోని ఐజ మున్సిపాలిటీలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ పూర్తయింది. ఐజ మున్సిపాలిటీలోని 20 వార్డులకు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు పార్టీ బీ--ఫారాలను ఏఐసిసి కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ.సంపత్ కుమార్ అధికారికంగా అందజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా నాయకులు అభ్యర్థులకు పార్టీ బీ--ఫారాలను అందజేసి, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఐక్యంగా పనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యలను గడపగడపకు తీసుకెళ్లి, కాంగ్రెస్ పార్టీ పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతుల జనార్దన్




రెడ్డి,వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మెన్ బింగిదొడ్డి దొడ్డేప్ప, ప్రహ్లాద్ రెడ్డి,కౌన్సలర్ అభ్యర్థులు మేకల నాగిరెడ్డి,మాస్టర్ షేక్ష వలి అచారి,తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ డంపింగ్ యార్డ్‌తో ప్రజల జీవనం దుర్భరం

## డబుల్ బెడ్ రూమ్‌ల మధ్య చెత్త పర్వతాలు -- ప్రజల ఆరోగ్యంపై ముప్పు

## తక్షణమే తరలించాలి... లేదంటే భారీ ధర్నా చేపడతాం : స్థానిక కాలనీ వాసుల హెచ్చరిక

నిజాంపేట్, ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర): నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని సర్వే నంబర్ 186లో, డబుల్ బెడ్ రూమ్ నివాసాల నడుమ ఏర్పాటైన ఓపెన్ డంపింగ్ యార్డ్ ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ప్రమాదంగా మారింది. తక్షణమే డంపింగ్ యార్డ్‌ను తొలగించి శాస్త్రీయ పద్ధతిలో చెత్త నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ స్థానిక కాలనీ వాసులు, డబుల్ బెడ్ రూమ్ నివాసితులు కలిసి డంపింగ్ యార్డ్ వద్ద భారీగా నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసనకు నిజాంపేట్ బిజెపి మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల నివాస ప్రాంతాల మధ్య 2020లో ఓపెన్ డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం ఘోర నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రతిరోజూ నిజాంపేట్ సర్కిల్ పరిధిలో సుమారు 180 టన్నుల చెత్తను ఇక్కడి ట్రాన్స్‌ఫర్ స్టేషన్ వద్ద డంప్ చేసి, అక్కడి నుంచి జవహర్‌నగర్‌కు తరలిస్తున్నారని తెలిపారు. ఈ మొత్తం వ్యవహారం వెనుక కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చే కుట్ర ఉందని ఆరోపించారు. గత ఏడు సంవత్సరాలుగా ఒకే ట్రాన్స్‌పోర్ట్ కంపెనీకి టెండర్లు దక్కేలా చేసి, 15 నుంచి 25 కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చు చేశారని తెలిపారు. గత బీఆర్ఎస్ హయాంలో ప్రజాప్రతినిధులు, అధికారులు కమిషన్ల రూపంలో దండుకున్నారని,







ప్రస్తుతం కూడా అదే పరిస్థితి కొనసాగుతోందని తీవ్ర ఆరోపణలు చేశారు. అయిదు కోట్ల రూపాయలతో కార్పొరేషన్ స్థాయిలోనే చెత్త ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసే అవకాశం ఉన్నప్పటికీ, ఉద్దేశపూర్వకంగా చెత్త తరలింపును కాంట్రాక్టర్లకు అప్పగించి కోట్ల రూపాయల కమిషన్లకు దారితీస్తున్నారని విమర్శించారు.

చెత్త తరలింపులో అవకతవకలపై 2025లో విజిలెన్స్ కమిషన్ కేసు నమోదు చేసి విచారణ జరుగుతున్న సమయంలోనే, సంబంధిత కాంట్రాక్టర్లకు చెల్లింపులు చేయాలని డిప్యూటీ కమిషనర్ లేఖ ఇవ్వడం తీవ్ర అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. డంపింగ్ యార్డ్ కారణంగా డబుల్ బెడ్ రూమ్‌లలో నివసిస్తున్న ప్రజలు దుర్వాసన, దోమలు, ఈగలు, కుక్కల బెడద, అంటువ్యాధులు, చెత్త నుంచి రోడ్లపైకి ప్రవహిస్తున్న కలుషిత నీటి సమస్యలతో గత రెండు సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా, ఇప్పటివరకు ఎలాంటి పరిష్కారం చూపకపోవడం దురదృష్టకరమని అన్నారు. డంపింగ్ యార్డ్ పూర్తిగా తరలించే వరకు జగద్గిరిగుట్టలో అమలు చేస్తున్నట్లుగా కంప్రెస్డ్ ట్రక్ సిస్టం ద్వారా చెత్తను ప్రతిరోజూ తరలించే విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గత ఏడు సంవత్సరాలుగా చెత్త తరలింపులో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 28లోపు అధికారులు స్పందించకపోతే, మార్చి నెలలో అన్ని కాలనీల ప్రజలతో కలిసి డంపింగ్ యార్డ్ వద్ద భారీ ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో అమలేశ్వరి, ఈశ్వర్ రెడ్డి, పాండు, మోహన్, నందు కుమార్, రజిత, రోసమ్మ, అశోక్ కుమార్‌తో పాటు బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధిలో అండర్ డ్రైనేజి ప్రతమం

**- సర్పంచ్ గొల్లపల్లి అశోక్.**

**- వెంకమ్మగూడా లో డ్రైనేజ్ నిర్మాణ పనులను ప్రారంభించిన సర్పంచ్**

నందిగామ:ఫిబ్రవరి 03(విజన్ ఆంధ్ర న్యూస్): గ్రామ అభివృద్ధిలో అండర్ డ్రైనేజి ప్రతమమని వెంకమ్మగూడా సర్పంచ్ గొల్లపల్లి అశోక్ అన్నారు.నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామంలో అండర్ డ్రైనేజ్ పైప్ లైన్ విస్తరణ,పునరుద్ధరణ, అభివృద్ధి పనులకు సర్పంచ్ గొర్లపల్లి అశోక్ మంగళవారం గ్రామపంచాయతీ పాలక మండలితో కలిసి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వడ్డె యాదయ్య, సెక్రెటరీ రామకృష్ణ,వార్డ్ సభ్యులు గుండాల శ్రీనివాస్, తీగపురం సునీత రాజు,గొర్లపల్లి స్వప్న విజయ్ కుమార్,ఎర్రముల జగన్, గుండాల మనీలా రవి,చీర నరసింహ,మాజీ వార్డుసభ్యులు వడ్డె శ్రీను,మాల నరసింహ సీనియర్ నాయకులు చేవెళ్ల రాజయ్య,వడ్డె నరసింహ గ్రామస్తులు గొర్లపల్లి జంగయ్య, గొర్లపల్లి రాజు,భగవాన్ రాజ్,నాగేష్,రాజు, మహేందర్,రమేష్,భరత్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ మిషన్ 10వ తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

## –ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్.!

ఖానాపూర్ :– శ్రీ రాం లైఫ్ ఇన్సూరెన్స్ మిషన్ పదవ తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.


ఖానాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పోస్టర్ లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ శ్రీ రాం లైఫ్ ఇన్సూరెన్స్ వారు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి అత్యున్నత మార్కులు సాధించిన తెలంగాణ టాపర్ కు రూ. 5 లక్షలు, రెండవ స్థానం పొందిన విద్యార్థికి రూ. 3 లక్షలు, ప్రతి జిల్లా టాపర్ కి రూ. 2 లక్షలు, 119 నియోజకవర్గాల్లో ప్రతి నియోజకవర్గ టాపర్ కి రూ.1 లక్ష, 612 మండలాల్లో ప్రథమ స్థానాన్ని పొందిన ప్రతి విద్యార్థికి రూ. 10 వేల నగదు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభవంతులైన విద్యార్థులను ప్రోత్సాహించడానికి ముందుకు వచ్చిన శ్రీ రాం లైఫ్ ఇన్సూరెన్స్ యాజమాన్యంను ఎమ్మెల్యే



గారు అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ యాజమాన్యం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్, ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, మాజీ ఎంపీటీసీ జంగిలి శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దత్తపీఠంలో సుబ్రమణ్యం స్వామికి

# ప్రత్యేక పూజలు



తిరుచానూరు : తిరుచానూరు సమీపంలోని శ్రీదత్తాత్రేయపురంలో వెలసివున్న శ్రీదత్తాత్రేయ స్వామి వారి ఆలయంలో ప్రతిష్టించబడిన శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి వారి మంగళవారం ప్రత్యేక అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించినట్లు శ్రీదత్తాత్రేయ ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, ఎస్వీ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ శేషయ్య తెలిపారు. ప్రతి మంగళవారం శ్రీ సుబ్రమణ్యం స్వామికి, ప్రతి బుధవారం వినాయక స్వామికి అదేవిధంగా ప్రతి గురువారం శ్రీదత్తాత్రేయ స్వామి వార్లకు ప్రత్యేక అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. త్వరలో వాహన సమేత సతీ పరివారంగా దర్శనమిచ్చే నవగ్రహాల స్థాపన వుంటుందని, శ్రీదత్తాత్రేయ స్వామి వారి దర్శనంతో సకల శుభాలు జరుగుతాయని ఆలయ ధర్మకర్త శేషయ్య వివరించారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ నిర్వాహకులు సుబ్రమణ్యం, ఆలయ పిఆర్వో పుల్లయ్య, అర్చకులు వరప్రసాద్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం

**-ఎంఎల్ఎ వేముల వీరేశం**

**-అభ్యర్థులకు కాంగ్రెస్ పార్టీ బి ఫారం లు అందజేత**

**-నామినేషన్లు దాఖలు**



చిట్యాల ఫిబ్రవరి 03(విజన్ ఆంధ్ర); చిట్యాల మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా మంగళవారం నాడు చిట్యాల పట్టణంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయనున్న అభ్యర్థులకు భీం ఫారంలను అందజేశారు.కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు. మున్సిపాలిటీలోని 12 వార్డులను గెలవాలని కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పార్టీ బిఫాం తో వెళ్లి నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. 1వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఎం అభ్యర్థి జిట్టా నగేష్,2వ వార్డ్ జడల పూలమ్మ చిన్న మల్లయ్య యాదవ్, 3వ వార్డు గాలి యాదమ్మ లింగయ్య, 4వ వార్డ్ కోనేటి ఎల్లయ్య,5వ వార్డ్ గుండేబోయిన శ్రీ లక్ష్మీ సైదులు,6వ వార్డు జెర్రిపోతుల సత్యనారాయణ గౌడ్,7వ వార్డు దేశపాక లతా రాజేష్,8వ వార్డు కుక్కల మోహన్,9వ వార్డు ఏర్పుల పరమేష్,10వ వార్డు సిలువేరు శేఖర్,11వ వార్డు సంధిపా రాంరెడ్డి,12వ వార్డు పందిరి గీతా రమేష్ నామినేషన్లు దాఖలు చేయడం జరిగింది.జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్,కనకదుర్గ ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పందిరి శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కాటం వెంకన్న,పాటి మాధవరెడ్డి,జనగాం రవీందర్, ఎద్దులపురి కృష్ణ,ఏనుగు రఘుమా రెడ్డి,చెరుకుపల్లి శ్రీశైలం,కోమటిరెడ్డి రాంరెడ్డి,పోకల అశోక్,పాటి దివాకర్ రెడ్డి,కొసనం అశోక్,సల్ల రాజు,కళ్ళెం నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# చదువును ఆయుధంగా మల్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## విద్యార్థి దశలో కష్టపడితే...జీవితమంతా సుఖ సంతోషాలే

## బీసీ వసతి గృహ విద్యార్థులకు 'ప్రేరణ' కల్పించిన కలెక్టర్

నిజామాబాద్, ఫిబ్రవరి 03 : (విజన్ ఆంధ్ర )విద్యార్థి దశలో ఏకాగ్రతతో ఇష్టపడి చదువుకుంటే, జీవితమంతా సంతోషమయంగా ఉంటుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. విద్యను ఆయుధంగా మల్చుకుని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హితవు పలికారు. ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు మంగళవారం జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతంలో గల మున్నూరు కాపు కళ్యాణ మండపంలో ప్రేరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్, విద్యార్థులకు పదవ తరగతి వార్షిక పరీక్షల సన్నద్ధతపై దిశా నిర్దేశం చేశారు. ఉన్నత చదువు చదివి జీవితంలో స్థిరపడేందుకు పదవ తరగతి మొదటి మెట్టు అని అన్నారు. ఆరంభంలోనే తప్పటడుగు వేస్తే అది భవిష్యత్తును దెబ్బతీస్తుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రణాళికాబద్ధంగా వార్షిక పరీక్షలకు అన్ని విధాలా సంసిద్ధులు కావాలని సూచించారు. ఇదివరకటితో పోలిస్తే ప్రస్తుతం వసతి గృహాల్లో అనేక వసతులు అందుబాటులోకి వచ్చాయని, ప్రభుత్వం కూడా పేద విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని అనేక విధాలుగా తోడ్పాటును అందిస్తోందన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలన్నారు.

వార్షిక పరీక్షలు సమీపించినందున చదువు పైనే దృష్టిని కేంద్రీకరించాలని, ఇతర వ్యాపకాల వైపు దృష్టి పెడితే విలువైన సమయాన్ని కోల్పోతారని అన్నారు. చదువు కష్టంగా అనిపించిన









ప్రతీసారి తల్లితండ్రులు పడే కష్టాన్ని గుర్తు చేసుకుని మరింత కసి, పట్టుదలతో చదవాలని హితబోధ చేశారు. పాఠాలను బట్టీ పట్టకుండా విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటే అది జీవితాంతం పనికి వస్తుందని ఉద్బోధించారు. ముఖ్యంగా బాలికలు మరింత పట్టుదలతో రాణించాలని, తల్లితండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శిస్తూ జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు. ప్రైవేట్ స్కూల్స్ తో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన అందించేందుకు నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని, ప్రభుత్వ బడుల్లో చదివే వారు ఏ విషయంలోనూ వెనుకబడి ఉండరని విద్యార్థుల్లో కలెక్టర్ ఆత్మవిశ్వాసం కల్పించారు. చక్కగా చదువుకుని అందరూ 10 గ్రేడ్ పాయింట్స్ సాధించాలని, జిల్లా ప్రతిష్టను ఇనుమడింపజేయాలన్నారు. పది పరీక్షల్లో ప్రతిభను చాటితే బిగ్ స్క్రీన్ పై టి.20 వరల్డ్ కప్ లైవ్ మ్యాచ్ చూసేలా ఏర్పాట్లు చేయిస్తానని విద్యార్థులకు కలెక్టర్ హామీ ఇచ్చారు.

పరీక్షలు సమీపించిన ప్రస్తుత తరుణంలో సమయం ఏమాత్రం వృధా కాకుండా విద్యార్థులకు పునఃశ్చరణ జరిపించాలని ఉపాధ్యాయులకు, సంక్షేమ వసతి గృహాల నిర్వాహకులకు కలెక్టర్ సూచించారు. చక్కటి వాతావరణంలో విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకునేందుకు వీలుగా అనువైన వాతావరణం ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, బీసీ సంక్షేమ శాఖ అధికారి నర్సయ్య, స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకన్న, వసతి గృహాల నిర్వాహకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రైనేజ్ పనుల నిర్మాణానికి భూమి పూజ ఉప సర్పంచ్ రాథోడ్ జనాబాయి



నార్నూర్, ఫిబ్రవరి 03(విజన్ ఆంధ్ర):మండలంలోని తాడిహాడప్నూర్ గ్రామంలో అంబేద్కర్ చౌరస్తా నుండి ప్రధాన్ గూడ వరకు యాభై మీటర్ల వరకూ చేపడుతున్న డ్రైనేజీ పనుల నిర్మాణానికి మంగళవారం ఉప సర్పంచ్ రాథోడ్ జనాబాయి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాట్లాడుతూ తాడిహాడప్నూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా డ్రైనేజీ,విస్తరణ పనులు చురుగ్గా సాగుతున్నాయి అని ఇప్పటికే చాలా వార్డులలో డ్రైనేజీ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు.ప్రభుత్వ పరంగా అందే సంక్షేమ పథకాలు అందరికీ అందించేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షకురాలు జాదవ్ విద్యరాణి,వార్డు మెంబర్లు సుజాత,శిలా బాయి,కారొబారి జాదవ్ దినేష్, గ్రామస్థులు మాధవ రావు,బాలాజీ వాగ్మరే,గిరిధారి జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# భైంసా మున్సిపల్ ఎన్నికల బరిలో ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థులకు బి-ఫారాల అందజేత

భైంసా,ఫిబ్రవరి 03(విజన్ ఆంధ్ర): మున్సిపల్ ఎన్నికల బరిలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మంగళవారం అధికారికంగా బి-ఫారాలను అందజేశారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి జక్కా వెంకట్ రెడ్డి పాల్గొని అభ్యర్థులకు ఫారాలను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సమన్వయ కర్తలు డా. పడకంటి రమాదేవి, విలాస్ గాదేవర్ , లోలం శ్యామ్ మరియు కిరణ్ కొమ్రేవార్ పాల్గొన్నారు, ఎన్నికల్లో పార్టీ విజయం కోసం సమన్వయంతో కృషి చేయాలని ఈ సందర్భంగా నేతలు పిలుపునిచ్చారు.

# బాన్సువాడ మెజిస్ట్రేట్ సెకండ్ క్లాస్ జడ్జి గా టి. గోపాల్



బాన్సువాడ ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర). బాన్సువాడ మెజిస్ట్రేట్ సెకండ్ క్లాస్ జడ్జిగా టీ గోపాల్ మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. బాన్సువాడ జూనియర్ సివిల్ కోర్టు నందు స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ సెకండ్ క్లాస్ జడ్జిగా టీ .గోపాల్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఇద్దరు నేరస్తులకు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో లో మూడు రోజుల జైలు శిక్ష వెయ్యి రూపాయల జరిమానా విధించారు. ఈ సందర్భం గా స్పెషల్ జుడీషియల్ మెజిస్ట్రేట్ సెకండ్ క్లాస్ జడ్జ్ టి.గోపాల్ మాట్లాడుతూ. మద్యపానం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలకు గురై మరణిశీచడం వల్ల కుటుంబం రోడ్డున పడాల్సి వస్తుంది. కావున ఎంతటి వారైనా మద్యం సేవించి వాహనం నడిపితే చట్ట రిత్య చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ప్రారంభమైన రైల్వే అండర్ పాస్ పనులు

బోధన్, ఫిబ్రవరి 03(విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణం నుండి మోస్రా వెళ్లే దారిలో ఉన్న రైల్వే ట్రాక్ వద్ద చేపడుతున్న అండర్ పాస్ పనులు మంగళవారం ప్రారంభమయ్యాయి. దీంతో అటు వైపు వెళ్లే రోడ్డును జేసీబీ తో తోడేశారు. రైల్వే అండర్ పాస్ పనులు కొనసాగుతున్నందున అటు వైపుగా ప్రయాణించే ప్రయాణికులు, వాహన దారులు, గ్రామస్థులు, ప్రజలు గమనించాలని రైల్వే అధికారులు సూచించారు. బెల్లాల్, అమ్దాపూర్, ఊట్పల్లి, మోస్రా గ్రామాల వైపు వెళ్లే వారు రాకాసిపేట్ మీదుగా వెళ్లాలన్నారు.

# టెన్త్ టాపర్ కు శ్రీరామ్ ఇన్సుస్ ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహం

బాన్సువాడ ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర). టెన్త్ టాపర్ కు శ్రీరామ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో అందించడం జరుగుతుందని మంగళవారం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు తెలిపారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశం తో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చేపట్టిన 'మిషన్ 10 క్లాస్ " అనే కార్యక్రమం ఉద్దేశించి నిజామాబాదు జిల్లా వర్ని మండలలో జాకోర గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులను కలిసి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థి కి 5 లక్షలు, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థికి 3, లక్షలు, జిల్లా స్థాయిలో టాపర్ కి, 2 లక్షలు, నియోజకవర్గనికి టాపర్ కి లక్ష రూపాయలు, మండలల స్థాయిలో టాపర్ కి 10, వేలు ఇవ్వడం జరుగుతుందని ఏరియా మేనేజర్ మహిపాల్ అన్నారు. దీనిలో భాగంగా సర్పంచ్ బొడ్డోళ్ల సాయిలు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అలీం, పిసిసి డెలిగేట్ డాక్టర్ కూనీపూర్ రాజారెడ్డి మాట్లాడుతూ. రాష్ట్ర వ్యాప్తం గా ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులను ప్రోత్సహించాల నే ఆలోచన తో చేపట్టిన ఈ కార్యక్రమం చాలా అభినంద నీయమన్నారు అంటూ



ప్రత్యేకం గా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా విద్యార్థులు మాట్లాడుతూ. ఇలాంటి నగదు బహుమతి అందించడం వలన మాకు ఉన్నత చదువులు చదవడానికి ఉపయోగ పడుతుంది అని తెలిపారు. మా పాఠశాల నుండి కచ్చితంగా స్టేట్ టాపర్ గా రావడానికి కృషి చేస్తాం అన్నారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఈ విధంగా విద్యారంగానికి తోడ్పడటం అభినంద నీయమని అన్నారు. ఈ కార్యక్రమం లో సొసైటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, కిసాన్ ఖేత్ అసెంబ్లీ ఇంచార్జి శనిగరం కిషన్, గ్రామ పెద్దలు కళాల్ గిరి, కెంపుల సాయిలు, శంకరప్ప, మొగులయ్య, ప్రవీణ్ గౌడ్, శ్రీకాంత్ విద్యార్థులు పాల్గొన్నారు.

# బోధన్‌లో గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తి అరెస్టు...

బోధన్, ఫిబ్రవరి03 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలో గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఏసీపీ శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ఏసీపీ కార్యాలయంలో సీఐ వెంకటనారాయణ, ఎస్ఐ భాస్కరా చారి లతో కలిసి ఏసీపీ శ్రీనివాస్ విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. సోమవారం మధ్యాహ్నం 12గంటల సమయంలో పట్టణంలోని బై పాస్ రోడ్డు వద్ద పట్టణ ఎస్ఐ భాస్కరా చారి సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేపడుతున్న సందర్భంలో స్కూటీ పై వచ్చిన అనుమానస్పద వ్యక్తిని ఆపి తనిఖీ చేయడం జరిగిందన్నారు. తనిఖీలో అతని వద్ద 1,265గ్రాముల గంజాయి పట్టుబడినట్లు తెలిపారు. అట్టి వ్యక్తిని విచారించగా తన పేరు మహమ్మద్ అశ్రఫ్ అలీ పట్టణంలోని రాకాసిపేట కు చెందినవాడని తెలిపారన్నారు. నిందితుడు, అతని తండ్రి రఫీదోద్దీన్ ఇద్దరు కలిసి నాందేడ్ కు చెందిన ఫెరోజ్, షేక్ మాజీద్ ల వద్ద గంజాయి కొనుగోలు చేసి పట్టణంలో యువకులకు, విద్యార్థులకు విక్రయిస్తున్నట్లు చెప్పారన్నారు. మిగతా ముగ్గురు నిందితులు పరారీలో




ఉన్నారని త్వరలోనే పట్టుకుంటామన్నారు. నిందితుని వద్ద నుండి స్కూటీ, 3సెల్ ఫోన్లు, 1,265గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటనారాయణ, ఎస్ఐ భాస్కరా చారి, రవి,శ్రీనివాస్, సాయి కుమార్ లను సీపీ సాయి చైతన్య అభినంధించినట్లు తెలిపారు.

# నేరేడుచర్ల మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ 15 వార్డుల అభ్యర్థులకు బి ఫాం అందజేత

నేరేడుచర్ల ఫిబ్రవరి 3 విజన్ ఆంధ్ర : నేరేడుచర్ల మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ 15 వార్డుల అభ్యర్థులకు బి ఫాం లను బిఆర్ఎస్ పార్టీ హుజూర్ నగర్ నియోజక వర్గ సమన్వయ కర్త ఒంటెద్దు నర్సింహ రెడ్డి అందచేశారు మొదటి వార్డ్ గూగులోతు రవీందర్ నాయక్ రెండవ వార్డ్ పోరెడ్డి పద్మ మూడవ వార్డ్ దొండపాటి అప్పిరెడ్డి నాలుగవ వార్డ్ నాగండ్ల ఇందువదన ఐదవ వార్డ్ రెడపంగ నాగార్జున ఆరవ వార్డ్ చిత్తలూరి సైదులు ఏడవ వార్డ్ వాస జ్యోతి ఎనిమిదవ వార్డ్ దొండపాటి కాంతమ్మ తొమ్మిదవ వార్డ్ ఇంజమూరీ రాములు పదవ వార్డ్ ఇంజనమూరి వెంకటమ్మ పదకొండవ వార్డ్ మహమ్మద్ షాహిన్ పన్నెండవ వార్డ్ తాళ్లూరి సాయి పదమూడవ వార్డ్ గుర్రంమార్కండేయ పద్నాలుగవ వార్డ్ ఆరూరి విజయలక్ష్మి (జనసేన) పదిహేనవ వార్డ్ నాగండ్ల ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి కంచర్ల కృష్ణారెడ్డి గారు,నేరేడుచర్ల మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి రేగట్టే మల్లికార్జున రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అరిబండి



సురేష్ బాబు,హుజూర్ నగర్ మాజీ మార్కెట్ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి , మాజీ ఎంపీపీ సీనియర్ నాయకులు చెన్నబోయిన సైదులు, మాజీ జెడ్ పి టి సి సీనియర్ నాయకులు అన్నపురెడ్డి నారాయణరెడ్డి, డి సి సి బి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు నాగండ్ల శ్రీధర్, ఇంజమూరీ యశోద రాములు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున సభలు సమావేశాలకు పర్మిషన్ తప్పనిసరి- నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ నాయక్



నేరేడుచర్ల ఫిబ్రవరి 3 విజన్ ఆంధ్ర : నేరేడుచర్ల లో మున్సిపల్ ఎలక్షన్స్ ఈనెల 11న జరగనున్న నేపథ్యంలో ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున మరియు 30 పోలీస్ యాక్ట్ కూడా అమలులో ఉన్నందున పోటీ చేసే అభ్యర్థులు సభలు సమావేశాలకు నిర్వహించుకోవడానికి తప్పనిసరిగా పర్మిషన్ తీసుకోవాలి నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ నాయక్ ఆదేశించారు ప్రజలు రోడ్లపై గుమ్మిగుడి ఉండరాదని మరియు శాంతిభద్రత లకు విఘాతం కలిగించరాదు విస్మరిస్తే చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు అభ్యర్థులు వెహికల్ పర్మిషన్ కొరకు మున్సిపల్ కమిషనర్ కి మరియు మైక్ మరియు సభలు సమావేశాలకు ఆర్డీవో డిఎస్పీ ద్వారా పర్మిషన్ పొందాలని తెలిపారు



## బాచుపల్లిలో ఘనంగా శ్రీ శ్రీ ఎల్లమ్మ తల్లి 19వ వార్షికోత్సవ మహోత్సవం

### భక్తిశ్రద్ధలతో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని బాచుపల్లి కాలనీలో శ్రీ శ్రీ ఎల్లమ్మ తల్లి 19వ వార్షికోత్సవ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన కొలన్ హన్మంత్ రెడ్డి, నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా, సమృద్ధిగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో శాంతి, శుభకార్యాలు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మహోత్సవ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, సిద్ధునోల సంజీవ్ రెడ్డి, వన్నీరు గణేష్, మైసిగారి శ్రీనివాస్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారి దర్శనంతో పుణ్యఫలాలు పొందారు. ఆలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు ప్రజాప్రతినిధులు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. బాచుపల్లి ప్రాంతంలో ప్రతి ఏటా ఎల్లమ్మ తల్లి వార్షికోత్సవాన్ని అత్యంత భక్తి భావంతో నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని వారు తెలిపారు.

## వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ప్రత్యేక పూజలు

### 168 ఏళ్ల చరిత్ర కలిగిన కుత్బుల్లాపూర్ వేణుగోపాలస్వామి ఆలయంలో స్వామివారి సేవలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో వెలసిన 168 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ స్వామివారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించిన అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, అతి పురాతన చరిత్ర కలిగిన శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆశీస్సులు పొందడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, ధర్మకర్త ఠాకూర్ రాజేందర్ సింగ్, శ్రీరాములు గౌడ్, నల్ల లింగం గౌడ్, మనోహర్, లక్ష్మణ్, పులి బలరాం, నర్సింగ్ (రావి)తో పాటు స్థానిక డివిజన్ నాయకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కోదాడ మున్సిపాలిటీలో బోణీ కొట్టిన కాంగ్రెస్

- ➔కోదాడ 31వ వార్డు లో ఎర్నేని కుసుమ బాబు ఏక గ్రీవం.
- ➔పోటీలో ఉన్న వారు నామినేషన్ విత్ డ్రా చేసుకోవడం తో కుసుమ బాబు పోటీ లేకుండా ఎన్నిక.
- ➔సహకరించిన మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి, వార్డు నాయకుల కు కృతజ్ఞతలు.
- ➔కుసుమ బాబు ఏక గ్రీవం తో కోదాడ మున్సిపాలిటీ లో కాంగ్రెస్ బోణీ.



కోదాడ, ఫిబ్రవరి 03 (విజన్ ఆంధ్ర): : కోదాడ మున్సిపాలిటీ లో కాంగ్రెస్ బోణీ కొట్టింది. స్థానిక 31వ వార్డు నుండి కోదాడ మాజీ సర్పంచ్ యెర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు కాంగ్రెస్ పార్టీ పక్షాన నామినేషన్ వేశారు. గత మూడు రోజులుగా వార్డులో ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. కాగా మంగళ నామి నేషన్ ల ఉప సంహరణ లో కుసుమ బాబు పై పోటీలో ఉన్న వారు తమ నామినేషన్ ను ఉప సంహరించు కోవడం తో కుసుమ బాబు ఏక గ్రీవం గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన ఏక గ్రీవం కు సహకరించిన మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి లకు, పోటీ నుండి ఉప సంహరించుకున్న అభ్యర్థులకు స్థానిక నాయకులకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. తప్పకుండా వార్డు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తానన్నారు. ఏక గ్రీవం గా ఎన్నికైన కుసుమ బాబు, మాజీ సర్పంచ్ యెర్నేని బాబులకు స్థానిక నాయకులు, కార్య కర్తలు అభినందనలు తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

### కుత్బుల్లాపూర్‌లో రూ.3 లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన కాంగ్రెస్ నేత కూన శ్రీనివాస్ గౌడ్

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 3 ( విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) కింద మంజూరైన సుమారు రూ.3 లక్షల విలువైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ మంగళవారం పంపిణీ చేశారు.



అనారోగ్య కారణంగా చికిత్స పొందిన సయ్యద్ సమ, మేరీ, గణేష్ గౌడ్, ఓం ప్రకాష్, వీరభద్ర రావు తదితర ఎనిమిది మంది లబ్ధిదారులకు చెక్కులను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు ఆర్థికంగా ఎంతో ఊరటనిచ్చే గొప్ప సంక్షేమ కార్యక్రమమని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని నిరుపేదలు అనారోగ్యంతో చికిత్స చేయించుకున్నట్లయితే, సంబంధిత వైద్య రసీదులను తమ కార్యాలయ సిబ్బందికి అందజేస్తే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం మంజూరు చేయించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నిరంతరం పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యార్థులకు 'మిషన్ 10వ తరగతి'పై అవగాహన కార్యక్రమం

విజన్ ఆంధ్ర,ముస్తాబాద్ రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ జెడ్పీహెచ్ఎస్(బా-నూ) లో ఈరోజు 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న 'మిషన్ 10వ తరగతి' ప్రోత్సాహక కార్యక్రమంపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా పదవ తరగతి బోర్డు పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా అందించే నగదు బహుమతులు, ప్రోత్సాహకాలు, అవకాశాల గురించి విద్యార్థులకు విపులంగా వివరించారు. చదువే భవిష్యత్తుకు బాట అని, కష్టపడి చదివితే సంస్థ తరపున మంచి గుర్తింపు, ప్రోత్సాహం లభిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురభి రాధాకిషన్ రావు మాట్లాడుతూ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లక్ష్యంతో చదువుకుని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. అలాగే ఉపాధ్యాయులు విద్యార్థులను నిరంతరం ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈ




కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురభి రాధాకిషన్ రావు ,ఉపాధ్యాయులు రాజిరెడ్డి , భూపతి ,ఉపసర్పంచ్ కోల కృష్ణగౌడ్ ,వార్డు మెంబర్ జంగ రాజు,వరి వెంకటేష్, కార్తీక్ రెడ్డి, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజర్ ప్రశాంత్ పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచి, మంచి మార్కులు సాధించాలనే సంకల్పాన్ని మరింత బలపరిచిందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.

## జిపిఓ పై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు...

మల్హర్, ఫిబ్రవరి 03 విజన్ ఆంధ్ర : ప్రభుత్వ భూమిలో మొరం పోసి చదను చేస్తున్నారనే ఫిర్యాదు మేరకు తహసీల్దార్ ఆదేశాల మేరకు వెళ్లిన మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల గ్రామ పాలన అధికారి షేక్ అబ్బాస్ పై మరియు రెవిన్యూ సిబ్బంది పై దాడి చేసిన దుండగుల పై కఠిన చర్యలు తీసుకోవాలని మండల గ్రామ పాలన అధికారుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండల తహసీల్దార్ కె రవి కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా బాధ్యతలో భాగంగా మోఖపైకి వెళ్లిన గ్రామ పాలన అధికారి షేక్ అబ్బాస్ పై రెవెన్యూ సిబ్బంది పై దాడి హేయమైన చర్య అని



ఖండించారు. ఇలాంటి చర్యలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిపిఓలు

### ఫిబ్రవరి 4--2026 ప్రపంచక్యాన్సర్ దినోత్సవం సందర్భంగా

# అవగాహన సదస్సు




**డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ సభ్యులు. డాక్టర్లు**

గద్వాల ఫిబ్రవరి 03(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా ఆసుపత్రి, పాలేటివ్ కేర్ నందు బుదవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్టు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి టి లక్ష్మి ఆధ్వర్యంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ సభ్యులు క్యాన్సర్ కు సంబంధించిన అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఇటీ సమావేశానికి జిల్లా ఆస్పత్రి సి ఎస్ ఆర్ ఎమ్ ఓ. డాక్టర్ వెంకట్ దాస్, డాక్టర్ షఫిక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుండి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి రాజు, జిల్లా ఎన్సీడీ కోఆర్డినేటర్ శ్యాంసుందర్ ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

జిల్లా ఆస్పత్రి సి ఎస్ ఆర్ ఎమ్ ఓ.డాక్టర్ వెంకట్ దాస్ మాట్లాడుతూ క్యాన్సర్ ఉన్నవారిని మొదట గా గుర్తిస్తే వారిని కాపాడవచ్చునని,ఇందులో నాలుగు స్టేజీలు ఉంటాయని,ప్రతి అనుమానస్థుడు మానవ శరీరానికి ఎక్కడైనా సరే క్యాన్సర్ రావడానికి అవకాశాలుంటాయని,అనుమానితులు డాక్టర్ దగ్గరికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని సందర్భంగా తెలిపారు.మన జిల్లా ఆస్పత్రిలో కూడా పాలియేటివ్ కేర్ వార్డు ఉంటుందని వ్యాధిన పడినవారు ఇక్కడ ఉపశమనం కొరకు అడ్మిషన్ చేసుకొని ట్రీట్మెంట్ ఇస్తారని, హోమ్ కేర్ నందు కూడా స్టాఫ్ వెళ్లి వారి యొక్క ఆరోగ్య క్షేమ సమాచారం తెలుసుకొని జిల్లాకు పంపిస్తారని,అడ్మిషన్ కూడా చేసుకుంటారని సందర్భంగా తెలిపారు.

డాక్టర్ రాజు మాట్లాడుతూ

ప్రస్తుతం జిల్లా నందు స్క్రీనింగ్ నడుస్తుందని జిల్లాలో 285 క్యాన్సర్ కేసులు అందులో 131 కేసులు ట్రీట్మెంట్ తీసుకుంటున్న వారిని డే కేర్ సెంటర్కు తీసుకొని వచ్చి వారికి ట్రీట్మెంట్ ఇచ్చే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ఈ సమీక్ష సమావేశానికి జిల్లా కోర్టు లీగల్ సెల్ నుండి ఎన్జీవో పరశు రాముడు, అడ్వకేట్ లక్ష్మన్న, జూనియర్ అసిస్టెంట్ ఆదినారాయణ, జిల్లా ఆస్పత్రి సిబ్బంది స్టాఫ్ నర్సులు అందరూ పాల్గొన్నారు

## మేడ్చల్‌లో ఎన్నికల ప్రచారానికి ఊపునిచ్చిన సన్నాహక సమావేశం



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని మేడ్చల్ గ్రామ పరిధి ఎల్లంపేట్ మున్సిపాలిటీలో రాబోయే ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయడమే లక్ష్యంగా సన్నాహక సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులకు కీలక దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త ఇంటింటి ప్రచారంపై దృష్టి సారిస్తూ పార్టీ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలంతా ఐక్యంగా ముందుకు సాగితే ఘన విజయం సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు.

గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి మాట్లాడుతూ, ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా కార్యాచరణ రూపొందించి ఎన్నికల ప్రచారాన్ని మరింత వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ సన్నాహక సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్నికల ప్రచారంపై తమ అభిప్రాయాలు వెల్లడించారు. సమావేశం ఉత్సాహభరితంగా సాగి పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

# ముల్కనూరులో ఇసుక దందా రాజ్యం...

### అధికారుల మౌనం అనుమానాస్పదం!



భీమదేవరపల్లి ఫిబ్రవరి 3(విజన్ ఆంధ్ర) మండలం లోని ముల్కనూర్ గ్రామ పరిధిలో వాగుల నుంచి ఇసుకను కడిగి, కుప్పలు కుప్పలుగా గుట్టలు గుట్టలుగా అక్రమంగా నిల్వ చేయడం బహిరంగంగా సాగుతోంది. అనుమతులు లేకుండా, నాణ్యతలేని ఇసుకను గృహ అవసరాలకు అధిక ధరలకు విక్రయిస్తూ కొందరు అక్రమార్కులు బహిరంగ దోపిడీకి తెరలేపారు.

ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఇది నిర్లక్ష్యమా..? లేక అక్రమాలకు అండదండలా..? అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. వాగుల్లో ఇసుకను విచ్చలవిడిగా తవ్వడం వల్ల భూగర్భ జలాలు తగ్గిపోతాయని, నీటి నిల్వలు నశించి వ్యవసాయ భూములు ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పంటలు పండక, భవిష్యత్ తాగునీటి సమస్యలు తప్పవని హెచ్చరిస్తున్నా... అక్రమ ఇసుక మాఫియాకు మాత్రం ఇవేవీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా మేల్కొని అక్రమ ఇసుక నిల్వలు, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేకపోతే ప్రజా ఆందోళన మరింత తీవ్రతరం అవుతుందని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

## షాపూరు గ్రామపంచాయతీలో అభివృద్ధి పనులకు ఊపిరి

**నర్సరీ పరిశీలించిన ఎంపీడీవో**

**రూ.10 లక్షల గ్రామ సంఘం భవనానికి శంకుస్థాపన**



మర్పల్లి ఫిబ్రవరి 03 (విజన్ ఆంధ్ర) గ్రామ అభివృద్ధి దిశగా కీలక అడుగులు పడుతున్నాయి. ఇటీవల నూతనంగా ఎన్నికైన షాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రమీల బాయ్, దామస్తపూర్ సర్పంచ్ నాయకుని సంతోష్ యాదగిరి సమక్షంలో, ఇంఛార్జి ఎంపీడీవో శ్రీనివాస్ , ఏపిఒ అంజిరెడ్డి లు మంగళవారం నర్సరీ లని సందర్శించారు. ఈ సందర్భంగా నర్సరీ నిర్వహణ తీరును, మొక్కల పెంపకం, గ్రామ హరిత కార్యక్రమాల అమలును పరిశీలించారు.

గ్రామాన్ని పచ్చదనంతో ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో నర్సరీని మరింత అభివృద్ధి చేయాలని, ప్రతి ఇంటికి మొక్కలు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సర్పంచ్ శ ప్రమీల బాయ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ తమ పాలనలో ప్రధాన అజెండాగా ఉంటుందని స్పష్టం చేశారు.

అనంతరం గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రూ. 10 లక్షలతో మంజూరైన కొత్త గ్రామ సంఘం భవన నిర్మాణానికి సర్పంచ్ టెంకాయ కొట్టి ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ భవనం నిర్మాణంతో గ్రామస్థులకు సమావేశాలు, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు అనుకూల వేదిక అందుబాటులోకి రానుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాములమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ బాలయ్య పాల్గొని నిర్మాణ పనుల వివరాలను సర్పంచ్ వివరించారు. భవనం నాణ్యతతో, కాలపరిమితిలో పూర్తి చేయాలని అధికారులకు సూచనలు చేశారు. గ్రామ అభివృద్ధికి నూతన సర్పంచ్ తీసుకుంటున్న చర్యలపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. షాపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు తమ వంతు సహకారం అందిస్తామని గ్రామ ప్రజలు తెలిపారు.

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించండి

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ 26 వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.**

వేములవాడ టౌన్ ఫిబ్రవరి 03 (విజన్ ఆంధ్ర) : మున్సిపల్ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు..మంగళవారం వేములవాడ మున్సిపల్ పరిధిలోని 26 వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.. వారు మాట్లాడుతూ ఈ నెల 11 న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు.. రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది, వేములవాడ లో నేను ఎమ్మెల్యే గా ఉన్నాను పట్టణంలో, రాజన్న ఆలయం అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు.. గతంలో బీజేపీ,బీఆర్ ఎస్ పార్టీలకు అవకాశం ఇచ్చారని,గతంలో వారికి అవకాశం ఇస్తే వేములవాడ పట్టణ అభివృద్ధిని విస్మరించారని, ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత చేసిన అభివృద్ధి పనులను బేరీజు వేసుకోవాలన్నారు. రాజన్న ఆలయాన్ని 4 ఎకరాల విస్తరణలో అభివృద్ధి చేస్తున్నామని,ఒక కన్ను రాజన్న ఆలయం ఇంకో కన్ను పట్టణ అభివృద్ధిగా ముందుకు పోతున్నమని వెయ్యి సంవత్సరాల పాటు ఉండేలా రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం అన్నారు. పట్టణ ప్రజలు మీకు విజ్ఞప్తి చేస్తున్నాను, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి, మీ వార్డు అభివృద్ధి చేసే బాధ్యత నాదన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీకి వేయాలని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉన్నారు వేములవాడ ఎమ్మెల్యే గా నేను మీకు అండగా ఉన్న ,నాకు చెయ్యి తిరిగే విధానంగా అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించలని పిలుపునిచ్చారు..

## బిఆర్ఎస్ 18వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా జలకం శ్యామల మద్దిలేటికి బి-ఫామ్ అందజేత



కొల్లాపూర్ ఫిబ్రవరి 3 : (విజన్ ఆంధ్ర) : నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థిగా జలకం శ్యామల మద్దిలేటిని పార్టీ ఖరారు చేసింది. ఈ మేరకు మంగళవారం కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కౌన్సిలర్ అభ్యర్థికి అధికారికంగా బి-ఫామ్ ను అందజేశారు. ?బి-ఫామ్ అందుకున్న అనంతరం జలకం శ్యామల , మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కి నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో టికెట్ కేటాయించినందుకు బీరం హర్షవర్ధన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. 18వ వార్డు ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని, బీరం హర్షవర్ధన్ రెడ్డి గారి సహకారంతో 18వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఖేడ్‌లో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్



**-- కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు**

నారాయణఖేడ్ ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర): మున్సిపల్ ఎన్నికల వేళ నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ శేట్కర్‌లి గారు ఆధ్వర్యంలో, పట్టణంలోని 8వ వార్డు మనసునపూర్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు తుకరంతో పాటు ఆయన అనుచరులు సుమారు 25 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కలిసి పనిచేస్తామని నూతనంగా చేరిన నాయకులు, కార్యకర్తలు తెలిపారు. వారితో పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ గారు, రహీం, గౌస్ చిస్తీ, డ్యానియల్, మైపాల్, విట్టల్ తదితరులు కలరు

## బాల్య స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

తుంగతుర్తి ఫిబ్రవరి 3( విజన్ ఆంధ్ర) పదవ తరగతి చదువుకున్న బాల్య స్నేహితుడు ఏగూరి కిరణ్ మాతృమూర్తి ఏగూరి వసంత అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందడం పట్ల 2010 బ్యాచ్ స్నేహితులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన దశదిన కార్యక్రమంలో వారు పాల్గొని మృతులాలి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబానికి ఎనిమిది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి, తమ వంతు భరోసాను కల్పించారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలవడం స్నేహబంధానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈదురి పరశురాములు, ఇరుగు సుధాకర్, తడకమళ్ళ రవికుమార్, జటాంగి మధు, ఎస్.కె. యాకూబ్ పాషా, బొజ్జ సాయికిరణ్, బరపడి సునీల్, కొమ్ము కిరణ్, మద్దెల నతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాసేవే ధ్యేయం.. అభివృద్ధే లక్ష్యం

**-ఇంటింటి ప్రచారంతో ప్రజల మన్ననలు పొందుతున్న ఎండి జాహేద్**

**-11వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతా : కౌన్సిలర్ అభ్యర్థి**

**-మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం**



తెలకపల్లి, ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర) రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకులు ఈనెల 1న ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ నాయకులు ధ్వజమెత్తారుమండల పరిధిలోని ఆలేరులో సోమవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఇచ్చిన హామీల మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల విద్యుత్తు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం పంపిణీ, లాంటి ఆరు గ్యారంటీల పథకాల అమలును సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో విజయవంతంగా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జింకల ఈశ్వరయ్య, అవుట వెంకటస్వామి, వార్డు సభ్యుడు వెంకటయ్య, రామకృష్ణ, నవీన్, అంజి, మల్లేష్, రాజు, రాంచందర్, ఎండి నిరంజన్, బాలపీరు,తిరుపతయ్య, రాములు, బిచ్చయ్య, శ్రీను,శేఖర్, ఆలేరు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇతర రాష్ట్రాల వ్యాపారుల నుండి స్థానిక వ్యాపారులను కాపాడాలి

**-- ఇతర రాష్ట్రాల వారితో లోకల్ వ్యాపారులు దివాలా**

**---- వలిగొండ వర్తక వ్యాపార సంఘం జె ఏ సి వినతి**



యాదాద్రి ఫిబ్రవరి 03 వలిగొండ (విజన్ ఆంధ్ర) వలిగొండలో స్థానిక వ్యాపారులను రక్షించేందుకు ఇతర రాష్ట్రాల వారికి షాపులు ఏర్పాటు చేయకుండా కట్టడి చేయాలని వలిగొండ వర్తక, వ్యాపార సంఘం జె ఏ సి సంఘం ప్రతినిధులు స్థానిక ఎమ్మార్వో,ఎం పి డి ఓ,ఎస్సై యుగేందర్ గౌడ్,

గ్రామపంచాయతీ సెక్రటరీ ల కు వినతిపత్రం సమర్పించారు.అనంతరం వర్తక సంఘం అధ్యక్షుడు బెలిదే శ్రీనివాస్ మాట్లాడుతూ వలిగొండలో తక్కువ జనాభా ఉన్నప్పటికీ ఇప్పటికే ఎక్కువ సంఖ్యలో దుకాణాలు ఉ ండటం వల్ల స్థానిక వ్యాపారులు నష్టాల్లో కూరుకుపోయారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాల నుండి వచ్చి వ్యాపారం చేసే వారు అధిక కిరాయిలు ఇచ్చి షాపులు తీసుకోవడం వల్ల స్థానికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వ్యాపారులు కొద్ది నెలలు మాత్రమే వ్యాపారం చేసి వెళ్లిపోతున్నారని, దీని వల్ల మార్కెట్ స్థిరత్వం దెబ్బతింటోందని పేర్కొన్నారు. స్థానికంగా సంవత్సరాలుగా వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్న కుటుంబాల జీవనోపాధి ప్రమాదంలో పడుతోందని తెలిపారు.ఇలా కొనసాగితే భవిష్యత్తులో స్థానిక వ్యాపారులు పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని, చేతివృత్తులు, కులవృత్తులపై ఆధారపడి జీవించే ప్రజలు రోజువారీ కూలీలుగా మారే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే స్థానిక నిరుద్యోగ యువతకు కొత్తగా వ్యాపారం ప్రారంభించే అవకాశాలు తగ్గిపోతాయని చెప్పారు.కావున స్థానిక వ్యాపారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఇతర రాష్ట్రాల వారికి షాపులు ఏర్పాటు చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని వలిగొండ వర్తక, వ్యాపార సంఘం జె ఏ సి విజ్ఞప్తి చేసింది.ఈ కార్యక్రమంలో బిసి సంఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి,బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ జానీ అఫ్రోజ్,
వర్తక సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# బాచుపల్లి స్మశాన వాటిక తొలగింపుపై ఆందోళన...

**మంత్రి శ్రీధర్ బాబును కలిసి వినతి పత్రం సమర్పించిన కొలన్ హన్మంత్ రెడ్డి**

**- 50 ఏళ్లుగా ప్రజలకు సేవలందిస్తున్న స్మశాన వాటికను కొనసాగించాలి: గ్రామస్థుల విజ్ఞప్తి**

**-ప్రజలకు ఇబ్బందులు కలగకుండా న్యాయం చేస్తాం: మంత్రి శ్రీధర్ బాబు హామీ**



బాచుపల్లి, ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బాచుపల్లి ప్రాంతంలో గత 50 సంవత్సరాలుగా కొనసాగుతున్న స్మశాన వాటికను తొలగించాలనే ప్రతిపాదనపై స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఇటీవల ఏర్పడిన కొత్త కాలనీల నివాసులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో, స్మశాన వాటికను తొలగిస్తే సుమారు 50 వేల మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ స్మశాన వాటిక గ్రామానికి కేంద్రబిందువులా ఉండి, ఎన్నో దశాబ్దాలుగా ప్రజల అవసరాలను తీర్చుతోందని వారు తెలిపారు. అంతేకాకుండా, ఎంపీపీ, మున్సిపల్ కార్పొరేషన్ పాలన కాలంలో స్మశాన వాటిక అభివృద్ధి కోసం ప్రభుత్వ నిధులు కూడా కేటాయించబడిన విషయాన్ని గ్రామస్థులు గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మంగళవారం రాష్ట్ర ఐటీ ఉ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి సమస్యపై వినతి పత్రం సమర్పించారు. స్మశాన వాటిక అనేక సంవత్సరాలుగా ప్రజలకు ఉపయోగపడుతోందని, ప్రజల భావోద్వేగాలు, అవసరాలను పరిగణనలోకి తీసుకొని దానిని కొనసాగించేలా ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు.
దీనిపై స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు సంబంధిత అధికారులతో సమగ్రంగా అంశాన్ని పరిశీలించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, స్థానిక గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జహీరాబాద్‌లో ఘోరం..

## కడుపులోకి దిగిన ఇనుప చువ్వలు



జహీరాబాద్ ఫిబ్రవరి 03 (విజన్ఆంధ్ర): జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ ప్రాంతంలో జరిగిన ఘోర ప్రమాదంలో రాజు (50) అనే కూలీ తీవ్రంగా గాయపడ్డాడు. నిర్మాణంలో ఉన్న భవనంపై పని చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కింద పడటంతో ఇనుప చువ్వలు అతని కడుపులోకి గుచ్చుకున్నాయి. రంజోల్ గ్రామానికి చెందిన రాజుకు జరిగిన ఈ ప్రమాదంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. సమాచారం అందుకున్న వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని చాకచక్యంగా రక్షణ చర్యలు చేపట్టారు. కడుపులో గుచ్చుకున్న ఇనుప చువ్వలను అక్కడికక్కడే కత్తిరించి, ప్రథమ చికిత్స అందించారు. అనంతరం రాజును జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమయస్ఫూర్తితో ప్రాణాపాయం నుంచి కాపాడిన 108 ఈఎంటీ సంగమేశ్వర్, అంబులెన్స్ పైలట్ శ్రీనివాస్‌లను స్థానికులు అభినందించారు.

# గ్రామపంచాయతీ ఆవరణలో ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు



మహాదేవపూర్ ఫిబ్రవరి 03 (విజన్ ఆంధ్ర) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ సరిత ఆధ్వర్యంలో ఫిర్యాదుల బాక్స్‌ను ఏర్పాటు చేశారు. గ్రామంలోని సమస్యలను మౌఖికంగా చెప్పడంలో ఇబ్బందులు ఎదుర్కొనే వారు తమ ఫిర్యాదులను రాతపూర్వకంగా ఫిర్యాదు బాక్సులో వేయవచ్చని సర్పంచ్ తెలిపారు. ప్రతి సోమవారం ఫిర్యాదు బాక్స్‌ను తెరిచి అందులో వచ్చిన సమస్యలను పరిశీలించి, పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు. సోషల్ మీడియాలో సమస్యలను వైరల్ చేయకుండా, నేరుగా ఫిర్యాదు బాక్స్ ద్వారా సమస్యలను తెలియజేయాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి, కార్యదర్శి స్వాతి, వార్డు సభ్యులు శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

# బండ ఆధ్వర్యంలో భారీగా మజ్జిగ పంపిణీ

అనంతపురం ఫిబ్రవరి 2 (విజన్ ఆంధ్ర): అనంతపురం రూరల్ మండల పరిధిలోని రాజన్న పల్లి గ్రామంలో వెలసిన అక్కమ్మ గార్ల తిరునాళ్ల సందర్భంగా ఆ గ్రామపంచాయతీ సర్పంచ్ అంజి యాదవ్ (బండ) ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉదయం నుంచి సాయంత్రం దాకా వందలాది మంది భక్తులకు రుచికరమైన మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంజి యాదవ్ మాట్లాడుతూ ఈ చిరునాళ్లకు జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున భక్తాదులు తరలివస్తున్న నేపథ్యంలో వారికి తెల్లదనాన్ని ఇచ్చే మజ్జిగను సర్పరి చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని సర్పంచ్ అంజి యాదవ్ తెలియజేశారు.

# జహీరాబాద్--బీదర్ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

## - ఇద్దరు మృతి... ఐదుగురికి తీవ్ర గాయాలు

జహీరాబాద్ ఫిబ్రవరి 03 (విజన్ఆంధ్ర): జహీరాబాద్--బీదర్ ప్రధాన రహదారిపై న్యాల్కల్ మండల పరిధిలోని మామిడిగి గ్రామం వద్ద సోమవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎదురుగా వస్తున్న ట్రక్కు ఆటోను ఢీకొనడంతో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం గంగ్వార్ నుంచి బీదర్ వైపు వెళ్తున్న ఆటోను ఎదురుగా వేగంగా వస్తున్న ట్రక్కు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వడ్డీ గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ కమల (40), ఝరాసంగం మండలం భోజ్యానాయక్ తండాకు చెందిన అంబ్యానాయక్ (55) అక్కడికక్కడే మృతి చెందారు. ఆటోలో ప్రయాణిస్తున్న మరో ఐదుగురికి తీవ్ర గాయాలు కావడంతో వారిని వెంటనే చికిత్స నిమిత్తం బీదర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుల్లో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ప్రమాదం కారణంగా



జహీరాబాద్--బీదర్ రహదారిపై కొంతసేపు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఇందిరమ్మ పాలనతోనే గ్రామాల అభివృద్ధి..

## - చేవెళ్ల చైర్మన్ పీఠం కాంగ్రెస్‌దే: దేవర సమత వెంకట్ రెడ్డి

చేవెళ్ల,ఫిబ్రవరి 02 (విజన్ ఆంధ్ర): ఇందిరమ్మ రాజ్యంలోనే గ్రామీణ ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ దేవర సమతా వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం 9వ, 10వ వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు తాళ్లపల్లి నర్సిములు, నడిమొల్ల శంకర్‌లకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి కూడా పాల్గొని చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రచారానికి వెళ్లిన నాయకులకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ప్రధానంగా మహిళా ఓటర్లు పాటలు పాడుతూ, బతుకమ్మ ఆడుతూ.. పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహం చూపించారు. ఈ సందర్భంగా దేవర సమతా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పాలనలోనే అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందుతాయని పేర్కొన్నారు. దామరగిద్ద ప్రాంత అభివృద్ధికి ఎప్పుడూ ముందుండి పనిచేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలకు స్పందించే నాయకత్వం కాంగ్రెస్ పార్టీలోనే ఉందని, 9వ, 10వ వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులకు ఓటు వేసి ఘన విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు వెంకటేశం గుప్తా, మధుసూదన్ గుప్తా, మూడిమ్యాల్ పీఏసీఎస్ మాజీ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మహమ్మద్ ఖాదీర్ హుస్సేన్, చోటు బాయ్, మాల వెంకటయ్య, ప్రతాప్ రెడ్డి, బి. సంజీవ, పోతురాజు నవీన్, దప్పు రాజు పాల్గొన్నారు.

# విబిజి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి

## ఎంజిఎన్ఆర్ఈజిఎస్ పేరు మార్పు పై కాంగ్రెస్ ధర్నా

మల్హర్, ఫిబ్రవరి 03 విజన్ ఆంధ్ర: కేంద్ర ప్రభుత్వం ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ పథకాన్ని రద్దు పరిచి కార్పోరేట్ శక్తులకు దోచి పెట్టెందుకే ఉపాది పేరు మార్చి విబి జి రామ్ జి చట్టాన్ని తీసుకు వచ్చిందని ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ దండు రమేష్ ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రమైన తాడిచెర్ల ఎంపీడీఓ కార్యాలయం సమీపంలో ఎంజిఎన్ఆర్ఈజిఎస్ పథకం పేరు మార్పుపై కాంగ్రెస్ శ్రేణులు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విబి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం 2005 లో మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని ఎంతో ఆదర్శంగా తయారు చేసిందని ఉమ్మడి రాష్ట్రంలోని వైయస్ హయాంలో నిరుపేదలకు హక్కులు కల్పిస్తూ దానిని పథకంగా అమలుపరచడం జరిగిందని తెలిపారు. నాటి యుపిఏ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించేందుకు ఎంజిఎన్ఆర్ఈజిఎస్ పథకాన్ని తీసుకొస్తే అలాంటి గొప్ప పథకాన్ని పేరు మార్చి విబి జి రామ్ జి చట్టాన్ని కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టేందుకు కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ యత్నించడం హేయమైన చర్య అని ఖండించారు. కొత్త చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ శ్రేణులు తీర్మానం చేసి ఎంపిడిఒ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బడితల రాజయ్య, మాజీ ఎంపిపి చింతలపల్లి మలహాల్ రావు, కాటారం మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, మాజీ ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య, నాయకులు కుంభం రమేష్ రెడ్డి, జంపయ్య, ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యులు బీముని సారయ్య, జిల్లా యూత్ నాయకులు మండల రాహుల్, సర్పంచులు జంగిడి శ్రీనివాస్, బండి స్వామి, గడ్డం క్రాంతి, బండారి నర్సింగ రావు, మేకల రాజయ్య, చంద్రగిరి సంపత్, కొండ రాజమ్మ, బొమ్మ రజీత, తాడిచెర్ల ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్, వార్డు సభ్యులు ఇందారపు చంద్రయ్య, తిర్రి అశోక్ గౌడ్, తాటికొండ కేశవచారి, కేసారపు చంద్రయ్య, కిషన్ నాయక్ రవి, రజిత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# జీవశాస్త్రంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు



బాన్సువాడ ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర). జీవశాస్త్రంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మంగళవారం బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. మండల స్థాయి జీవశాస్త్రం టాలెంట్ టెస్ట్ ను ఈరోజు గవర్నమెంట్ హై స్కూల్, బాన్సువాడ నందు విజయ వంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భం గా ఆయన విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడుతూ. జీవశాస్త్రం యొక్క ప్రాముఖ్యత, భవిష్యత్తులో వైద్య, శాస్త్ర, పరిశోధన రంగాలలో జీవశాస్త్రం కలిగిన అవకాశాలు, అలాగే టాలెంట్ టెస్ట్‌ల ప్రాముఖ్యతను వివరించారు. ఇటువంటి పరీక్షలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తాయని ఆయన పేర్కొన్నారు. టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. అలాగే జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు ఐ. శ్రీకాంత్ జిల్లా పరిషత్ హై స్కూల్ బుడమ్మి, రామ్ చరణ్ జిల్లా పరిషత్ హై స్కూల్ బోర్లం, రాహుల్ జిల్లా పరిషత్ హై స్కూల్ కోనాపూర్, మహమ్మద్ షాదాబ్ గర్ల్స్ హై స్కూల్ బాన్సువాడ, జి. శైలజ, జిల్లా పరిషత్ హై స్కూల్ కోనాపూర్, కే. హాసిని మోడల్ స్కూల్, నిదా మహీన్ మోడల్ స్కూల్, ఈ విద్యార్థుల కు మండల విద్యాధికారి నాగేశ్వరరావు బహుమతులు అందజేసి, జిల్లా స్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో బయో సైన్స్ ఫోరం కోఆర్డినేటర్లు శ్రీ బి. రాజేశ్వర్, శ్రీ నరసింహా చారి, అలాగే మండలంలోని వివిధ పాఠశాలల జీవశాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెచ్ఈసీ గ్రూప్ ఏర్పాటు చేయాలి

## ప్రిన్సిపాల్‌కు వినతిపత్రం అందజేత


కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 3 ఫిబ్రవరి 2026: వెల్దండ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెచ్ఈసీ (ఎజుజ) గ్రూప్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ రోజు కళాశాల ప్రిన్సిపాల్ గోపాలరావుకు వినతిపత్రం అందజేశారు.
ప్రస్తుతం ఈ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ గ్రూపులు తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాల్లో అందుబాటులో ఉన్నాయని, వీటితో పాటు నూతనంగా హెచ్ఈసీ గ్రూప్‌ను ప్రారంభించాల్సిన అవసరం ఉందని వినతిపత్రంలో పేర్కొన్నారు. హెచ్ఈసీ గ్రూప్ ద్వారా విద్యార్థులు దేశ చరిత్ర, సంస్కృతి గురించి అవగాహన పెంపొందించుకోవడంతో పాటు ఉపాధ్యాయ, పోలీస్, ఆర్మీ, న్యాయవాది ఉద్యోగాలు, అలాగే గ్రూప్-1, 2, 3 వంటి పోటీ పరీక్షలకు మెరుగైన సిద్ధత సాధించవచ్చని వివరించారు. ప్రత్యేకంగా ఈ ప్రాంతంలోని దళిత, బహుజన, ఆదివాసీ గిరిజన పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వెల్దండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెచ్ఈసీ గ్రూప్‌ను ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు సంతోష్, రమేష్, కార్తీక్, సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాసుల రాజు యాదవ్

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి చేతుల మీదుగా పార్టీలోకి ఆహ్వానం

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 3 ఫిబ్రవరి 2026: కల్వకుర్తి పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాసుల రాజు యాదవ్ ఈ రోజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పట్టణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్ కుమార్ యాదవ్, విజయ్ కుమార్ రెడ్డి, భూపతి రెడ్డి, శానవాజ్ ఖాన్, రమాకాంత్ రెడ్డి, నాని యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందని, కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసి కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. మాసుల రాజు యాదవ్ కాంగ్రెస్ పార్టీలో చేరడం పార్టీని మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు.

# శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారి ఆధ్వర్యంలో 10వ తరగతి పోస్టర్ ఆవిష్కరణ



మర్పల్లి ఫిబ్రవరి 02 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కూతురు గడ్డం అనన్య గెలిపే లక్ష్యంగా మర్పల్లి మండల కాంగ్రెస్ నాయకులు పసియుద్దిన్, మహేష్ , వెంకట్

## -శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

వికారాబాద్ నియోజకవర్గ శివరామ్ నగర్ కాలనీలో సోమవారం ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయమే ధ్యేయంగా నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు.
వికారాబాద్ లోని శివరామ్ నగర్ కాలనీలో నీ 31వ వార్డు అభ్యర్థి మల్లికార్జున గౌడ్,32 బాదం అనురాధఅశోక్ తరపున ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పసియోద్దీన్, మహేష్ మరియు వెంకట్ గారు వార్డులోని ప్రతి గడపకూ వెళ్లి, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ, "చేతి గుర్తు"కే మీ అమూల్యమైన ఓటు వేసి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.
గడ్డం అనన్య నాయకత్వంలో వికారాబాద్ మున్సిపాలిటీ సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే కాంగ్రెస్ అభ్యర్థులను ఆదరించాలని వారు కోరారు.

# కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమం అభివృద్ధి సాధ్యం

## -ఎమ్మెల్యే వేముల వీరేశం

## -ఏడో వార్డులో ఎన్నికల ప్రచారం



చిట్యాల ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర) : కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. మున్సిపల్ ఎన్నికలలో భాగంగా మంగళవారం నాడు చిట్యాల మున్సిపాలిటీలో మంగళవారం నాడు ఏడవ వార్డు అభ్యర్థి దేశపాక లతా రాజేష్ మద్దతుగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం,ఇందిరమ్మ ఇండ్లు,అర్హులకు అందరికీ కొత్త రేషన్ కార్డులు,సన్న బియ్యం, పేద కుటుంబాలకు రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్తు సౌకర్యం వంటి సంక్షేమ పథకాలను ఇప్పటికే అమల్లో ఉన్నాయి.అలాగే ఏడవ వార్డులో మురుగు కాలువలు,రోడ్లు, తాగునీరు,పారిశుద్ధం వంటి ప్రతి సమస్యను గుర్తించి కాలపరిమితిలో పూర్తిగా పరిష్కరిస్తామని ప్రజలకు స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు.గెలిచిన వెంటనే వార్డును అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోకల దేవదాసు, మారగొని ఆంజనేయులు,వనమా వెంకటేశ్వర్లు,పోకల అశోక్, గంటపాక స్వామి,పాల శివ దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన ఉపాధి హామీ పనులను పరిశీలించిన, జటప్రోలు గ్రామ సర్పంచ్

## ఉపాధి హామీ పని ప్రదేశంలో కూలీలు పలు జాగ్రత్తలను పాటించాలి

## జటప్రోలు గ్రామ సర్పంచ్ పద్మమ్మ కృష్ణయ్య



కొల్లాపూర్ ఫిబ్రవరి 3 : (విజన్ ఆంధ్ర) : నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండల పరిధిలోని జటప్రోలు గ్రామ శివారులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను మంగళవారం గ్రామ సర్పంచ్ పద్మమ్మ కృష్ణయ్య అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పద్మమ్మ కృష్ణయ్య మాట్లాడుతూ, మొదలైన ఉపాధి హామీ పనులలో పనులు చేస్తున్నటువంటి గ్రామ ప్రజలు కొన్ని ముఖ్య జాగ్రత్తలను పాటించండి అని, ముఖ్యంగా ఎండలో పనిచేస్తున్నప్పుడు మంచినీటిని త్రాగాలని, అలాగే పనిముట్లతో పని చేసేటప్పుడు ఎలాంటి గాయాల పాలు కాకుండా జాగ్రత్తగా మీ పనులను చేసుకోవాలని,చెత్తాచెదారంలో ఏవైనా విష సర్పాలు ఉండొచ్చు అలాంటి చెత్తను తీసేటప్పుడు పనిముట్ల అలాగే కర్రల సహాయంతో తొలగించండి అని, పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు మంచినీరును, ప్రథమ చికిత్స బాక్సు అందుబాటులో ఉండే విధంగా గ్రామపంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్లు చూసుకోవాలని గ్రామ సర్పంచ్ అధికారులకు కొన్ని ముఖ్య సూచనలు చేశారు. అలాగే గ్రామంలో ఎవరైనా ఉపాధి హామీ పనికి వెళ్లాలంటే మీ జాబ్ కార్డులను ఫీల్డ్ అసిస్టెంట్ తో పని కోసం డిమాండ్ పెట్టించుకోండని జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పకుండా ఉపాధి హామీ కల్పిస్తామని సర్పంచ్ పద్మమ్మ కృష్ణయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో జటప్రోలు పంచాయతీ కార్యదర్శి కౌసర్ సుల్తానా బేగం , ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ రమాబాయి, గ్రామ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.

# ప్రతిభకు వేదిక... ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో కొత్త దిశ!

## జీడిమెట్లలో 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ -- ఎంపికైన వారికి ఎన్ఆర్ఎస్సీ విజిట్

జీడిమెట్ల, ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర): విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి, వారి భవిష్యత్తుకు సరైన దిశ చూపించాలన్న లక్ష్యంతో ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా జీడిమెట్ల ప్రాంతంలో వినూత్న కార్యక్రమం చేపట్టారు. జీడిమెట్ల పరిధిలోని ఐదు ప్రభుత్వ పాఠశాలల 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షను చిల్డ్రన్ ఫ్రెండ్లీ పోలీసింగ్ భావనను ప్రతిబింబించేలా స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించారు.
ఈ టాలెంట్ టెస్ట్‌కు జీడిమెట్ల ప్రాంతంలోని ఐదు ప్రభుత్వ పాఠశాలల నుంచి మొత్తం 366 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల మేధస్సు, అవగాహన, ఆలోచనా సామర్థ్యాన్ని అంచనా



వేసేందుకు ఈ రాత పరీక్ష నిర్వహించగా, ప్రతి పాఠశాల నుంచి ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేయనున్నారు. ఎంపికైన విద్యార్థులను త్వరలోనే లిలినేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్సీ)లిలికు తీసుకెళ్లి, ఉపగ్రహ సాంకేతికత, అంతరిక్ష విజ్ఞానం, శాస్త్రీయ పరిశోధనలపై ప్రత్యక్ష అవగాహన కల్పించనున్నారు. సాధారణంగా అందుబాటులో లేని ఈ అవకాశం విద్యార్థుల్లో శాస్త్రంపై ఆసక్తిని పెంచి, పెద్ద లక్ష్యాలు పెట్టుకునేలా ప్రోత్సహించనుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా జీడిమెట్ల ఎస్‌హెచ్‌వో గడ్డం మల్లేష్ మాట్లాడుతూ,"పిల్లలలో దాగి ఉన్న ప్రతిభను చిన్న వయసులోనే గుర్తించి వారికి సరైన దిశ చూపించడమే మా లక్ష్యం. పోలీస్ అంటే భయం కాదు, మిత్రుడిగా ఉండాలన్న భావనతో ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహించాం అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో ఈ పరీక్ష చేపట్టాం అని చెప్పారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్‌కు తీసుకెళ్లి శాస్త్రీయ అవగాహన కల్పిస్తాం. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తాం" అని తెలిపారు. చట్ట పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతను మేళవిస్తూ, విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలిచిన ఈ కార్యక్రమం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానికుల నుంచి ప్రశంసలు అందుకుంటోంది.



# మల్లారెడ్డి పేట సర్పంచ్ వార్డు సభ్యుల ను సన్మానించిన మండల యాదవ మహా సభ అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్

గంభీరావుపేట ఫిబ్రవరి 3 విజన్ ఆంధ్ర(ఆంధ్ర)గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట సర్పంచ్ చేకూటి మహేష్ యాదవ్ తోపాటు యాదవ వార్డు సభ్యులను అఖిలభారత యాదవ మహాసభ గంభీరావుపేట మండల అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ మంగళవారం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవులు రాజకీయంగా ఎదగాలని ఐకమత్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి బొంగు మల్లేశం యాదవ్ మండల కమిటీ సభ్యులు మామిళ్ల రాజు యాదవ్ బురవేణి రాజు యాదవ్ ఎక్కల దేవి చంద్రం యాదవ్ యాదవ సంఘం మల్లారెడ్డిపేట అధ్యక్షులు బండ దేవరాజు యాదవ్ వార్డు మెంబర్లు మౌనిక యాదవ్ చేకూటి పెద్ద అంజయ్య యాదవ్ శ్రవణ్ యాదవ్ గొడుగు దేవయ్య యాదవ్ గుడికడి శ్రీకాంత్ యాదవ్ కొమురయ్య అరవింద్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి భవనం,పాఠశాల ప్రహరీ గోడ కొరకు భూమి పూజ

అందోల్ /మెదక్ ఫిబ్రవరి 03(విజన్ ఆంధ్ర ): రేగోడ్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో స్త్రీ శక్తి భవనం,పాఠశాల ప్రహరీ గోడ కొరకు భూమి పూజను మంగళవారం నాడు తెలంగాణ రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఆదేశానుసారం భూమి పూజ సర్పంచ్ పండరీ,పిఆర్ ఏఈ విజయ్ కుమార్ గౌడ్ చేశారు.గ్రామ ప్రజల సంక్షేమం,అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని సర్పంచ్ పండరి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ చోటు మియా,వట్ పల్లి ఏయంసి డైరెక్టర్ సంగమేశ్వర్,ఫాజిల్,ఉప సర్పంచ్ వినాయక్ రావు,ఉపాధ్యాయురాలు రాజకుమారి,అంగన్వాడీ కార్యకర్త మరియమ్మ,బోయిని సాయిలు, నాయకులు పండరీ రావు,ఉప్పరి రాజు,గంజి సుభాష్ వీరప్ప తదితరులు పాల్గొన్నారు.



# విజన్ ఆంధ్ర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జోగిపేట సీఐ డి.అనిల్ కుమార్

## ప్రజల్లో చట్టాలపై అవగాహన కల్పించడంలో మీడియాదే కీలక పాత్ర.

అందోల్ /సంగారెడ్డి ఫిబ్రవరి 03(విజన్ ఆంధ్ర ): విజన్ ఆంధ్ర సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను జోగిపేట సీఐ డి.అనిల్ కుమార్ మంగళవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సమాజంలో శాంతిభద్రతలు,చట్టపరమైన అవగాహన పెంపొందించడంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ,పోలీసు శాఖతో సమన్వయంగా పనిచేస్తేనే నేరాల నివారణ సాధ్యమవుతుందని సీఐ అన్నారు.విజన్ ఆంధ్ర పత్రిక ద్వారా ప్రజలకు ఉపయోగపడే సందేశాలు విస్తృతంగా వార్తలు రాయాలని ఆకాంక్షించారు.పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రజల రక్షణకే కట్టుబడి ఉందని,ఎలాంటి సమస్యలు ఎదురైనా పోలీసులను



సంప్రదించేందుకు ప్రజలు వెనుకాడవద్దని సీఐ సూచించారు.సమాజ హితం దృష్టిలో పెట్టుకుని పనిచేస్తున్న విజన్ ఆంధ్ర పత్రిక సేవలను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో విజన్ ఆంధ్ర అందోల్ నియోజకవర్గం విలేకరి సంతోష్ రావు,నాయకులు వడ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మింగ మెతుకు లేదు మీసాలకు సంపెంగ నూనె

అన్నపు రాశులు ఒకచోట ఆకలి మంటలు మరొకచోట అంటూ ప్రముఖ విప్లవ కవి కాళోజీ అసమానతలు అంతరాలను గురించి చేసిన హెచ్చరిక వర్ణించిన తీరు సమాజంలో నెలకొన్న అంతరాల దొంతరకు ప్రతీక . అనాదిగా నిర్లక్ష్యానికి, అణచివేతకు గురవుతున్న అన్ని వర్గాల ప్రజల కోసం కవులు రచయితలు, మేధావులు, సామాజికవేత్తలు చేస్తున్న కృషి వ్యతిరేక పెట్టుబడిదారీ శక్తుల కుయుక్తుల వలన ఏటిలో పిసికిన చింతపండు అయిపోతున్నది. ప్రాథమిక అవసరాలను విస్మరించడం, అడగని విషయాలను పట్టించుకోవడం, ఆకర్షణ పథకాలకు అతి ప్రాధాన్యత ఇవ్వడం , కడుపు మండిన వారిని రెచ్చగొట్టడం , వాంతులు చేసుకుంటున్న వానికి పరమాన్నం మళ్లీమళ్లీ వడ్డించడం సమాజంలో ఉన్నత వర్గాల దృక్పథంతో పాటు పాలకుల తీరు కూడా అదే రకంగా ఉంటుంది. ఈ క్రమంలోనే అత్యంత దయనీయ పేదరిక ఆ ట్టడుగు స్థాయిలోని వారు ఆదివాసీలు దిక్కుమొక్కు లేని వారు నిర్లక్ష్యానికి గురవుతూనే ఉంటారు. కానీ వాళ్ల అనుభవిస్తున్నటువంటి నికృష్ట పరిస్థితి పాలకులకు పట్టదు. మిగతా సమాజము అంతకు ఆలోచించదు. ఎందుకంటే స్వార్థపూరిత ముసుగులో కొందరు మేధావులు, డబ్బు ఉన్నవాళ్లు, సంపన్న వర్గాలు, కార్పొరేట్ శక్తులు ,పాలకులతో సహా పేదల పట్ల చిన్నచూపు చూడడం నాటి నుండి నేటి వరకు ఆనవాయితీగా వస్తూనే ఉన్నది . అసమ సమాజాన్ని మరింత అసమాన తల వైపు నెట్టివేసే ఈ క్రమాన్ని నిర్మూలించనంతవరకు మింగ మెతుకు లేదు కానీ మీసాలకు సంపెంగ నూనె అన్న సామెత లాగా ఆకలికి పేదరికనికి నిర్లక్ష్యానికి అసమానతలకు అమానవీ య్యస్థితికి గురవుతూనే ఉంటారు కొన్ని వర్గాలు . అందుకే పేదవాడి కోపం పెదవికి చేటు అన్న సామెత ఒకనాటిది అయితే ఆ పేదరికం నుండి రాజుకున్న అసహనం , ది కాని రం కలవాడి పదవికి చేటు అన్న మాదిరిగా సమాజ పరిణామక్రమానికి దారితీయవచ్చు అనేది విజ్ఞుల అభిప్రాయం .

**ఆ విధానం, నినాదం సర్వత్రా సిగ్గుచేటు లి ప్రాథమిక అంశాల విస్మరించడం , ఆకర్షణ పథకాల అమలు చేయడం కడుపునిండిన వారికే అన్నం పెట్టినట్లుంది. పాలనలోనూ, జీవితంలోనూ ఆ పని తగదు**

**వివక్షత ఇలా ఉంది:**

ప్రభుత్వాలు పంచవర్ష ప్రణాళికల పేరుతో వివిధ రంగాలను అభివృద్ధి చేసే క్రమంలో కేటాయిస్తున్న నిధులను పరిశీలించినప్పుడు మెజారిటీగా ఉన్నటువంటి పేద వర్గాలకు నామమాత్రంగా కేటాయించడానికి బట్టి పాలకులు ఎవరి పక్షమో అర్థం చేసుకోవచ్చు. నాటి నుండి నేటి వరకు సుమారు 40 శాతం సంపద ఒక శాతంగా ఉన్నటువంటి సంపన్న వర్గాల చేతిలో ఉన్నప్పుడు మెజారిటీ ప్రజానీకానికి దేశ సంపద అందకుండా ప్రణాళిక బద్ధంగానే ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయా అనే అనుమానాన్ని పేదలతో పాటు సామాజికవేత్తలు కూడా వ్యక్తం చేస్తూ ప్రజల కర్తవ్యాన్ని గుర్తింపచేసే క్రమంలో జరుగుతున్న సంఘర్షణలు, వివాదాలు, యుద్ధాలు, అసమాన తలను నిర్మూలించే దిశగా కొనసాగాలి. ప్రభుత్వాలు నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమాలు కొనసాగిస్తున్న పథకాలు, అమలు చేస్తున్నటువంటి భారీ ప్రాజెక్టులు అత్యవసరమైన విషయాలను పక్కనపెట్టి ఆకర్షణ పథకాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేసే విధంగా ఉంటున్నవనీ అనేక సందర్భాలలో మనం చూడవచ్చు . కనీస అవసరమైనటువంటి నీరు, ఆహారము, గూడు, గుడ్డ , ఆరోగ్యం , చదువు ప్రజలకు అందకుండా అనేక ఇబ్బందులు పడుతూ రోడ్లమీద, ఫుట్పాతుల పైన, గుడారాల కింద, మురికి కూపాల సమీపంలో జీవిస్తున్న వారిని ప్రాతిపదికగా తీసుకోకపోవడం అంటే దేశ జనాభాలో వీరు భాగం కాదా? ఓటర్లుగా ఓటు వేయడానికి అర్హులే కానీ దేశ సంపదను అనుభవించడానికి వీరికి చట్టపరంగానూ న్యాయపరంగానూ అవకాశాలు లేకపోవడం ఏమిటి ? వీళ్ళ పిల్లలకు చదువు అందడం లేదు, వీళ్ళకు కనీస సౌకర్యాలు లభించడం లేదు, ఈ దుస్థితి ఎందుకు దాపురించింది ? ఈ పరిస్థితికి ఎవరు బాధ్యులు ? రోడ్లమీద అందచ శీ దాల బొమ్మలు , చెరువు కట్టల మీద వివిధ రకాల విన్యాసాలు, రంగుల రంగుల కలర్ లైట్లు, నిలువెత్తు విగ్రహాలు, ఆకాశమెత్తు ఫ్లెక్సీలు అమర్చి ప్రజలను ఆకర్షించడం సరే కానీ ఆ స్థాయిలో ప్రజల సామాజిక ,ఆర్థిక జీవితం అమలులో ఉండాలి కదా! మానవీయ విలువలు ఆచరణలో కనిపించాలి కదా! విద్య, వైద్యంలోనూ న్యాయం లోనూ ప్రజలకు నామమాత్రపు వాటా కూడా లభించడం లేదు . విద్యా వైద్యానికే ప్రజల యొక్క సంపాదనలో ముప్పావుల వంతు దుబారాగా ఖర్చు అవుతుంటే పేదలు మరీ పేదలుగా కలత చెంది తమ బ్రతుకులు ఇంతేనా? అని కృంగిపోతా ఉంటే ప్రైవేటు రంగంలో ఆసుపత్రులు విద్యాలయాలను ప్రభుత్వమే ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్యను వైద్యాన్ని నిర్వీర్యం చేస్తున్న పరిస్థితులు మింగ మెతుకు లేదు కానీ మీసాలకు సంపెంగ నూనె అన్న చందానికి సరిపోవడం లేదా ? "కనీసం కడుపు నింపుకోవడానికి తిండి ముఖ్యం ఆ తర్వాతనే ముఖాన్ని శరీరాన్ని సబ్బులు సెంట్లు నూనెలతో అలంకరించుకోవడం . ప్రాథమిక విషయాలను పక్కన పెట్టినటువంటి ఏ వ్యవస్థ గాని, నిర్మాణం కానీ , సామాజిక చట్రం కానీ సరిగా నిలబడదు . ఆ వ్యవస్థ పేక మేడ లాగా కూలిపోతుంది . మెజారిటీగా ఉన్నటువంటి కోట్లాది ప్రజల మౌలిక అవసరాలను పక్కన పెట్టినటువంటి పాలకులు, తోడుగా నిలబడుతున్న ప్రైవేటు పెట్టుబడిదారీ వ్యవస్థ ఆ పేద వర్గాల కొనుగోళ్లతోనే కదా కోటీశ్వరులుగా మారుతున్నది, అధికారం చలాయిస్తున్నది, ఆధిపత్యం అనుభవిస్తున్నది." ఈ వాస్తవాలను మరిచిపోకూడదు. మూలాన్ని గుర్తించకపోతే , ప్రజల కలాన్ని బలాన్ని గలాన్ని అంగీకరించకపోతే పేదవాడి కోపం పెదవికి చేటు కాదు కలవాడి పదవికే చేటవుతుంది. 20% పేదరికం ఈ దేశంలో నిరంతరంగా నిర్భ్యంతరంగా నికృష్టంగా కొనసాగుతూనే ఉన్నది. పత్రికా రంగంలో స్వేచ్ఛ స్వాతంత్రాలు లేక వాస్తవ పరిస్థితులను పాలన విషయాలను ప్రశ్నించిన పాపానికి ఎందరో జర్నలిస్టులు బలై నారు. ఎందరో కవులు కళాకారులు మేధావులు చిత్రహింసలకు గురైనారు. పేదలు అణగారిన వర్గాలు మహిళలు అవమానాలకు గురైనారు అత్యాచారాలకు బలైనారు . ఇదంతా కూడా సంపన్న వర్గాల లేదా పెట్టుబడి దారి దృక్పథం నుండి వెళ్ళువెత్తిన ఆధిపత్య ధోరణికి పరాకాష్టగా భావించవచ్చు . లి"మెజారిటీ ప్రజలు శ్రమను, కాయ కష్టాన్ని, నిజాయితీని, విలువలను నమ్ముకుని బతుకుతుంటే వీళ్ళ జీవన సంస్కృతిని గౌరవించని ప్రభుత్వాలు పెట్టుబడుదారి వర్గాలు చిన్న చూపు చూస్తూ వారికి ఏ అవకాశాలు అందకుండా కేవలం మట్టి బొమ్మలుగా చూస్తున్న విషయాన్ని మనం గమనించొచ్చు ." ఈ పరిస్థితులు మారాలి ప్రజలే ప్రభువులని అంగీకరించాలి పాలకులు ప్రజలకు సేవకులమని ఒప్పుకొని తీరాలి. "పెట్టుబడిదారీ వర్గాల బతుకుదెరువుకు ఉనికికి ప్రధానం సాధారణ ప్రజలే అని గుర్తించాలి . అప్పుడు మాత్రమే మౌలిక సమస్యలు పరిష్కరించబడతాయి ఆపైన సంపెంగ నూనె, సెంట్లు, ఆకర్షణ పథకాలు, రంగు రంగుల లైట్లు, నమూనా బొమ్మలు, నిలువెత్తు విగ్రహాలు, అద్దాల మేడలు, రంగుల గోడలు కడితే ఎవరికి అభ్యంతరం ఉండదు. ప్రాథమిక విషయాలను పట్టించుకోనందుకే ప్రజలు బుద్ధి జీవులు మేధావుల అభ్యంతరం , ఆందోళన."

(ఈ వ్యాసకర్త సామాజిక రాజకీయ విశ్లేషకుడు అరసం రాష్ట్ర కమిటీ సభ్యుడు హుస్నాబాద్ జిల్లా సిద్దిపేట తెలంగాణ )



వడ్డేపల్లి మల్లేశం 9014206412

# అంబటి పై మండిపడ్డ బల్ల పల్లవి




అనంతపురం ఫిబ్రవరి3 (విజన్ ఆంధ్ర): మాజీ మంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో అనంతపురం మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ జిల్లా మహిళ నాయకురాలు బల్లా పల్లవి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా బల్ల పల్లవి మాట్లాడుతూ అంబటి రాంబాబు చేసుకున్న అదృష్టం ఏమిటంటే రాయలసీమ కాకపోవడం ఆయన చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఎందుకంటే రాయలసీమలో అంబటి రాంబాబు అనే వ్యక్తి ఉండిుంటే సినిమా మరోలా ఉండేదని సీమ పౌరుషం అంటే ఏమిటో చూపించే వాళ్ళమని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆ రకంగా దూర్భాషలాడడం ఎంతవరకు సమంజసమని వెంటనే ప్రజా క్షేత్రంలో అంబటి రాంబాబు ముఖ్యమంత్రి కి యావత్తు రాష్ట్ర ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని పల్లవి డిమాండ్ చేశారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వర్లుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

## పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం: రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

## --ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి


నిజామాబాద్,ఫిబ్రవరి 3:( విజన్ ఆంధ్ర) : మోపాల్ మండల కేంద్రంలోని రైతు వేదిక లో మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి మోపాల్ మండలంకు చెందిన 104 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అయిన నేపథ్యంలో పేదలకు తోడుగా వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం అప్పులు చేసి తెలంగాణను దివాళా తీసిందని విమర్శించారు.

వృద్ధులకు త్వరలోనే పెన్షన్ ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారని గుర్తు చేశారు. బస్సు ప్రయాణం, వడ్డీలేని రుణాలు, రైతు భీమా, రైతు భరోసా, రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత కరెంట్ వంటి పథకాల ద్వారా పేదలు ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు. మహిళల ఆర్థిక శక్తివంతతకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వ లక్ష్యం కోటి మంది మహిళలను కోటీశ్వర్లుగా తీర్చిదిద్దడమేనన్నారు.

ఇందిరామహిళా శక్తి కింద డ్రాక్వా గ్రూపులు సిండికేట్‌గా ఏర్పడి బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకిస్తే నెలకు రూ.70,000 ఆదాయం వచ్చే అవకాశమున్నట్లు వివరించారు. రైతును రాజును చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని, రైతులకు ఉచిత కరెంట్, రైతుభరోసా, రుణమాఫీ వంటి పథకాలు కొనసాగుతున్నాయన్నారు. బీజేపీ పాలిస్తున్న రాష్ట్రాల్లో సంక్షేమ పథకాలు లేకపోవడం ప్రజలు గమనించాలని సూచించారు. ఎన్నికల సమయంలో రాముడి పేరు తెరపైకి తెచ్చి ఓట్లు అడుగుతున్నారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో ముప్పాగంగా రెడ్డి, పీసీసీ డెలికెట్ శేఖర్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్ లు మండల కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులకు బి–ఫామ్‌లు అందజేసిన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



నిజామాబాద్ ఫిబ్రవరి 3:( విజన్ ఆంధ్ర ) : నిజామాబాద్ నగర కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి బి–ఫామ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమం నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు విస్తృతంగా వివరించి, పార్టీ అభ్యర్థులందరూ సమిష్టిగా పనిచేసి విజయం సాధించాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ తరపున 1వ డివిజన్ -- అగ్గు భోజన్న, 3వ డివిజన్ -- సంధ్యారాణి, 4వ డివిజన్ -- తరుణ్, 5వ డివిజన్ -- ఈగ రమేష్, 13వ డివిజన్ -- హరి చంద్ నాయక్ , 18వ డివిజన్ -- హనుమండ్లుకు బి–ఫామ్‌లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగా రెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాగా రెడ్డి, సంజీవ్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోట్లాది విలువైన స్థలం కబ్జా.?

## -గ్రామస్తుల కన్నెర్ర..!

## -ఆ స్థలాన్ని వదులుకోం..!!

## -మరోమారు తెరపైకి ఎల్లమ్మ దేవాలయం స్థలం

జనగామ ప్రతినిధి,(విజన్ ఆంధ్ర): జనగామ జిల్లా రఘునాథపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ కు ఆనుకొని ఉన్న కోట్లాది రూపాయల విలువైన ఎల్లమ్మ దేవాలయ గుడి ప్రాంగణం ఆది నుండి పలు వివాదాలకు దారితీస్తుంది. సర్వే నంబర్ 316లోని 16 గుంటల భూమిని పూర్వపు పట్టా దారులు గ్రామ అభివృద్ధికి దారాదత్తం చేసినట్లు రికార్డులు చెబుతున్నాయి. దీని ఆధారంగా దివంగత సర్పంచ్ దుకిరె శంకర్రావు, అప్పటి కారోబార్ దోర్నాల మనోహర్, గ్రామానికి చెందిన వివిధ కుల సంఘాల పెద్దల నేతృత్వంలో ఈ స్థలాన్ని గ్రామాభివృద్ధికి వినియోగించాలని భావించి ఇక్కడ బాలవికాస స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఒక వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకున్నారు. ఆ తరువాత అదే స్థలంలో నాగుపాము ఆకారంలో పెద్ద ఎత్తున పుట్టలు మొలిచాయి. దీన్ని గుర్తించిన స్థానికులు 'ఇది ఎల్లమ్మ దేవుడి మహిమ అని' ఇక్కడ ఆమె పేరుతో దేవాలయం నిర్మించాలని శివసత్తులు పూనకాలు ఊగుతూ నిత్యం పూజలు చేయడం ప్రారంభించారు. ఈ విషయాన్ని స్థానికంగా ఉన్న సీనియర్ పాత్రికేయులు, ప్రస్తుత 'విజన్ ఆంధ్ర' దినపత్రిక జనగామ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కొలుపుల రవి గుర్తించి భక్తుల విశ్వాసాన్ని వార్త దినపత్రికలో 'పెరుగుతున్న పుట్టలు...తరలుతున్న భక్తులు' అనే శీర్షికన ప్రముఖంగా వార్త కథనాన్ని ప్రచురించడం జరిగింది. దీంతో ఆ స్థలానికి మరింత ప్రాముఖ్యత చేకూరింది. దీన్ని నిశితంగా గమనించిన స్థానిక కుల సంఘాల పెద్దలు ప్రజాప్రతినిధులు, అధికారులను కలిసి భక్తుల విశ్వాసం మేరకు ఎల్లమ్మ, ముత్యాలమ్మ దేవాలయాలను నిర్మించారు. ఆ ప్రాంగణంలో ఈ రెండు దేవాలయాలు పూజలు అందుకుంటూ ఉంటున్న క్రమంలో 2002లో ప్రస్తుతం ఓ జాతీయ పార్టీలోని పేరు చివరన రెడ్డి అనే చోట నాయకుడు,రియల్ వ్యాపారం మొదలుపెట్టి ఖాళీగా ఉన్న ఈ భూమిపై కన్నేసి మండల స్థాయి ప్రజాప్రతినిధితో జతకట్టి పొరుగు గ్రామానికి



చెందిన ఓ వ్యక్తిని ఈ భూమికి వారసుడిగా సృష్టించినట్లు సమాచారం. అదేమిటంటే పూర్వం ఈ భూమిని ధారా దత్తం చేసిన దాత ఇంటి పేరు, పొరుగు గ్రామానికి చెందిన వ్యక్తి ఇంటిపేరు ఒకటే కావడంతో ఈ భూమికి వారసునిగా ఈ ముగ్గురు కలిసి నకిలీ పత్రాలు సృష్టించారని ప్రచారం జరుగుతుంది. ఇందుకు అప్పటి తహసిల్దార్ కు నయానో భయానో ఇచ్చి పట్టాదారు పాస్ పుస్తకాలు పుట్టించి, ఆ పాసుబుక్కు పహనీలను చూపించి జనగామ సబ్ రిజిస్టర్ సహకారంతో నకిలీ రిజిస్ట్రేషన్ డీడ్ పత్రాలు సృష్టించడం జరిగిందని తెలుస్తుంది. ఈ ముగ్గురు ఇంతటితో ఆగకుండా ఈ విషయాన్ని మరో లీడర్ చెవిలో వేసి అతనికి కూడా ఇందులో వాటా ఇస్తామని నమ్మించి ఇబ్బందులు పెట్టకుండా ఎర వేశారు. ఆ తరువాత రూ. 30 లక్షలకు ఓ మాజీ ప్రజా ప్రతినిధి అయిన రౌడీ షీటర్ కు అమ్మేసేందుకు సిద్ధపడ్డారు. సదరు రౌడీషీటర్ కూడా ఈ భూమిని కొనుగోలు చేసేందుకు అంగీకరించి సూత్రధారులైన ముగ్గురికి అడ్వాన్స్ కింద రూ.10 లక్షలు ముట్ట చెప్పాడని సమాచారం. మార్కెట్ డిమాండ్ ను పసిగట్టిన సదరు రౌడీషీటర్ వేరే గ్రామాలకు చెందిన ఇద్దరు వ్యాపారులకు 80 గజాల చొప్పున రెండు ప్లాట్లు విక్రయించేందుకు ఒప్పందం కుదుర్చుని వారి నుండి అడ్వాన్సుగా రూ. 30 లక్షలు తీసుకొని సూత్రధారుకు ఇచ్చినట్లు సమాచారం. ఆ తరువాత సదరు రౌడీషీటర్ అక్కడ ఉపాధి పొందుతున్న దబ్బాలను ఖాళీ చేయించే ప్రయత్నం చేశాడు. కాగా, చిరు దుకాణాలను ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందుతున్న పలువురు ఈ భూమి తనదేనని, ఎన్నో ఏళ్లుగా ఇక్కడే వ్యాపారాలు చేసుకుంటున్నామని,ఖాళీ చేసే ప్రసక్తే లేదని కోర్టును ఆశ్రయించారు. అప్పుడు మొదలైన ఈ భూవివాదం ఇప్పటికీ రావణ కాష్టంలా రగులుతూనే ఉంది.ఒక దశలో స్థానిక పాత్రికేయులను కొందరిని మచ్చిగ చేసుకునే ప్రయత్నం కూడా జరిగింది. ఇదిలా ఉంటే గతేడాది గ్రామంలో దుర్గమ్మ పండుగ నిర్వహించే క్రమంలో మరోసారి ఈ భూవివాదం తెరపైకి వచ్చింది. ఆ సమయంలో చిరు వ్యాపారులందరికి ఉత్సవ కమిటీ సభ్యులు నచ్చజెప్పి పండుగ నిర్వహణ సహకరించాలని, దుకాణాలను తాత్కాలికంగా ఖాళీ చేసి, పండుగ తర్వాత తిరిగి యధావిధిగా వేసుకోవచ్చు సూచించారు. దీంతో మెజార్టీ చిరు వ్యాపారులు వారి దుకాణాలను తొలగించారు. కొందరు మాత్రం తాము తొలగించే ప్రసక్తే లేదని, దబ్బాలను తొలగిస్తే నకిలీ పత్రాలతో ఈ స్థలాన్ని అమ్మాలని చూస్తున్నారని భీష్మించుకుని కూర్చున్నారు. ఆ తర్వాత పోలీస్, రెవిన్యూ, ట్రాన్స్కో అధికారుల సహకారంతో పండుగను గ్రామస్తులు సజావుగా నిర్వహించారు. ఇదే అదనుగా భావించిన కొందరు ఖాళీగా ఉన్న ఈ భూమి తనదేనని చట్టంలో ఉన్న లొసుగులను ఆసరాగ చూపించి, పోలీసు,రెవెన్యూ అధికారులకు ఆశచూపి ఆ కబ్జా చేసేందుకు పూనుకున్నట్లు తెలుస్తుంది. అంతేకాదు వీరు అప్పట్లో ఓ మంత్రి పేరు కూడా తెగ వాడేసుకున్నమాట నిజం. అప్పటినుండి స్తబ్దంగా ఉన్న ఈ వివాదం మళ్లీ సోమవారం ఒక్కసారిగా రగులుకుంది. అక్కడికి విచారణ కోసం వచ్చిన ఆర్ఐ శరత్ తో గ్రామస్తులు వాగ్వివాదానికి దిగారు. ఈ భూమి గ్రామానికి సంబంధించినది, గ్రామ అవసరాలకు ఉపయోగిస్తాం, ఎవరో తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి కబ్జా చేయాలని చూస్తే తాము సహించేది లేదు, దయచేసి అధికారులు కూడా గ్రామ ప్రజలకు సహకరించాలంటూ విజ్ఞప్తి చేశారు. దీంతో ఆర్.ఐ అక్కడి నుండి నిష్క్రమించారు. గ్రామ ప్రజల అవసరాలకు ఉపయోగపడే ఈ స్థలాన్ని కొందరు కబ్జాకోరులు విక్రయించి సొమ్ము చేసుకోవాలని చూస్తున్నారని, దీన్ని గ్రామ అవసరాలకే దక్కేలా కమిటీ ఏర్పాటు చేసి అన్ని శాఖల అధికారులను కలిసి కృషి చేస్తామని గ్రామస్తులు అంటున్నారు. చూడాలి మరి ఈ వివాదం ఇంకా ఎన్ని మలుపులు తిరుగుతుందో, ఇంకెప్పుడూ దీనికి ముగింపు పలుకుతుందో.

# క్యాన్సర్ నివారణ సాధ్యమే.ప్రముఖ హోమియో వైద్యులు దుర్గాప్రసాద్ రావు..



హైదరాబాద్ (విజన్ ఆంధ్ర) ఫిబ్రవరి 03 : క్యాన్సర్ పేరు వినగానే హడలెత్తి పోతాము కానీ క్యాన్సర్ కు ఆన్సర్ ఉందని తెలిస్తే ఆశ్చర్యంగానే ఉంటుంది. 40 నుండి 50 % క్యాన్సర్లు నివారించుకోదగ్గవే. అధునాతన చికిత్సలు అందుబాటులో ఉండటం వల్ల ఇప్పుడు క్యాన్సర్ నుండి ఎంతోమంది బయటపడుతున్నారు.

ప్రపంచ జనాభాలో క్యాన్సర్ స్క్రీనింగ్, నివారణ మరియు చికిత్స గురించి సాధారణ అవగాహన ఇప్పటికీ అంతగా లేదు ముఖ్యంగా తక్కువ, మధ్య-ఆదాయ జనాభాలో తక్కువ అక్షరాస్యత రేట్లు ఉండటం వల్ల క్యాన్సర్ ప్రాబల్యం పెరుగుతుంది, ఆ లోటును పూరించాల్సిన అవసరం ఉంది. క్యాన్సర్ అనేది శరీరంలోని కొన్ని కణాలు అనియంత్రితంగా అభివృద్ధి చెంది శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపించే పరిస్థితి. చాలా కేసులు ముదిరిన దశలోనే బయటపడడంవల్ల అధిక మరణాలు సంభవిస్తున్నాయి . క్యాన్సర్ పై అవగాహన పెంచుకుంటే అధిక మరణాలు తగ్గించడమే కాకుండా క్యాన్సర్ ను నివారిచడంలో కూడా ఉపయోగపడుతుంది ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు కలిసి పనిచేస్తే నివారణ కార్యక్రమం సజావుగా సాగుతుంది.

పొగాకు వాడకం, దీర్ఘకాలిక మద్యం సేవించడం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, శారీరక వ్యాయామం లేకపోవడం,వాయు కాలుష్యానికి గురికావడం అన్నీ క్యాన్సర్‌కు ప్రమాద కారకాలు.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ అంతర్జాతీయ, స్థానిక సంస్థలు , బస్తీ దవాఖానలు , ప్రైమరీ కేర్ క్లినిక్స్ , మున్సిపల్ ఆరోగ్య కేంద్రాలు ము.వి క్యాన్సర్ గురించి అవగాహన పెంచడానికి ప్రణాళికలు రూపొందించి, మెరుగైన స్క్రీనింగ్, రోగనిర్ధారణ సాధనాలు, ముందస్తు రోగ నిర్ధారణ, అధునాతన చికిత్సా ఎంపికల ఆవశ్యకతను విస్తృతంగా ప్రచారం చెయ్యడం వల్ల క్యాన్సర్ ముప్పు నుండి తేలికగా బయటపడవచ్చని ' ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం ' సందర్భంగా సీనియర్ హోమియోపతి వైద్యుడు డా.జి.దుర్గాప్రసాద్ రావు తెలిపారు.

# విజన్ ఆంధ్ర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జోగిపేట ఎస్సై పాండు



అందోల్ /సంగారెడ్డి ఫిబ్రవరి 03(విజన్ ఆంధ్ర ): విజన్ ఆంధ్ర సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను జోగిపేట ఎస్సై పాండు మంగళవారం పోలీస్ స్టేషన్ లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సమాజంలో జరుగుతున్న వాటిని ప్రజలకు, ప్రభుత్వనికి వారధిగా ప్రజా శ్రేయోభిలాషులుగా, శాంతిభద్రతలు, చట్టపరమైన అవగాహన పెంపొందించడంలో ప్రింట్ మీడియా పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.విజన్ ఆంధ్ర పత్రిక ద్వారా ప్రజలకు ఉపయోగపడే సందేశాలు విస్తృతంగా వార్తలు రాయాలని ఆకాంక్షించారు.పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రజల రక్షణకే కట్టుబడి ఉ ందని,ఎలాంటి సమస్యలు ఎదురైనా పోలీసులను సంప్రదించేందుకు ప్రజలు వెనుకాడవద్దని నిజాన్ని నిర్భయంగా ముందుకు తేవాలని సూచించారు.సమాజ హితం దృష్టిలో పెట్టుకుని పనిచేస్తున్న విజన్ ఆంధ్ర పత్రిక సేవలను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అరవింద్ క్రైం,విజన్ ఆంధ్ర అందోల్ నియోజకవర్గం విలేకరి సంతోష్ రావు,నాయకులు వడ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వాగ్దేవి విద్యార్థిని మనీషాకు 'సుచిరిండియా యంగ్ జీనియస్' అవార్డు:

## -హీరో శ్రీకాంత్ చేతుల మీదుగా పురస్కారం

తానూర్, ఫిబ్రవరి 03(విజన్ ఆంధ్ర) : తానూర్ మండల కేంద్రంలోని వాగ్దేవి విద్యానికేతన్ హైస్కూల్ విద్యార్థిని డబ్ల్యూ. మనీషా అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి 'సుచిరిండియా యంగ్ జీనియస్' అవార్డును కైవసం చేసుకుంది, మంగళవారం హైదరాబాద్ రవీంద్రభారతీ అడిటోరియంలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు శ్రీకాంత్ చేతుల మీదుగా ఆమె ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును అందుకున్నారు,

గతేడాది డిసెంబర్ 27, 2025న నిర్వహించిన యంగ్ జీనియస్ పరీక్షలో 8వ తరగతి చదువుతున్న మనీషా జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది, ఈ విజయం పట్ల పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు,

?ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి. అరవింద్ రెడ్డి, ప్రిన్సిపాల్ కిరణ్మాయి, డైరెక్టర్లు జి. అవినాష్, రవీందర్ రెడ్డి, మరియు జైపాల్ రెడ్డి లు మనీషాను ప్రత్యేకంగా అభినందించారు,

?"మనీషా సాధించిన ఈ విజయం మా పాఠశాలకు గర్వకారణం, విద్య పట్ల ఆమెకున్న అంకితభావం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకం, భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నాము," అని పాఠశాల బృందం ఆకాంక్షించింది.

# హుస్నాబాద్ మున్సిపల్ 17వవార్డు బరిలో గాదేపాక రవీందర్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జనవరి 3 : రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల వాతావరణం రోజుకు వేడెక్కుతున్న తరుణంలో మున్సిపల్ ఎన్నికలలో తీవ్ర పోటీ నెలకొంది.ఈసారి హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో గాదేపాక రవీందర్ బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్నారు.ఈ సందర్బంగా మున్సిపల్ రాజకీయాల్లో గాదేపాక రవీందర్ తనదైన శైలిలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. రాజకీయాల్లో వార్డు ప్రజల్లో గాదేపాక రవీందర్ కు మంచి పేరు ఆదరణ ఉండటముతో గెలుపు ఖాయమని ప్రజలు తెలిపారు.చాలా సంవత్సరాల నుండి బిఆర్ఎస్ పార్టీలో ఉన్నారు. గతంలో జర్నలిస్ట్ గా, కళాకారుడుగా, సామాజిక సేవకుడిగా మాజీ కౌన్సిలర్ గా

**17వ వార్డు ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్ధన**

హుస్నాబాద్ ప్రజలకు జిల్లా నాయకుడిగా సేవలందించారు. అనుభవం ఉండటం వార్డు పట్టణ సమస్యలపై అవగాహన అర్థం చేసుకోవడం వాటి పరిష్కారాలు సూచించడం,సమస్యలపై అవగాహన ఉందని వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని నమ్మకం ప్రజల్లో విశ్వాసం ఏర్పడింది. గాదేపాక రవీందర్ కి అన్ని వర్గాల ప్రజలతో అందరితో సత్సంబంధాలు కలిగి ఉన్నారు.వార్డులో తిరుగుతూ ప్రజల మద్దతు కల్పించాలని కోరుతున్నారు త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందేందుకు ప్రజల సహకారం కావాలని ప్రణాళిక వైపుగా సాగుతున్నారు.వారి పయనం విజయపతంలోకి రావాలని కౌన్సిలర్ గా విజయదుందుభి మోగించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.వార్డులో ప్రధాన సమస్యలు వార్డులో ,ప్రధాన సమస్యలు వార్డులో డ్రానేజీలు సరిగా లేవని ప్రతి గల్లీలో మురికి కాలువలు సీసీ రోడ్లు, అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు, అర్హులైన వారికి పించండ్లు, రేషన్ కార్డులు ఇప్పిస్తామన్నారు. గాదేపాక రవీందర్ ను కౌన్సిలర్ గా గెలిపిస్తే ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తామని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తామని వార్డు సమస్యలను ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తామని హామీ ఇస్తామని అభిప్రాయం వ్యక్తం చేశారు. వార్డ్ ప్రజలకు మంచి చేయాలని తపనతో ముందుకు నిస్వార్థంగా ప్రజలకు పాలన అందించుటకు ముందుకు వస్తున్నామని నేను వేయబోయే అడుగులకు దారి మీ ఓటు అనిమమ్మల్ని ఆశీర్వదించి అధిక మెజారిటీతో గెలిపించుకోగలరని వార్డు ప్రజలను కోరుతున్నారు.

# పోలింగ్ విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

## పీ.ఓల శిక్షణ తరగతుల్లో అదనపు కలెక్టర్, అబ్జర్వర్



నిజామాబాద్, ఫిబ్రవరి 03 :( విజన్ ఆంధ్ర) మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 11న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై ప్రిసైడింగ్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ అంకిత్, ఎన్నికల పరిశీలకులు సీహెచ్. సత్యనారాయణ రెడ్డి సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, ముందుగానే నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. ఆర్మూర్ లోని క్షత్రియ ఫంక్షన్ హాల్ లో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ నిర్వహణ విధులపై మాస్టర్ ట్రైనర్ చే మంగళవారం అవగాహన కల్పించారు. శిక్షణ తరగతులను సందర్శించిన సందర్భంగా అదనపు కలెక్టర్, అబ్జర్వర్లు పీ.ఓ, ఏ.పీ.ఓలకు కీలక సూచనలు చేశారు. హ్యాండ్ బుక్ లో పొందుపర్చిన అంశాలను క్షుణ్ణంగా చదివి పోలింగ్ విధులపై స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సజావుగా పోలింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. శిక్షణ తరగతులను చక్కగా ఆకళింపు చేసుకోవాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనల గురించి తెలుసుకోవాలని అన్నారు. పి.ఓలు చేపట్టాల్సిన చర్యలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి క్లుప్తంగా వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని సమర్థవంతంగా అమలు చేయాలని, తప్పులు జరిగితే క్రమ శిక్షణ చర్యలకు గురి కావాల్సి ఉ ంటుందని అన్నారు. ఓటరు జాబితాలో పేరు ఉంటేనే ఓటు హక్కు వినియోగించుకునేందుకు అనుమతించాలని సూచించారు. సమయ పాలన పక్కాగా పాటించాలని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుండి పోలింగ్ మెటీరియల్ తీసుకునే సమయంలో జాగ్రత్తగా పరిశీలించుకోవాలని అన్నారు. పోలింగ్ స్టేషన్ వద్ద బి.ఎల్.ఓ సహాయక కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. ఓటరు స్లిప్ ఐడి కాదని, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన 18 రకాల ఐడి కార్డులలో ఏదైనా ఒక దానిని ఓటరు తీసుకురావచ్చని తెలిపారు. ఈ విషయమై విస్తృత స్థాయిలో ఓటర్లకు అవగాహన కల్పించాలని అన్నారు. రిపోలింగ్ కు ఆస్కారం లేకుండా, ప్రశాంత వాతావరణంలో సజావుగా పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు పూర్తయ్యేలా జాగ్రత్తగా ఎన్నికలు జరపాలని సూచించారు. శిక్షణ తరగతులలో ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, పీ.ఓలు, ఏ.పీ.ఓలు, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

అనంతరం పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్, కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూమ్ లను ఎన్నికల పరిశీలకులు సీహెచ్ సత్యనారాయణ రెడ్డి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

# బిఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు బీ ఫారాలను అందజేత

అలంపూర్ ఫిబ్రవరి 03(విజన్ ఆంధ్ర): జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ కేంద్రం లో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు,ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు సూచన మేరకు అయిజ మండల ఇంచార్జీ వావిలాల రంగారెడ్డి అయిజ మున్సిపాలిటీలో పోటీచేసే 20 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులకు బిఆర్ఎస్ పార్టీ బీఫారాలను అందజేశారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేమారెడ్డి( అడ్వకేట్), పి మధుసూదన్ రెడ్డి (అడ్వకేట్),మాజీ కౌన్సిలర్ సీఎం సురేష్,మున్సిపల్ మాజీ చైర్మెన్ మాల నరసింహులు, 20 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిపిఓ పై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు..!

### - తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు...

మల్హార్, ఫిబ్రవరి 03 విజన్ ఆంధ్ర : ప్రభుత్వ భూమిలో మోరం పోసి చదను చేస్తున్నారనే ఫిర్యాదు మేరకు తహసీల్దార్ ఆదేశాల మేరకు వెళ్లిన మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల గ్రామ పాలన అధికారి షేక్ అబ్బాస్ పై మరియు రెవిన్యూ సిబ్బంది పై దాడి చేసిన దుండగుల పై కఠిన చర్యలు తీసుకోవాలని మండల గ్రామ పాలన అధికారుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండల తహసీల్దార్ కె రవి కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా బాధ్యతలో బాగంగా మోఖపైకి వెళ్లిన గ్రామ పాలన అధికారి షేక్ అబ్బాస్ పై రెవెన్యూ సిబ్బంది పై దాడి హేయమైన చర్య అని ఖండించారు. ఇలాంటి చర్యలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిపిఓలు

# దుండిగల్ సర్కిల్‌లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

### - చెత్త వేరు చేయడంపై ప్రజలకు అవగాహన...

### నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు

దుండిగల్, ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర): దుండిగల్ సర్కిల్ పరిధిలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా సర్కిల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్ నాయక్ పారిశుద్ధ్య పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటి నుంచి సేకరించే చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి స్వచ్ఛ ఆటోలకు అందించే విధానంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. చెత్తను వేరు చేయడం ద్వారా పరిసరాల పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా సాధ్యమవుతుందని కమిషనర్ వివరించారు. ఈ సందర్భంగా గండి మైసమ్మ ప్రాంతంలో ఫుట్‌పాత్‌పై నిర్మాణ సామగ్రిని వేసిన వారిని గుర్తించి ఆరు వేల రూపాయల జరిమానా విధించారు. అదేవిధంగా సర్వే నంబరు నూట ఇరవై ప్రాంతంలో రహదారిపై చెత్త వేసిన వారిని గుర్తించి పెనాల్టీలు విధించారు. ప్రజా స్థలాలను ఆక్రమించడం, రహదారులపై చెత్త వేయడం వంటి చర్యలను ఇకపై సహించబోమని అధికారులు హెచ్చరించారు. అదే రోజు దొమ్మర పోచంపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్‌పై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. చెత్త నిర్వహణపై చిన్నారుల్లో అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ అన్వేష్ రెడ్డి, సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్ అశోక్ కుమార్, పర్యావరణ ఇంజనీర్ సాత్విక్, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

### - ఝరాసంగం మండల ఏఐఎంఐఎం అధ్యక్షులు షేక్ రబ్బానీ

జహీరాబాద్ ఫిబ్రవరి 03 (విజన్ఆంధ్ర) : పవిత్ర రంజాన్ మాసాన్ని ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందస్తుగా చేయాలని ఝరాసంగం మండల ఏఐఎంఐఎం పార్టీ అధ్యక్షులు షేక్ రబ్బానీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఝరాసంగం మండలంలోని అన్ని గ్రామీణ ప్రాంతాల్లోని మసీదుల వద్ద మౌలిక వసతులు మెరుగుపర్చాలని సూచించారు. మసీదుల పరిసరాలలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడం, అప్రోచ్ రోడ్లలో ఉన్న గుంతలను వెంటనే మరమ్మతులు చేయాలని అధికారులను కోరారు. మసీదుల వద్ద హైమాస్ట్ లైట్లు, వీధి దీపాలు సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా అన్నదానిపై పర్యవేక్షణ చేయాలని, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా మురికి కాలువల శుభ్రత కోసం ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని తెలిపారు. మండలంలోని అన్ని మసీదుల వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్ర వాతావరణం కల్పించాలని పంచాయతీ అధికారులను కోరారు. రంజాన్ మాసంలో భక్తులకు సురక్షితమైన తాగునీరు సరఫరా చేయాలని, ప్రత్యేక ప్రార్థనల సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ఏదైనా విద్యుత్ సమస్య తలెత్తినప్పుడు తక్షణమే స్పందించేందుకు సంబంధిత లైన్‌మన్ ఫోన్ నంబర్లు మసీదు పెద్దలకు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఇషా నమాజ్ అనంతరం రాత్రి సమయంలో జరిగే ప్రత్యేక ప్రార్థనలు, అలాగే సహర్ (సూర్యోదయానికి ముందు చేసే భోజనం) సమయంలో పవర్ కట్స్ లేకుండా ముందస్తుగా ప్రణాళిక రూపొందించాలని, రంజాన్ సమయాలను విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేసి నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

# మంథని మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి మృతి

### - మృతి పట్ల పలువురు నాయకుల సంతాపం



మల్హార్, ఫిబ్రవరి 03 విజన్ ఆంధ్ర : మంథని మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి (79) గత కొద్ది రోజులుగా అనారోగ్యానికి గురై హైదరాబాద్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మంగళవారం తుది శ్వాస విడిచారు. ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన చందుపట్ల రాంరెడ్డి మొదట ఖమ్మంపల్లి సర్పంచ్ గా, ఎంపీపీగా తన రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టి ఎమ్మెల్యే గా 1994 లో అప్పటి మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాద రావు పై గెలుపొందారు. మాస్ లీడర్ గా పోరొందిన రాంరెడ్డి నిరంతరం పేద ప్రజల అభ్యున్నతికి, విద్యుత్, సాగునీరు, రైతు సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేసి ప్రజల మన్ననలు పోందారు. మలిదశ తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని మంథని నియోజకవర్గంలో ఉధృతం చేసి జైలు జీవితం గడిపారు. నేడు సాయంత్రం ఆయన భౌతిక కాయాన్ని మంథనికి తీసుకుని వస్తున్నట్లు గురువారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు సమాచారం. రాంరెడ్డి మృతి తీరని లోటు అని వారి మృతి పట్ల నియోజకవర్గంలోని పలువురు నాయకులు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# కుత్బుల్లాపూర్ జోన్‌లో శుభ్రతకు పెద్దపీట

### - జీడిమెట్ల సర్కిల్-55 లో ఘనంగా స్పెషల్ సానిటేషన్ డ్రైవ్

### - తనిఖీలు చేపట్టిన జోనల్ కమిషనర్

### - ఐడీపీఎల్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి నుంచి సుచిత్ర మెయిన్ రోడ్ వరకు ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు












కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (+ఎవీజ) పరిధిలోని కుత్బుల్లాపూర్ జోన్, జీడిమెట్ల సర్కిల్--55లో మంగళవారం ఉదయం ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌ను ఘనంగా నిర్వహించారు. ప్రజలకు శుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఐడీపీఎల్ మెయిన్ రోడ్డులోని ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ (ఖీూదీ) వద్ద మెట్లు, ఫుట్‌పాత్‌లు, చుట్టుపక్కల ప్రాంతాలను పూర్తిగా శుభ్రం చేశారు. అలాగే సుచిత్ర మెయిన్ రోడ్, పైప్‌లైన్ రోడ్ పరిధిలో పేరుకుపోయిన చెత్త, మట్టి, వ్యర్థాలను తొలగించి పరిశుభ్రత చర్యలు చేపట్టారు. ఈ పారిశుద్ధ్య డ్రైవ్‌ను కుత్బుల్లాపూర్ జోన్ జోనల్ కమిషనర్ (్గజ) స్వయంగా పరిశీలించారు. ఆయనతో పాటు డిప్యూటీ కమిషనర్ (ఱజ), డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఙజుజు), సూపర్‌వైజింగ్ జూనియర్ (రాజీ) క్షేత్రస్థాయిలో పర్యటించి శుభ్రత పనులను సమీక్షించారు. లోపాలు ఉన్న ప్రాంతాల్లో వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులకు సూచనలు చేశారు. అలాగే జీడిమెట్ల సర్కిల్--55కు చెందిన సానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్ (రాఖీూ) శివకుమార్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు ఉదయం నుంచే శ్రమించి ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ మెట్లు, రోడ్ పక్కల ప్రాంతాలు, డ్రైనేజీలను శుభ్రం చేశారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా పనులు నిర్వహించారు. సుచిత్ర జంక్షన్ పరిధిలోని సెంట్రల్ మీడియన్, రోడ్ సైడ్ డ్రైన్లను పరిశీలించిన అధికారులు, నిల్వ నీరు, చెత్త పేరుకుపోయే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. రానున్న రోజుల్లో కూడా ఇలాంటి ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌లు కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, “జీడిమెట్ల పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత పటిష్టం చేసి, ప్రజలకు శుభ్రమైన వాతావరణాన్ని అందించడమే మా ప్రధాన లక్ష్యం అన్నారు. ప్రజలు కూడా చెత్తను రోడ్లపై వేయకుండా సహకరించాలి” అని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌తో జీడిమెట్ల, ఐడీపీఎల్, సుచిత్ర, పైప్‌లైన్ రోడ్ ప్రాంతాల్లో శుభ్రత మెరుగుపడిందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# షీ టీమ్స్, సైబర్ నేరాల పై అవగాహన

నడిగూడెం ఫిబ్రవరి 03 ( విజన్ ఆంధ్ర) : ఎస్పీ కె నరసింహ ఐపిఎస్, ఆదేశాల మేరకు నడిగూడెం ఎస్ఐ అజయ్ కుమార్ మండల కేంద్రం లోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాలలో షీ టీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపైన, పోలీసు కళాబృందంతో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.ఏఎస్ఐ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కే నరసింహ ఐపిఎస్ అధ్వర్యంలో షీ టీమ్స్, డ్రగ్స్,సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఆధార్ కార్డ్ వివరాలు, ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు ఫిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే కోదాడ షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వండి. విద్యార్థినిలు అందరూ క్రమశిక్షణ కలిగి, తల్లిదండ్రులను గురువులను గౌరవించి, ఉన్నత విద్యను అభ్యసించి మీ యొక్క లక్ష్యాలను చేరుకోవాలని తెలిపినారు. ఆకతాయిలు ఎవరైనా అల్లరి పెట్టినట్లయితే వేధించినట్లయితే షీ టీం కి సమాచారం



ఇవ్వండి.మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు, వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను ఇష్టం లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని, ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమంలో భాగంగా తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. మరియు యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థినిలకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనార్టీ గురుకుల ఇంచార్జి ప్రిన్సిపల్ విజయశ్రీ,పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ నరేష్, శ్రీను, కళ్యాణ్ కళాబృందం ఇంచార్జి యల్లయ్య,సభ్యులు గోపయ్య, చారి,కృష్ణ,సత్యం, విద్యార్థినిలు మరియు కళాశాల, పాఠశాల బోధన సిబ్బంది పాల్గొన్నారు.

# మహాశివరాత్రి జాతరకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

**- మాజీ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు జగదీశ్వర్**

జహీరాబాద్ ఫిబ్రవరి (విజన్ఆంధ్ర) : ఈ నెల 15, 16, 17వ తేదీల్లో శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించనున్న మహాశివరాత్రి జాతరకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేయాలని ఝరాసంగం మాజీ మండల సర్పంచ్, ఫోరం అధ్యక్షుడు జగదీశ్వర్ అన్నారు. మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై ఆయన మాట్లాడుతూ... ఉత్సవాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. మహాశివరాత్రి జాతరను పండుగ వాతావరణంలో నిర్వహిస్తూ, భక్తులు సులభంగా, వేగంగా స్వామివారి దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. శివ స్వాములకు సులభ దర్శనం కల్పించాలని, దర్శన సమయాన్ని అరగంట పాటు అదనంగా పెంచాలని సూచించారు. పుర ప్రముఖులకు గతంలో మాదిరిగానే దర్శన పత్రాలు అందించి సులభ దర్శనం కల్పించాలన్నారు. ప్రస్తుతం భక్తుల కోసం రెండు క్యూలైన్ వ్యవస్థ ఉన్న నేపథ్యంలో, వీఐపీల కోసం మూడో క్యూలైన్‌ను మహాశివరాత్రి నాటికి ఏర్పాటు చేయాలని కోరారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు తాగునీరు, కుర్చీలు, పందిళ్ల సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలులో ఉన్న నేపథ్యంలో భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున ప్రత్యేక బస్సుల సంఖ్యను పెంచి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని అన్నారు. బస్టాండ్‌లో మూత్రశాలలు, తాగునీటి వసతులు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కంట్రోల్ రూమ్‌ల వద్ద ప్రజా సమాచార వ్యవస్థ ఏర్పాటు చేసి, మైక్ ద్వారా భక్తులకు అవసరమైన సమాచారాన్ని తెలియజేసే సౌకర్యం కల్పించాలని చెప్పారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాశ్వత సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయాలని అన్నారు. జాతరను విజయవంతం చేసేందుకు సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు సూక్ష్మస్థాయి ప్రణాళికలు రూపొందించాలని, ఆధ్యాత్మికత, భక్తిభావం ఉట్టిపడేలా భక్తులు మెచ్చే విధంగా ఏర్పాట్లు ఉండాలని తెలిపారు. మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, స్వామివారి దర్శనాన్ని భక్తులు వేగంగా, సౌకర్యంగా చేసుకునేలా ఏర్పాట్లు ముమ్మరంగా చేయాలని కోరారు. మహాశివరాత్రి జాతర సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ నియంత్రణ కోసం వాలంటీర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. అగ్నిమాపక శాఖ అధికారులు ఆలయ సిబ్బందికి అగ్నిమాపక పరికరాల వినియోగంపై ముందస్తు అవగాహన కల్పించాలని తెలిపారు. మూడు రోజుల పాటు భక్తులకు నిరంతర తాగునీటి సరఫరా, అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా ఉండేలా చూడాలని, శాశ్వత వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని, మెరుగైన పారిశుధ్య పనులు చేపట్టాలని అన్నారు. అమృత గుండం వద్ద కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులు స్నానాలు చేసి బట్టలు మార్చుకునేందుకు ప్రత్యేక గదులు ఏర్పాటు చేయాలని కోరారు.

# బౌరంపేట మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే.!



**- సంప్రదాయ జాతరలే మన సంస్కృతి పరిరక్షణకు పునాది**

**- బిఆర్ఎస్ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్**

బౌరంపేట, ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర): దుండిగల్ మున్సిపల్ సర్కిల్ పరిధిలోని బౌరంపేట గ్రామంలో గల శ్రీశ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో నిర్వహించిన వార్షిక మల్లన్న జాతర ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ జాతర ఉత్సవాలకు బిఆర్ఎస్ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఇలాంటి సంప్రదాయ జాతరలు మన సంస్కృతి, ఆచారాలను తరతరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి అని పేర్కొన్నారు. గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించే మల్లన్న జాతరను ఐక్యతతో, భక్తితో నిర్వహించడం అభినందనీయమని ఆయన తెలిపారు. మల్లన్న జాతరను విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ప్రత్యేకంగా అభినందించారు. భక్తుల సహకారం, నిర్వాహకుల కృషితో జాతర ప్రశాంతంగా, సాఫీగా సాగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పల్పనూరి విష్ణువర్ధన్ రెడ్డి, నాచారం మురళి యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.వి. సురేందర్ రెడ్డి, దర్శన్ రెడ్డి, ధర్మారెడ్డి, ఆకుల యాదయ్య, ఆలయ కమిటీ అధ్యక్షులు పద్మారెడ్డి, ఉపాధ్యక్షులు నాచారం సురేష్ యాదవ్, చింతా మల్లేష్తో పాటు గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ద్వాదశి జ్యోతిర్లింగ శివ పూజ మహోత్సవం



**- దూడిమెట్ల సోమేష్ యాదవ్ గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు**

**- అన్నప్రసాదంలో పాల్గొన్న వేలాది భక్తులు**

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నల్లగుట్టలో గల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం (చిన్న శ్రీశైలం)లో ద్వాదశి జ్యోతిర్లింగ శివ పూజ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ పూజా కార్యక్రమం దూడిమెట్ల సోమేష్ యాదవ్ స్వామి వారి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక వైభవంగా సాగింది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక శివాభిషేకాలు, జ్యోతిర్లింగ పూజలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ , రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురు స్వామి ని శాలువతో ఘనంగా సన్మానించారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొనగా, ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. శివనామ స్మరణతో పరిసర ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. ఈ సందర్భంగా దూడిమెట్ల సోమేష్ యాదవ్ గురు స్వామి మాట్లాడుతూ, “శివభక్తులందరికీ ఆధ్యాత్మిక శాంతి, ఆరోగ్యం, ఐశ్వర్యం కలగాలని స్వామివారిని ప్రార్థిస్తున్నాం అన్నారు. ద్వాదశి జ్యోతిర్లింగ శివ పూజ మహోత్సవం నిర్వహించడం ఎంతో పుణ్యప్రదమైన కార్యం అని చెప్పారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా ధర్మం నిలబడుతుంది, సమాజంలో ఐక్యత పెరుగుతుంది అని పేర్కొన్నారు. భక్తుల సహకారంతో ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలను మరింత ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తాం” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గురుస్వాములు వెంకట్ రెడ్డి, కృష్ణారెడ్డి, సురేష్ రెడ్డి, యాదిలాల్, రాజు, చంద్రమోహన్ రెడ్డి, స్థానిక నాయకులు, శివభక్తులు, మహిళలు, యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పదవ తరగతి విద్యార్థులకు మంచి అవకాశం

బీర్కూర్ విజన్ ఆంధ్ర జనవరి 03 : బీర్కూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులను శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో భాగంగా మిషన్ టెన్త్ క్లాస్ చదువుకో తెలంగాణ అనే నినాదంతో 2.2 కోట్ల రూపాయలు టెన్త్ క్లాస్ విద్యార్థులకు కేటాయించడం జరిగింది ఇట్టి విషయంపై విద్యార్థులకు తెలియపరచడం జరిగింది ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ నవీన్ కుమార్ ఢ యూనిట్ మేనేజర్ పాకాల సతీష్. అడ్వైజర్స్ శశికాంత్,సాయిలు, శివ. బీర్కూర్ పాఠశాల ప్రిన్సిపాల్ మరియు గ్రామ సర్పంచ్ ధర్మ తేజ, కృష్ణ, శివ హాజరు కావడం జరిగింది. ప్రతి ఒక్కరు జీవిత బీమా చేయించుకోవాలి అని తెలిపారు.

# వేములవాడ మున్సిపల్ బరిలో 113 మంది

## - 37 నామినేషన్ల ఉపసంహరణ

## - 28 వార్డుల్లో తేలిన అభ్యర్థుల జాబితా

వేములవాడ టౌన్ ఫిబ్రవరి 03 (విజన్ ఆంధ్ర): వేములవాడ పురపాలక సంఘం ఎన్నికల ప్రక్రియ కీలక దశకు చేరుకుంది. 2026 మున్సిపల్ సాధారణ ఎన్నికల్లో భాగంగా మంగళవారంతో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో, ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులపై స్పష్టత వచ్చింది. వేములవాడ పట్టణంలోని మొత్తం 28 వార్డులకు గాను తొలుత 150 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అయితే, ఉపసంహరణ గడువు ముగిసే సమయానికి వివిధ కారణాలతో 37 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను వెనక్కి తీసుకున్నట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. దీంతో ప్రస్తుతం 28 వార్డుల్లో కలిపి మొత్తం 113 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను ఎన్నికల అధికారులు అధికారికంగా ఖరారు చేశారు. నామినేషన్ల ఉపసంహరణ పర్వం ముగియడంతో ఇక ప్రధాన పార్టీల మధ్య ప్రచార పర్వం ఊపందుకుంది. వార్డుల్లో గెలుపే లక్ష్యంగా అభ్యర్థులు తమ వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో, అభ్యర్థుల తుది జాబితా వెలువడడంతో పట్టణంలో ఎన్నికల వాతావరణం మరింత వేడెక్కింది.

# ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

కోనరావుపేట, ఫిబ్రవరి 3:రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మామిడిపల్లి మరియు శివంగలపల్లి గ్రామాలలోని కూలీలు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని మామిడిపల్లి సర్పంచ్ పన్నాల లక్ష్మారెడ్డి, శివంగలపల్లి సర్పంచ్ అంబటి చైతన్య శేఖర్ కోరారు.రెండు గ్రామాలలో ఉపాధి హామీ పనులను ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడారు.ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు పని కల్పిస్తూ వారికి చేదోడుగా నిలుస్తుందన్నారు.వ్యవసాయ పనులు లేకపోవడం కూలీలు ఇంటి వద్ద ఉండకుండా ఉపాధి హామీ పథకం ద్వారా పని కల్పించడం హర్షనీయమన్నారు. ఇక్కడ ఉపసర్పంచ్ కాసర్ల పవిత్ర, వార్డు సభ్యులు బీరయ్య, కార్యదర్శి సతీష్, ఫీల్డ్ అసిస్టెంట్ జవ్వాజి తిరుపతిగౌడ్, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

## - 9వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి చింతల్ శ్రీనివాస్ జోరందుకున్న ప్రచారం

జుక్కల్, ఫిబ్రవరి 03 (విజన్ ఆంధ్ర): కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపల్ లోని తొమ్మిదవ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి చింతల్ శ్రీనివాస్ జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాముడు ఏలిన రాజ్యంలో, గాంధీ పుట్టిన దేశంలో జీవనం గడుపుతున్న మన ఓటు విలువను తెలుసుకొని నిజాయితీగా పనిచేసే, ప్రజాసేవ చేసే నాయకులని ఎన్నుకోవాలని పేర్కొన్నారు. తనను గెలిపిస్తే అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు. నిరంతరం వార్డు సమస్యలు తెలుసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఎల్లప్పుడూ వార్డులో అందుబాటులో ఉండి వార్డు అభివృద్ధికి సహకరిస్తానని సహకరిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, వార్డు సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలి...

**- కార్మికుల హక్కుల కోసం బాచుపల్లి లో సమ్మె సదస్సు**

**- సిఐటియు బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహణకు మద్దతు, కేంద్ర కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, ప్రజలు సంకల్పం**



బాచుపల్లి, ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర) -- కార్మికులపై మరణ శాసనంగా అమలులోకి తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కార్మిక హక్కులను కాపాడాలని సిఐటియు బాచుపల్లి మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో ప్రగతి నగర్ సుందరయ్య భవనంలో ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్తంగా సమ్మెకు మద్దతుగా సదస్సు నిర్వహించారు. సదస్సులో సిఐటియు సీనియర్ నాయకులు వెంకట్రామయ్య , సిఐటియు బాచుపల్లి మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లను అమలు చేయడం ద్వారా 40 కోట్ల కార్మికుల జీవన పరిస్థితులను కష్టం చేస్తోందని తెలిపారు. గతంలో కార్మిక వర్గం ప్రాణత్యాగాలతో సాధించిన 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, 2019-20లో కొత్త కోడ్లను తీసుకొచ్చారని, ఇప్పుడు 2025లో వీటిని అమలు చేయడం ద్వారా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మారినట్లు పేర్కొన్నారు. సదస్సులో వారు విద్యుత్ సవరణ బిల్లు-2025, విబి జి-రామ్ జీ స్కీమ్, విత్తన సవరణ బిల్లు, ఇన్సూరెన్స్ రంగంలో 100% విదేశీ పెట్టుబడులకు అనుమతించడం వంటి విధానాలను ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేకంగా ఆమోదించలేనని పేర్కొన్నారు. బాచుపల్లి మండలంలోని కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు, ప్రజా సంఘాలు సమ్మెకు పూర్తి మద్దతు ఇవ్వాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు నాగభూషణ్, మండల కమిటీ సభ్యులు ఎల్లమ్మ, నరసింహ, పి. స్వామి మదిలేటి, చెన్నయ్య, లింగమ్మ, నాగలక్ష్మి, నాగ శేషు, భాస్కర్, మనీ, పెంటమ్మ, లక్ష్మి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# 10వవార్డు మున్సిపల్ బరిలో మంజులరామకృష్ణ

**- ప్రచారంలో దూసుకుపోతున్న సావుల మంజులారామకృష్ణ**

**- 10వ వార్డు ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థన**



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జనవరి 3 : రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల వాతావరణం రోజుకు వేడెక్కుతున్న తరుణంలో మున్సిపల్ ఎన్నికలలో తీవ్ర పోటీ నెలకొంది. ఈసారి హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో మంజులరామకృష్ణ పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ రాజకీయాల్లో మంజులరామకృష్ణ తనదైన శైలిలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. రాజకీయాల్లో వార్డు ప్రజల్లో మంజులరామకృష్ణ మంచి పేరు ఆదరణ ఉండటముతో గెలుపు ఖాయమని ప్రజలు తెలిపారు. చాలా సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో ఉండి వార్డు పట్టణ సమస్యలపై అర్థం చేసుకోవడం వాటి పరిష్కారాలు సూచించడం,సమస్యలపై అవగాహన ఉందని వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని నమ్మకం ప్రజల్లో విశ్వాసం ఏర్పడింది. మంజులరామకృష్ణ కి అన్ని వర్గాల ప్రజలతో అందరితో సత్సంబంధాలు కలిగి ఉన్నారు. వార్డులో తిరుగుతూ ప్రజల మద్దతు కల్పించాలని కోరుతున్నారు త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందేందుకు ప్రజల సహకారం కావాలని ప్రణాళిక వైపుగా సాగుతున్నారు. వారి పయనం విజయపతంలోకి రావాలని కౌన్సిలర్ గా విజయదుందుభి మోగించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వార్డులో ప్రధాన సమస్యలు వార్డులో ,ప్రధాన సమస్యలు వార్డులో డ్రానేజీలు సరిగా లేవని ప్రతి గల్లీలో మురికి కాలువలు సీసీ రోడ్లు, అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు, అర్హులైన వారికి పింఛన్లు, రేషన్ కార్డులు ఇప్పిస్తామన్నారు. విసీ ఫంక్షన్ హాల్ నిర్మిస్తామన్నారు. మంజులరామకృష్ణ కౌన్సిలర్ గా గెలిపిస్తే ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తామని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తామని వార్డు సమస్యలను ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తామని హామీ ఇస్తామని అభిప్రాయం వ్యక్తం చేశారు. వార్డ్ ప్రజలకు మంచి చేయాలని తపనతో ముందుకు నిస్వార్థంగా ప్రజలకు పాలన అందించుటకు ముందుకు వస్తున్నామని మేము వేయబోయే అడుగులకు దారి మీ ఓటు అనిమమ్మల్ని ఆశీర్వదించి అధిక మెజారిటీతో గెలిపించుకోగలరని వార్డు ప్రజలను కోరుతున్నారు.

# ఆనందంగా జీవించండి..!

**- పీఠాధిపతి డాక్టర్ సిద్ధేశ్వరానందగిరి**

**- భక్తిశ్రద్ధలతో లక్ష జప మృత్యుంజయ యజ్ఞం**



జహీరాబాద్ ఫిబ్రవరి 03 (విజన్ఆంధ్ర): మనసులో శాంతి ఉంటేనే నిజమైన ఆనందం లభిస్తుందని, భగవంతుని నామస్మరణతో పాటు సేవాభావంతో జీవిస్తే జీవితం సార్థకమవుతుందని సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి మహామండలేశ్వర్ డాక్టర్ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్ పేర్కొన్నారు. మంగళవారం మాఘమాస బహుళ విదియ సందర్భంగా లోక కళ్యాణార్థం లక్ష జప మృత్యుంజయ యజ్ఞాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. యజ్ఞంలో గణపతి పూజ, పుణ్యావచనం, యాగశాల ప్రవేశం, హోమాలు, అవాహనలు ఘనంగా జరిగాయి. వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ మధ్యాహ్నం 1:21 నిమిషాలకు పూర్ణాహుతి నిర్వహించారు. ప్రతి ఒక్కరూ రోజును చిరునవ్వుతో ప్రారంభించి, సత్యం--ధర్మ మార్గంలో నడిస్తే ఆనందమే జీవిత సహచరుడవుతుందని ఆయన సందేశమిచ్చారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, పూజ్యశ్రీ నందిని శ్రీగిరి మాతాజీ, ఉత్సవ కమిటీ సభ్యులు రమేష్ పాటిల్, కోట శ్రీనివాస్, ఎల్లన్న, నాగన్న పాటిల్తో పాటు జహీరాబాద్, నారాయణఖేడ్, బీదర్, సంగారెడ్డి, ఝరాసంగం తదితర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవం

- పాల్గొన్న రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్

- కుత్బుల్లాపూర్ ప్రజలపై స్వామి ఆశీస్సులు ఉండాలని ప్రత్యేక పూజలు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 3 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరైన రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పూజల అనంతరం ప్రతాప్ మాట్లాడుతూ, శ్రీ వేణుగోపాలస్వామి ఆశీస్సులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామ దేవాలయాల అభివృద్ధి, సంప్రదాయాల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఠాకూర్ రాజేందర్ సింగ్, ఆలయ కమిటీ సభ్యులు కూన శ్రీరాములు గౌడ్, నల్ల లింగం గౌడ్, ఉల్పి సత్తయ్య, నరహరి గౌడ్, ఠాగూర్ విజయేందర్ సింగ్, మురళి గౌడ్, నక్క ప్రకాష్, నార్ల కంటి శ్యామ్ కురుమ, గార శ్రీనివాస్, కమలాకర్ గౌడ్, ప్రవీణ్ జోషి, నరేష్, శాతూరు మహేష్, దన్నారం శ్రీనివాస్ గౌడ్, బలవంత్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో కుత్బుల్లాపూర్ గ్రామవాసులు హాజరై బ్రహ్మోత్సవాలను ఘనంగా విజయవంతం చేశారు.

# చీదేళ్ల జాతరలో... భక్తుల కోలాహలం

పెన్ పహాడ్, ఫిబ్రవరి 3 ( విజన్ ఆంధ్ర): మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతరలో భాగంగా మంగళవారం ఆలయ కమిటీ చైర్మన్ రణబోతు శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ కీర్తి ఎలమంచయ్య గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల ఊరేగింపు కన్నుల పండుగగా జరిగింది. బండ్ల ఊరేగింపు చూడటానికి పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మేడిశెట్టి మెట్ల శివరం ఆధ్వర్యంలో వేలాది మందికి అన్నదానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వరికల పద్మ శ్రీనివాస్,ఆలయ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ బుధవారం రోజున రాష్ట్రస్థాయి ఇన్విటేషన్ కబడ్డీ క్రీడలు, సాయంత్రం డ్యాన్స్ బేబీ డ్యాన్స్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, వార్డ్ మెంబర్లు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత.!

తుంగతుర్తి,ఫిబ్రవరి 03 ( విజన్ ఆంధ్ర): పదవ తరగతి స్నేహితుడు ఏగురి కిరణ్ మాతృమూర్తి ఏగూరి వసంత అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన దశదిన కార్యక్రమంలో 2010 బ్యాచ్ పదవ తరగతి స్నేహితులు పాల్గొని మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి అనంతరం ఏనిమిది వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి కుటుంబానికి భారీ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈదురి పరశురాములు,ఇరుగు సుధాకర్,తడకమళ్ళ రవికుమార్, జటాంగి మధు, ఎస్ కే యాకూబ్ పాషా, బొజ్జ సాయికిరణ్, బరపటి సునీల్, కొమ్ము కిరణ్ మద్దెల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పీఠంపై గులాబీ జెండా ఎగరడం ఖాయం

గజ్వేల్, 03 ఫిబ్రవరి 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించి, మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ఎన్.సీ. రాజమౌళి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు (ఎర్రవల్లి, సింగారం) లో జరిగిన ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి ఎన్.సీ. సంతోష్ కుమార్ కు తమ అమూల్యమైన ఓటును 'కారు' గుర్తుపై వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని, ముఖ్యంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందని రాజమౌళి గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ప్రతి వార్డులో నాణ్యమైన సీసీ రోడ్లు, ఇంటింటికి నల్లా కనెక్షన్, విద్యుత్ దీపాలు, గజ్వేల్ రింగ్ రోడ్, మోడ్రన్ బస్టాండ్. విద్యార్థులకు మెరుగైన విద్య కోసం ఎడ్యుకేషనల్ హబ్, మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా, 24 గంటల కరెంటు, కెసిఆర్ కిట్, బీసీ బంధు. మహతి ఆడిటోరియం నిర్మాణం. ఇలా ఎన్నో పథకాలు అందించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ప్రజలంతా ఏకమై కారు గుర్తుకు ఓటు వేసి, మున్సిపాలిటీలోని 20 మంది కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# 7వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి సంతోష్ ఉధృత ప్రచారం

గజ్వేల్, 03 ఫిబ్రవరి 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 7వ వార్డు (ఎర్రవల్లి, సింగారం) బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఎన్.సి. సంతోష్ మంగళవారం తన ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. వార్డులోని ప్రతి ఇంటికీ వెళ్తూ, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ ఇంటింటి ప్రచారంలో ప్రజలు కేసీఆర్ హయాంలో అందిన సంక్షేమ పథకాలను గుర్తు చేసుకుంటున్నారని, గత ప్రభుత్వ పాలనే బాగుందని ప్రజలు స్వచ్ఛందంగా చెబుతున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా ఎలాంటి అభివృద్ధి జరగలేదని, గజ్వేల్ అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం ఆమడదూరంలో నిలిపివేసిందని మండిపడ్డారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీకి కేటాయించిన నిధులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిలిపివేసిందని, ఇది గజ్వేల్ అభివృద్ధికి గొడ్డలి పెట్టు అని ఆయన ఆరోపించారు. వార్డు ప్రజలు కాంగ్రెస్ తీరును గమనిస్తున్నారని, ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని సంతోష్ ధీమా వ్యక్తం చేశారు. వార్డు ప్రజలు స్వచ్ఛందంగా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తామని హామీ ఇస్తున్నట్లు తెలిపారు. వార్డులో ఏ సమస్య వచ్చినా నా సొంత సమస్యగా భావించి పరిష్కరిస్తాను. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తాను అని సంతోష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ మున్సిపల్11వ వార్డు బరిలో పూదరిసంపత్

- ఇంటింటికి ప్రచారంతో దూసుకుపోతున్న పూదరి సంపత్

- 11వార్డు ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థన...

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జనవరి 3 : రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సందర్భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల వాతావరణం రోజుకు వేడెక్కుతున్న తరుణంలో మున్సిపల్ ఎన్నికలలో తీవ్ర పోటీ నెలకొంది.ఈసారి హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలోని 11వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థిగా పూదరి సంపత్ పోటీ చేస్తున్నారు.మున్సిపల్ రాజకీయాల్లోపూదరి సంపత్ తనదైన శైలిలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. రాజకీయాల్లో వార్డు ప్రజల్లో పూదరి సంపత్ కు మంచి పేరు ఆదరణ ఉండటముతో గెలుపు ఖాయమని వార్డు ప్రజలు తెలిపారు.చాలా సంవత్సరాల నుండి 11వ వార్డులో స్థానికుడై ఉండటం పట్టణ, వార్డు సమస్యలపై అవగాహన ఉండటం మరియు సమస్యలపై అవగాహన ఉందన్నారు. వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని నమ్మకం ప్రజల్లో విశ్వాసం ఏర్పడింది.పూదరి సంపత్ కిఅన్ని వర్గాల ప్రజలతో అందరితో సత్సంబంధాలు కలిగి ఉన్నారు.వార్డులో ఇంటింటికీ తిరుగుతూ ప్రజల మద్దతు కల్పించాలని కోరుతున్నారు త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందేందుకు ప్రజల సహకారం కావాలని ప్రణాళిక వైపుగా సాగుతున్నారు.వారి పయనం విజయపథంలోకి రావాలని కౌన్సిలర్ గా విజయదుందుభి మోగించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.వార్డులో ప్రధాన సమస్యలుసీసీ రోడ్లు,స్ట్రీట్ లైట్లు, మురికి కాలువలు వార్డులో ఏర్పాటు చేస్తానని, అవసరమైన ఏర్పాటు చేస్తామన్నారు.అర్హులైన వారికి రేషన్ కార్డులు, పించండ్లు, ఇండ్లు ఇప్పిస్తామన్నారు. పూదరి సంపత్ ను కౌన్సిలర్ గా గెలిపిస్తే ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తామని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తామని వార్డు సమస్యలను ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తామన్నారు.వార్డ్ ప్రజలకు మంచి చేయాలని తపనతో ముందుకు నిస్వార్థంగా ప్రజలకు పాలన అందించుటకు ముందుకు వస్తున్నామని మేము వేయబోయే అడుగులకు దారి మీ ఓటు అనిమమ్మల్ని ఆశీర్వదించి అధిక మెజారిటీతో గెలిపించుకోగలరని వార్డు ప్రజలను కోరుతున్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికల భద్రతపై డీజీపీ సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు

రోజు, కౌంటింగ్ రోజు మాత్రమే కాకుండా, విజేత ర్యాలీలపై కూడా ముందస్తు నియంత్రణ చర్యలు తీసుకోవాలని డీజీపీ స్పష్టం చేశారు.అలాగే ఎన్నికల చట్టాలపై పోలీసు అధికారులకు పూర్తి అవగాహన కల్పించేందుకు రాష్ట్ర పోలీసు లీగల్ అడ్వైజర్ ఏపూరి రాములు ఎక్సైజ్ చట్టాలు, మున్సిపల్ ఎన్నికల నిబంధనలపై సమగ్ర వివరణ ఇచ్చారు. ఎన్నికల సమయంలో అక్రమ మద్యం తయారీ, నిల్వ, రవాణా, అమ్మకాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు తావు లేకుండా చట్టపరమైన చర్యలు వెంటనే చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు జోగులాంబ గద్వాల్ జిల్లాలో మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో చేపడుతున్న భద్రతా ఏర్పాట్లు, బందోబస్తు ప్రణాళికలు, సున్నిత ప్రాంతాల గుర్తింపు, పోలీసు బలగాల వినియోగం వంటి అంశాలను డీజీపీ కి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష సమావేశంలో అదనపు ఎస్పీ కె. శంకర్, గద్వాల డీఎస్పీ మొగిలయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, ఎలక్షన్ సెల్ ఎస్సై కె.టి. మల్లేష్, డీసీఆర్బీ ఎస్సై సుకూర్ తదితరులు పాల్గొన్నారు.





ESTD : 1999

# విజన్ ఆంధ్ర


తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ఉమ్మడి వరంగల్ జిల్లా

బుధవారం,ఫిబ్రవరి 4 - 2025





# పురపోరుకు సిద్ధం..

- ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ
-తేలిపోయిన అభ్యర్థుల జాతకం
-బీఫాంలు సమర్పించిన వివిధ పార్టీలు
- బరిలో నిలిచిన అభ్యర్థులకు గుర్తులు ఖరారు
- ప్రతీ మునిసిపాలిటీలో హోరెత్తిన ప్రచారం
- ప్రధాన పార్టీలకు రెబల్ సెగ - ఉమ్మడి వరంగల్ జిల్లాలో ని 12 మునిసిపాలిటీల్లో 260 వార్డులు

2లో

## వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా

# పకడ్బందీ ఏర్పాట్లు చేయండి..!



-నగర మేయర్ గుండు సుధారాణి
-కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్‌తో కలిసి
ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష

2లో

## సఖీ భవన నిర్మాణాన్ని..

# త్వరిత గతిన పూర్తి చేయాలి

- కలెక్టర్ సత్యశారద
పురోగతి సమీక్ష



2లో

# పుర పోరుకు సిద్ధం

ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

" తేలిపోయిన అభ్యర్థుల జాతకం..

ఉత్కంఠకు తెర

బీ-ఫారాలు సమర్పించిన రాజకీయ పార్టీలు

" బరిలో నిలిచిన అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు

ప్రతి మున్సిపాలిటీలో హోరెత్తనున్న ఎన్నికల ప్రచారం

ప్రధాన పార్టీలకు 'రెబల్' సెగ..

బుజ్జగింపుల పర్వం

ఉమ్మడి వరంగల్ లోని

12 మున్సిపాలిటీల్లో 260 వార్డులు

**వరంగల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి03 (విజన్ ఆంధ్ర) :** మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైన నామినేషన్ల ఉపసంహరణ గడువు మంగళవారంతో ముగిసింది. దీంతో రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో వార్డు, డివిజన్ వారీగా అసలు బరిలో నిలిచిన అభ్యర్థులు ఎవరనే దానిపై పూర్తి స్పష్టత వచ్చింది. గత నెల 27న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. అభ్యర్థులు ఎవరనేది తేలిపో వడంతో అప్పుడే స్థానికుల్లో అభ్యర్థుల గెలుపు ఓటమిపై చర్చ మొదలైంది.

**-బీ-ఫారాలతో రంగంలోకి ప్రధాన పార్టీలు**

నామినేషన్ల ఉపసంహరణ చివరి రోజున కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు తమ వ్యూహాలకు పదును పెట్టాయి. సర్వే నివేదికలు, సామాజిక సమీకరణాలు మరియు అభ్యర్థుల ఆర్థిక బలాన్ని బేరీజు వేసుకుని చివరకు తమ అధికారిక అభ్యర్థులకు బీ-ఫారాలను అందజేశాయి. మంగళవారం మధ్యాహ్నం తర్వాత పార్టీలు తమ తుది జాబితాలను విడుదల చేయడంతో, ఏ వార్డులో ఎవరి మధ్య పోటీ ఉండబో తుందో తేలిపోయింది.

**- తలనొప్పిగా 'రెబల్స్' సంస్కృతి**

టికెట్ ఆశించి భంగపడ్డ నేతలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు పెద్ద సవాలుగా మారారు. అనేక చోట్ల పార్టీ నిర్ణయాన్ని ధిక్కరించి స్వతంత్రులుగా బరిలో నిలిచిన వారిని బుజ్జగించేందుకు అగ్రనేతలు చివరి నిమిషం వరకు ప్రయత్నించారు. కొందరు వెన క్కి తగ్గినప్పటికీ, మరికొందరు మాత్రం "పార్టీ మాకు అన్యాయం చేసింది మా సత్త చూపిస్తాము అంటూ పంతంతో బరిలో ఉండిపోయారు. ఈ రెబల్ అభ్యర్థులు ప్రధాన పార్టీల ఓట్ల చీలికకు కారణమయ్యే అవకాశం ఉండటంతో అభ్యర్థుల్లో గుబులు మొదలైంది.



## హోరెత్తనున్న ప్రచారం

అభ్యర్థుల ఖరారు కావడంతో పాటు ఎన్నికల అధికా రులు గుర్తులను కూడా కేటాయించడంతో ఇక ప్రచార పర్వం ఊపందు కోనుంది. బుధవారం నుంచే అభ్యర్థులు పాదయాత్రలు, ఇంటింటి ప్రచారా నికి ప్లాన్ చేస్తున్నారు. ప్రధాన పార్టీల అగ్రనేతలు కూడా ఆయా మున్సిపాలిటీల్లో రోడ్ షోలు నిర్వహిం చేందుకు సిద్ధమ వుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 మున్సిపాలిటీలకు ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ 12 మున్సిపాలిటీల పరి ధిలో మొత్తం 260 వార్డుల నుంచి అభ్యర్థులు ఎన్నికల బరిలో దిగారు. ఫిబ్రవరి 11న జరగబోయే పోలింగ్ లో ఓటరు నాడి ఎటువైపు ఉందో చూడాలి.

# తాగునీటి ఎద్దడి లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టండి

నగర మేయర్ గుండు సుధారాణి

కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష....

**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి03(విజన్ ఆంధ్ర) :** వేసవి కాలం లో తాగునీటి ఎద్దడి లేకుండా నీటి సరఫరా జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.
మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగం గా ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి వేసవిలో బల్దియా పరిధిలోని 66 డివిజన్ లలో మంచినీరు సరఫరాకు రూపొందించిన కార్యచరణ ప్రణాళికలపై సమీక్షించి పక్కా గా నిర్వహించుటకు మేయర్ దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వేసవి కాలంలో బల్దియా పరిధిలోని దాదాపు 11 లక్షల మంది జనాభా కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బల్దియా ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్,మిషన్ భగీరథ విభాగాలు పరస్పరం సమన్వయం తో పనిచేయాలని ఇందుకోసం ప్రణాళిక లు రూపొందించుకొని అమలు చేయాలని అన్నారు. నీటి సరఫరా లో సమయపాలన పాటించాలని, లీకేజీ లను అరికట్టి నీటి సరఫరా లో అంతరాయాలు లేకుండా చూడాలని తెలిపారు. రాబోవు నాలుగు మాసాలకు సరిపోయే విధం గా ధర్మసాగర్ రిజర్వాయర్ లి సరిపడా నీటి నిల్వలు అందుబాటులో ఉన్నాయని




అన్నారు. అనివార్య కారణాల వల్ల నగరం లోని ఏదైనా ప్రాంతాలలో నీటి సరఫరా లో ఆటంకాలు ఏర్పడితే మీడియా ద్వారా సంబంధిత ప్రాంత ప్రజలకు తెలియజేసి ప్రత్యామ్నాయం గా వాటర్ ట్యాంకర్ లద్వారా నీటిని అందించాలని, అధికారులు తెలియజేశారు.

నగర వ్యాప్తం గా ఉన్న 66 డివిజన్ లలో ఉన్న స్లం ప్రాంతాల పై దృష్టి సారించి అవసరం మేరకు ట్యాంకర్ ల ద్వారా నీటి సరఫరా చేయాలని, బోర్లను ఫ్లషింగ్ చేయడంతో పాటు నీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా సరఫరా జరిగేలా ప్రణాళిక బద్దంగా చర్యలు తీసుకోవాలన్నారు.

గ్రేటర్ వరంగల్ నగర వ్యాప్తంగా గత వేసవి కాలం లో మాదిరిగా ప్రధాన కూడళ్ళు, జనావాస ప్రాంతాల్లో ప్రణాళిక ప్రకారం చలివేంద్రాలు ఏర్పాటు చేసి చలివేంద్రాలను సక్రమం గా నిర్వహించడానికి వ్యక్తిని నియమించాలన్నారు.

నగర పరిధిలో ఉన్న దేశాయి పేట ప్రతాపరుద్ర, కే యు, చిన్న వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ లలో అవసరం మేరకు యుద్ధ ప్రతిపాదికన మరమత్తులు చేపట్టి అందుకు అవసరమైన రసాయనాలు( కెమికల్స్) అందుబాటులో ఉండేలా చూస్తూ శుద్ధ మంచినీరు అందిస్తూ, నీటి సరఫరా లో జాప్యాన్ని నివారించాలన్నారు. ఈ సమీక్ష సమావేశం లో బల్దియా ఇంచార్జి ఎస్ ఈ/ పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ శ్రీనివాస్ రావు, ఈ ఈలు మహేందర్, రవికుమార్, సంతోష్ బాబు, మాధవి లత, బల్దియా, పబ్లిక్ హెల్త్, మిషన్ భగీరథ డిఈ లు, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

# సఖి భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి

**కలెక్టర్ సత్య శారద**
**పురోగతిపై సమీక్ష**

**వరంగల్ జిల్లా ప్రతినిధి 03ఫిబ్రవరి(విజన్ ఆంధ్ర) :** వరంగల్ ఆటోనగర్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న వన్ స్టాప్ సఖి భవన నిర్మాణాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ నిర్మాణంలో ఉన్న సఖి భవనాన్ని పరిశీలించి పనుల పురోగతిని సమీక్షించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. భవన నిర్మాణానికి అవసరమైన అదనపు నిధుల కోసం వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. సఖి భవనానికి అనుబంధంగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని వెంటనే డిమార్కేషన్ చేయాలని స్థానిక తహశీల్దార్‌కు ఆదేశాలు జారీ చేశారు. సఖి కేంద్రం ద్వారా మహిళలకు సమగ్ర సేవలు అందే విధంగా మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, తహశీల్దార్ శ్రీకాంత్, సఖి కేంద్ర నిర్వాహకులు శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ హ్యాండ్ బాల్ క్రీడాకారుడికి ఆర్థికసాయం



**పర్వతగిరి.ఫిబ్రవరి03 ( విజన్ ఆంధ్ర ) :** పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన అలువాల సిద్ధూ జాతీయ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన సంధర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ కుటుంబ సభ్యులు స్వగృహం నందు సిద్దును శాలువాతో సన్మానించి జాతీయ స్థాయి క్రీడలలో పాల్గోనెందుకు వారి కుమారుడు జాటోత్ చైతన్య నాయక్ జ్ఞాపకార్థం 5000/- రూపాయల అర్థిక సహాయం అందించారు. గత కొంతకాలంగా జాటోత్ శ్రీనివాస్ నాయక్ దంపతులు వారి కుమారుడి పట్ల ఉన్న ప్రేమానురాగాలను ప్రతిభ ఉన్నటువంటి క్రీడాకారులకు, విద్యావంతులకు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ అనాధ ఆశ్రమాలలో,



వృద్ధాశ్రమాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్నారు.ఈ కార్యక్రమంలో గోరు గుట్ట తండా గ్రామ పార్టీ అధ్యక్షులు వాగ్యానాయక్ మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**పర్వతగిరి ఫిబ్రవరి03(విజన్ ఆంధ్ర) :** మండల కేంద్రంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బోట్ల వెంకన్న తండ్రి, మాజీ వీఆర్ఓ బోట్ల కనకరాజు మరణించగ మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించినారు. ఈకార్యక్రమంలో ,గోరుగుట్ట తండా సర్పంచ్ బానోత్ విజయభాస్కర్ నాయక్,రావూర్ గ్రామ పార్టీ అధ్యక్షులు అబర్ల రవి,ముడెత్తుల తండ గ్రామ అధ్యక్షులు యాకూబ్ నాయక్,మహిళా నాయకురాలు సావిత్రి, మైనారిటి నాయకురాలు సుల్తానా ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు చల్లా వెంకన్న, శ్రీనివాస్ గౌడ్, ఎల్లాగౌడ్,జిల్లా కనకయ్య,



బొట్ల కనుకరాజు,జశీగిలి భాస్కర్, ధిప్లా నాయక్, యాకూబ్ తధితరులు పాల్గొన్నారు.

## 5వ తేదీ నుంచి వర్ధన్నపేటలో సీఎం కప్ క్రీడలు

**వర్ధన్నపేట ఫిబ్రవరి 03(విజన్ ఆంధ్ర) :** వర్ధన్నపేట మండలంలో ముఖ్యమంత్రి కప్ (సీఎం కప్)--2025 రెండో ఎడిషన్ క్రీడల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. జిల్లా కలెక్టర్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ నెల 5వ తేదీ (గురువారం) నుంచి మండల స్థాయి క్రీడలు ప్రారంభం కానున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) వెంకటరమణ తెలిపారు. గ్రామ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలు మండల స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈ పోటీలు ఉదయం 9 గంటలకు వర్ధన్నపేట మండలం చెన్నారం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభమవుతాయని, మండలంలోని అన్ని గ్రామాల క్రీడాకారులు హాజరై క్రీడా స్ఫూర్తితో పాల్గొనాలని ఎంపీడీఓ కోరారు. క్రీడల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను మండల స్థాయి కమిటీ ఇప్పటికే పూర్తి చేసింది. పోటీల వివరాలను జిల్లా క్రీడల అధికారి (డివైఎస్ఓ)కి నివేదించినట్లు అధికారులు వెల్లడించారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు జడ్పీహెచ్ఎస్ ల్యాబర్తి విద్యార్థిని మంద నందిని

**వరంగల్ /వర్ధన్నపేట.జనవరి03(విజన్ ఆంధ్ర) :** ఈనెల2వ తేదీన జేఎన్ఎస్ హనుమకొండ ప్రాంగణంలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి సబ్ జూనియర్ వాలీబాల్ (16 సంవత్సరాలు) ఎంపిక పోటీలో వర్ధన్నపేట మండలం జడ్పీహెచ్ఎస్ ల్యాబర్తి ఉన్నత పాఠశాల విద్యార్థిని మంద నందిని (10 వ తరగతి) పాల్గొని తన క్రీడా ప్రతిభతో నిజామాబాద్ జిల్లా కుమ్మరి పల్లి లో ఈనెల 5 నుండి 8వ తేదీ వరకు జరుగు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొనే ఉమ్మడి వరంగల్ జట్టుకు ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగం శైలజ, వ్యాయామ ఉపాధ్యాయులు జలగం రఘువీర్ తెలిపారు.తన క్రీడా ప్రతిభతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఎం. నందిని ని గ్రామ సర్పంచ్ మన్నూరు శారద సోము, ఉప సర్పంచ్ సంకినేని గంగరాజు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ప్రపోజ్ సునీత మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు.



## అధికారం హోదా కాదు.. ప్రజలిచ్చే బాధ్యత

### ఐదు వందల కంటే ఐదేండ్ల సంక్షేమమే ముఖ్యం..

### రామగుండం 37వ డివిజన్ అభ్యర్థి ఆరెపల్లి క్రాంతికిరణ్



**రామగుండం,ఫిబ్రవరి03(విజన్ ఆంధ్ర)** : "పదవి అనేది దర్పాన్ని ప్రదర్శించడానికి కాదు.. ప్రజల కన్నీళ్లు తుడవడానికి" అనే నినాదంతో, విద్యావంతుడు, సామాజిక కార్యకర్త ఆరెపల్లి క్రాంతికిరణ్ రామగుండం మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల బరిలో నిలిచాడు. 37వ డివిజన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆయన, సమస్యల మూలాలు తెలిసిన నాయకుడిగా, ప్రజాక్షేత్రంలోకి దూసుకుపో తున్నారు. ఈ సందర్భంగా ఆయన తన ముఖ్య ఉద్దేశ్యాలు, నినాదాలు తెలిపారు. విద్య, వైద్యం, ఉద్యోగం తన ప్రాధాన్యతలు అని తెలిపారు.శాశ్వత సంక్షేమం ఐదు వందల నోటు కంటే.. ఐదేళ్ల సుస్థిర సంక్షేమమే ముఖ్యమని వివరణ ఇచ్చారు.

**సామాజిక సమానత్వం:** నేడు ఖరీదుగా మారిన సమానత్వాన్ని, మీ హక్కుగా మీకు అందిస్తా అని అందరికీ హామీ ఇచ్చారు.

**మౌలిక సదుపాయాలు :** మెరుగైన రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరే ప్రజాస్వామ్య అసలు లక్ష్యమన్నారు. ఆ దిశగా కృషి చేస్తా అని పేర్కొన్నారు.

**విద్యార్థి నాయకుడిగా.. పోరాటాల గడ్డపై..**

విద్యార్థి దశ నుంచే ప్రజా సమస్యలపై క్రాంతికిరణ్ గళమెత్తారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా పిడిఎస్ యు సహాయ కార్యదర్శిగా, డిఎస్ యు పెద్దపల్లి జిల్లా కన్వీనర్‌గా పనిచేశారు.

కాకతీయ యూనివర్సిటీ వేదికగా టిఎస్డిఎస్యూ రాష్ట్ర కన్వీనర్‌గా ఐదేళ్ల పాటు విద్యార్థి లోకాన్ని నడిపించారు.

న్యూ ఎడ్యుకేషన్ పాలసీ, ప్రైవేటు యూనివర్సిటీల ఆగడాలకు వ్యతిరేకంగా ఆల్ లెఫ్ట్ వింగ్ స్టూడెంట్ యూనియన్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు.

**సేవా పథంలో.. సామాజిక యోధుడిగా..**

కేవలం రాజకీయాలే కాకుండా, మానవీయ కోణంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు:

హెచ్.ఐ.వి బాధితులకు పౌష్టికాహారం పంపిణీ.

బాల కార్మికులు, వీధి భిక్షగాళ్ల పునరావాసం కోసం కృషి చేశారు.

విలేకరిగా సమాజంలోని రుగ్మతలను ఎండగడుతూ ప్రజలను చైతన్యపరచడం.అత్యున్నత విద్యావంతుడు.. ప్రజా సేవకుడు

ఒక సామాన్య కార్యకర్తగా మాత్రమే కాకుండా, ఉన్నత విద్యావంతుడిగా ఆయన ప్రస్థానం స్ఫూర్తిదాయకం.

**విద్యార్హతలు:** ఉస్మానియా యూనివర్సిటీలో లింగ్విస్టిక్స్, కాకతీయ యూనివర్సిటీలో ఎం.ఈ.డి, ఎంసిజె, ఎం ఎ (ఇంగ్లీష్) పూర్తి చేసి, ప్రస్తుతం ఎల్ ఎల్ బి ఫైనల్ ఇయర్ చదువుతున్నారు. "సమస్యను అధ్యయనం చేసే జ్ఞానం, పరిష్కరించే ధైర్యం కలిగిన విద్యావంతుడిని.. 37వ డివిజన్ అభివృద్ధి కోసం నాకు ఒక అవకాశం ఇవ్వండి" అని క్రాంతికిరణ్ ప్రజలను అభ్యర్థించారు.

## వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పురోగతిపై సమీక్ష



**వరంగల్ టౌన్ ఫిబ్రవరి03(విజన్ ఆంధ్ర) :** వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం, సంబంధిత పనుల పురోగతిపై మంగళవారం ఎంజీఎం ఆసుపత్రి పర్యవేక్షకులు హరీష్ చంద్ర రెడ్డి నిర్మాణ ప్రాంగణంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జుజు ు+మీ×ణజ, జుజు =�льదీ శాఖ అధికారులు, నిర్మాణ సంస్థ ాడు ప్రతినిధులు పాల్గొన్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆసుపత్రి నిర్మాణ పనుల్లో వేగం పెంచి, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తిచేయాలని నిర్మాణ సంస్థను సూచించారు. ప్రతి వారం పనుల పురోగతి నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు తెలిపారు.ఆసుపత్రికి అవసరమైన స్ట్రామ్ వాటర్ డ్రైన్స్, మంచినీటి సరఫరా వ్యవస్థ, ఇతర మౌలిక సదుపాయాలు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. అలాగే మెడికల్ ఎక్విప్మెంట్ ఏర్పాట్లను కూడా సమాంతరంగా వేగవంతం చేయాలని అన్నారు.ప్రారంభోత్సవానికి అవసరమైన విధంగా అన్ని నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని నిర్మాణ సంస్థ ాడు ను ప్రత్యేకంగా కోరారు. ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించేలా పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని హరీష్ చంద్ర రెడ్డి తెలిపారు.

## ట్రాన్స్ ఫర్ స్టేషన్ లో ర్యాంపు పరిశుభ్రం గా ఉండేలా చూడాలి

### బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్

### బాల సముద్రంలోని సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ను ఆకస్మిక సందర్శన



**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి03(విజన్ ఆంధ్ర) :** ట్రాన్స్ ఫర్ స్టేషన్ లో ర్యాంపు పరిశుభ్రం గా ఉండేలా చూడాలి బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ లోని బాల సముద్రంలో గల సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ను కమిషనర్ ఆకస్మికంగా సందర్శించి సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ చెత్త తరలింపు వాహన మరమ్మత్తుల్లో జాప్యం ఉండకూడదని ఎప్పటికప్పుడు వెహికల్స్ కు రిపేర్లను పూర్తి చేసి చెత్త తరలింపునకు ఆటంకం లేకుండా చూడాలని, స్వచ్ఛ ఆటో డ్రైవర్లు తడి పొడి చెత్తను కలిపి తీసుకు రాకూడదని ప్రత్యేకం గా తడి చెత్తను, మరో బిన్ లో ప్రమాదకర చెత్త (హజార్డస్) ను తీసుకురావాలని,ర్యాంపు పరిశుభ్రం గా ఉండేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఈ ఈ లు రవి కుమార్ మహేందర్ తో పాటు డి ఈ సంతోష్ కుమార్ సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ ఏ ఈ ఫణి తదితరులు పాల్గొన్నారు.

## హైమాస్ట్ లైట్లు, సి సి కెమెరా లు ఏర్పాటు చేయండి

### నగర మేయర్ గుండు సుధారాణి



**వరంగల్ టౌన్.ఫిబ్రవరి03(విజన్ ఆంధ్ర):** సెకండ్ ట్రాన్స్ ఫర్ స్టేషన్ లో హైమాస్ట్ లైట్లు సి సి కెమెరా లు ఏర్పాటు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు మంగళవారం హనుమకొండ లోని బాల సముద్రంలో బల్దియా నిర్వహిస్తున్న సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ లో మేయర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా ట్రాన్స్ ఫర్ స్టేషన్ లో నిర్మిస్తున్న రోడ్డు, కాంపౌండ్ పనులను వాటి లెవెల్స్ ను పరిశీలించిన మేయర్ మాట్లాడుతూ సివిల్ పనులను నాణ్యత తో చేపట్టాలని అలాగే ప్లాంటేషన్ పనులను చేపట్టి గ్రీనరీ ఉండేలా చూడాలని కాంపౌండ్ వాల్ చుట్టూ అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలని, చెత్త తరలింపు వాహనాలు షెడ్ లోనే ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి,ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ లు రవి కుమార్ మహేందర్ మాధవి లత తో పాటు డి ఈ లు రాజ్ కుమార్ కార్తీక్ రెడ్డి ఏ ఈ ఫణి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల పరిశీలన



**పర్వతగిరి ఫిబ్రవరి 3 ( విజన్ ఆంధ్ర ) :** పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలో గ్రామ సర్పంచ్ గాడి పెల్లి మహేందర్ మంగళవారం పల్లె ప్రకృతి వనం లో నర్సరీ మొక్కల పెంపకం పనులను ప్రారంభించారు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 100 రోజుల పని కార్యక్రమం లో పనులను పరిశీలించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గొడుగు ఏకాంత , వార్డ్ మెంబర్స్ భాష బోయిన రామకృష్ణ , గాడి పెల్లి రాజబాబు , కొండేటి ంకొమరమ్మ , గొడుగు వినయ్ , పంచాయతీ సెక్రెటరీ మహమ్మద్ మోహిన్ , సీనియర్ మేట్ భాష, బోయిన సుధాకర్ , మరియు ఉపాధి హామీ పనులు చేస్తున్న మహిళలు కూలీలు పాల్గొన్నారు.

# డెయిరీ రైతుల సమస్యలపై లోక్‌సభలో ప్రస్తావన

## వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి03(విజన్ ఆంధ్ర) :** వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గానికి చెందిన డైరీ రైతులు, పశుపోషకులు ఎదుర్కొంటున్న సమస్యలను లోక్‌సభలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రస్తావించారు. ప్రధానంగా వరంగల్ జిల్లాలో పశువుల మేత లభ్యత, వెటర్నరీ సేవల అందుబాటు, పశువుల వ్యాధుల నియంత్రణపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అధ్యయనం చేసిందా? అని ఎంపీ ప్రశ్నించారు. మొబైల్ వెటర్నరీ యూనిట్లు (వీఎంయు), నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (చీణణా), రాష్ట్రీయ గోకుల్ మిషన్, జంతు ఆరోగ్య కార్యక్రమాల కింద వరంగల్ జిల్లాకు అందించిన సహాయంపై వివరాలు కోరారు. అలాగే గత మూడేళ్లలో ఎన్ని గ్రామాలు కవర్ అయ్యాయి, ఎన్ని పశువులకు టీకాలు వేశారు, నేషనల్ అనిమల్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రామ్ (చీూణజూ) కింద జరిగిన కార్యక్రమాలపై స్పష్టత ఇవ్వాలని వరంగల్ కావ్య పశు సంవర్ధక, మత్స్య, డైరీ శాఖ మంత్రిని కోరారు. వరంగల్ జిల్లాకు ప్రత్యేకంగా అవసరాలపై



అధ్యయనం లేకపోవడం, మొబైల్ వెటర్నరీ యూనిట్లు పనిచేయకపోవడం వల్ల రైతులకు సకాలంలో వైద్య సేవలు, మేత సహాయం అందకపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం డైరీ రంగాన్ని బలోపేతం చేసి రైతులకు పూర్తి స్థాయిలో మద్దతు అందించాలని ఎంపీ డిమాండ్ చేశారు.

# అబద్ధాల పునాదులపై రాజకీయం చేస్తున్న వారికి ప్రజలే గుణపాఠం చెప్తారు

## ఎమ్మెల్యే నాగరాజు

**వరంగల్ /వర్ధన్నపేట.ఫిబ్రవరి03(విజన్ ఆంధ్ర):** అబద్ధాల పునాదులపై రాజకీయాలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యేకు వర్ధన్నపేట ప్రజలే గుణపాఠం చెప్తారు..

వర్ధన్నపేట మున్సిపాలిటీ 12వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజల నుంచి వెల్లువెత్తుతున్న మద్దతును చూసి ప్రత్యర్థులు ఓర్వలేక అసత్యాలు, అవాస్తవాలు, దుష్ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా విమర్శించారు.

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారంలో ముందుకు దూసుకెళ్తుండగా, ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారు. సంక్షేమం అందిన ఇంటికే ఓటు అడుగుతున్నాం అన్న మా మాటకు ప్రజలు బలమైన మద్దతు ఇస్తున్నారని తెలిపారు. పదేళ్లు అధికారంలో ఉండి ఒక్క రూపాయి అభివృద్ధి చేయని నాయకులు, ఇప్పుడు "రెండేళ్లలో తట్టెడు మట్టి కూడా పోయలేదు" అని మాట్లాడటం ప్రజల్ని అవమానించినట్లేనని అన్నారు. కళ్లులేని కబోధిలా మాట్లాడడం మానుకుని ఒక్కసారి వర్ధన్నపేటలో అడుగు పెట్టి అభివృద్ధి చూడాలని ఘాటుగా వ్యాఖ్యానించారు..

అంబేద్కర్ చౌరస్తా అభివృద్ధి, రోడ్ల వెడల్పు, డ్రైనేజీలు, రహదారులు చేస్తేనే అభివృద్ధి కాదు మీ పదేళ్ల పాలనలో ఒక్క నిరుపేదకు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వని మీరు, ఇప్పుడు ప్రశ్నలు అడగడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే మున్సిపాలిటీ పరిధిలోని నిరుపేదలకు 143 ఇందిరమ్మ ఇండ్లు,



కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు...

200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, 100 పడకల ఆసుపత్రి, మినీ స్టేడియం, మున్సిఫ్ కోర్టు, సబ్ జైలు, బంజారా భవన్ వంటి అభివృద్ధి పనులు మంజూరు చేయించామని స్పష్టం చేశారు. ప్రజల అభిప్రాయం మేరకే వర్ధన్నపేట పట్టణంలోనే 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన జరిగిందని తెలిపారు.

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 12 మంది అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి, వర్ధన్నపేట అభివృద్ధికి బహుమతిగా ఇవ్వాలని పట్టణ ప్రజలను కోరారు...

ఈ సమావేశంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, మాజీ టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వరద రాజేశ్వర రావు, అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మైనారిటీ నాయకులు మహమ్మద్ చోటే, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ కాలువలో ఇద్దరు వ్యాపారుల గల్లంతు!

**వరంగల్ /హనుమకొండ ఫిబ్రవరి03(విజన్ ఆంధ్ర):** హనుమకొండలో పెను విషాదం చోటు చేసుకుంది. కాకతీయ యూనివ ర్సిటీ (కేయు) సమీపంలోని ఎస్సారెస్పీ కాలువలో పడి ఇద్దరు వ్యక్తులు గల్లంతయ్యారు. హైదరాబాద్ నుంచి వచ్చి ఇక్కడ పండ్ల వ్యాపారం చేసుకుంటున్న వీరిద్దరూ ప్రమాదవశాత్తు కాలువలో పడిపోవడం స్థానికంగా కలకలం రేపింది.

**-అసలేం జరిగిందంటే?**

పోలీసుల కథనం ప్రకారం.. హైదరాబాద్కు చెందిన ఇద్దరు వ్యక్తులు కాకతీయ యూనివర్సిటీ పరిసరాల్లో పండ్ల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. మంగ ళవారం సాయంత్రం తమ వద్ద ఉన్న చెత్తను పారబో సేందుకు వారు సమీపంలోని ఎస్సారెస్పీ కాలువ కట్ట పైకి వెళ్లారు. ఈ క్రమంలో పట్టుతప్పి నీటి ప్రవాహంలో పడిపోయారు. ప్రవాహం ఉధృతంగా ఉండటంతో వారిద్దరూ క్షణాల్లో గల్లంతయ్యారు.

**- కొనసాగుతున్న గాలింపు**

సమాచారం అందుకున్న కేయూ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. గజ ఈతగాళ్ల సహాయంతో కాలువలో వారి కోసం వెతుకుతున్నారు. గల్లంతైన వారి వివరా లను సేకరిస్తున్న పోలీసులు, హైదరాబాద్ లోని వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అజాగ్రత్తే ఈ ప్రమాదానికి కారణమని స్థానికులు చర్చించుకుంటున్నారు.

# హ్యాండ్ బ్యాగు చోరీ కేసును ఛేదించిన పోలీసులు



**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి03(విజన్ ఆంధ్ర) :** వరంగల్ నగరంలో మరిచి పోయిన హ్యాండ్ బ్యాగును చోరీ చేసిన కేసును ఇంతజార్గంజ్ పోలీసులు ఛేదించారు. కొత్తగూడెం నివాసి శ్వేత అను మహిళ గత నెల 26 తెల్లవారు జామున వేములవాడకు వెళ్లేందుకు వరంగల్ వెంకట్రామ్ వద్ద బస్సు ఎక్కే సమయంలో ఆత్రుతలో టీవీఎస్ షోరూం ముందు హ్యాండ్ బ్యాగును మరిచిపోయింది. ఆ బ్యాగులో మూడు తులాల బంగారు ఆభరణాలు, రూ.30,000 నగదు మరియు ఒక వివో స్మార్ట్ ఫోన్ ఉన్నాయి. ఈ విషయమై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇంతజార్గంజ్ పోలీసులు క్రైమ్ నంబర్ 34/2026 గా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల విచారణలో టీవీఎస్ షోరూం ఉద్యోగి పల్లకొండ వేణు దొంగిలించాలనే ఉద్దేశంతో తన భార్య కళ్యాణి, తల్లి సరో జనతో కలిసి ముఖాలకు మాస్కులు కట్టుకొని వచ్చి, మరిచిపోయిన బ్యాగు తమదేనని వాచ్మెన్ కేదారిని నమ్మించి మోసపూరితంగా బ్యాగును తీసుకెళ్లినట్లు గుర్తించారు. సీసీ కెమెరాలు, ఐటీ కోర్ సాంకేతిక ఆధారాల సహాయంతో దర్యాప్తు కొనసాగించిన పోలీసులు వాహనాల తనిఖీ సమయంలో నిందితులు వేణు, కళ్యాణిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి మూడు తులాల బంగారు ఆభరణాలు, మొబైల్ ఫోన్ మరియు రూ.5,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. మిగిలిన నగదును ఖర్చు చేసినట్లు విచారణలో వెల్లడైంది. నిందితులను రిమాండ్ కు తరలించగా, వేణు తల్లి సరోజన పరారీలో ఉన్న ట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును ఛేదించడం లో ఇంతజార్గంజ్ ఇన్స్పెక్టర్ ఎం.ఏ. షుకూర్, ఎస్సై సందీప్, పిఎస్సై తేజ, కానిస్టేబుల్స్ దీపక్, సురేష్ మరియు ఐటీ కోర్ సిబ్బంది సల్మాన్ ప్రతిభకనబరిచినట్లు తెలిపారు.

# ఆకేరు వాగులో ఇసుక దందా

## ఎలాంటి అనుమతులు లేనప్పటికీ ఇష్టారాజ్యంగా తవ్వకాలు

### ఆరోపిస్తున్నా..స్థానిక గ్రామస్థులు, రైతులు

**పర్వతగిరి, ఫిబ్రవరి 3 ( విజన్ ఆంధ్ర ) :** పర్వతగిరి మండలంలోని కల్లెడ శివారు ఆకేరు వాగులో ఇసుక దందా జోరుగా సాగుతోంది. కల్లెడ పాత బ్రిడ్జి నుండి దూప తండా పరివాహక ప్రాంతం వరకు ప్రవహిస్తున్నటువంటి ఆకేరు వాగు నుండి కొంతమంది రోజువారీగా ఇసుకను తరలిస్తూ లక్షల ఆదాయం గడుస్తున్నారు.పోలీసు, రెవెన్యూ అధికారుల నుండి తప్పించుకుంటూ ప్రతిరోజు ఈ దందాకు పాల్పడుతున్నారు. ఇసుక తవ్వకాలకు ఎలాంటి అనుమతులు లేనప్పటికీ ఇష్టారాజ్యంగా తవ్వకాలు సాగుతున్నాయని స్థానిక గ్రామస్థులు, రైతులు ఆరోపిస్తున్నారు.పోలీసులు, ఎమ్మార్వో ఇసుక తవ్వకాలపై ఏం చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.